RNI.No. APTEL/2014/57702
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam





# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 12 ‖ సంచిక : 58 ‖ గుంటూరు ‖ ఆదివారం, జూన్ 29, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 1.00 ‖ పేజీలు : 12

# కాంగ్రెస్‌లో వర్గపోరు?



- తలనొప్పిగా మారుతున్న గొడవలు
- అన్ని పార్టీలు స్థానిక సంస్థలకు సమాయత్తమవుతున్నాయి
- అయితే అధికార పార్టీలో మాత్రం ఈ ఎన్నికలు గుబులు పుట్టిస్తున్నాయి
- తెలంగాణలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత బీఆర్ఎస్ నుంచి పది మంది ఎమ్మెల్యేలు హస్తం గూటికి చేరారు
- ఆ నియోజకవర్గాల్లో ఇప్పుడు వర్గపోరు నడుస్తోంది.
- ఈ దిశగా వచ్చే పంచాయతీ ఎన్నికల్లో తమ వ్యూహాలు, తమ బలంతో ఎక్కువ పంచాయతీలు గెల్చుకుని సత్తా చాటాలని చూస్తున్నారు

**హైదరాబాద్**

పంచాయతీ ఎన్నికలు సెప్టెంబర్ 30వ తేదీలోగా నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేయడంతో తెలంగాణలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. అన్ని పార్టీలు స్థానిక సంస్థలకు సమాయత్తమవుతున్నాయి. అయితే అధికార పార్టీలో మాత్రం ఈ ఎన్నికలు గుబులు పుట్టిస్తున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత బీఆర్ఎస్ నుంచి పది మంది ఎమ్మెల్యేలు హస్తం గూటికి చేరారు. ఆ నియోజకవర్గాల్లో ఇప్పుడు వర్గపోరు నడుస్తోంది. తామే ఒరిజనల్ కాంగ్రెస్ అని, వచ్చిన వారు వలస కాంగ్రెస్ నేతలు అన్న బేధాప్రాయాన్ని పాత కాంగ్రెస్ నేతలు తెస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పట్టు నిలుపుకోవడానికి అటు వలస నేతలు, ఇటు ఒరిజినల్ నేతలు ఇప్పటి నుంచే పార్టీ పెద్దలపై తమ వారికే అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇలా రెండు వర్గాల నుంచి వస్తోన్న డిమాండ్లతో హస్తం పెద్దలు తలలు పట్టుకుంటున్నారు. ఈ గొడవలు ఇలానే ముదిరితే పంచాయతీ ఎన్నికల్లో గెలుపుపై ప్రభావం చూపుతాయని ఆందోళన చెందుతున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఈ వర్గ పోరులో ఉన్నసమస్య ఏంటంటే పార్టీలోకి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఈ ఎన్నికల్లో తమ బలం చూపించడం ద్వారా హైకమాండ్ మనసు గెల్చుకోవడం,తద్వారా తమ రాజకీయ భవిష్యతుకు మరిన్ని పెద్ద అవకాశాలు సృష్టించుకోవచ్చని ఆలోచిస్తున్నారు. ఈ దిశగా వచ్చే పంచాయతీ ఎన్నికల్లో తమ వ్యూహాలు, తమ బలంతో ఎక్కువ పంచాయతీలు గెల్చుకుని సత్తా చాటాలని చూస్తున్నారు. ఇక ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే చేతిలో దురదృష్టవశాత్తు శాసనసభ ఎన్నికల్లో ఓడిపోయినా, తమ ప్రభుత్వం అధికారంలో ఉందన్న ఆనందంలో ఓడిపోయిన అభ్యర్థులు ఉన్నారు. ఆ ఆనందానికి గండి కొడతూ, తమపైన గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరడంతో పాత నేతలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఈ చేరికలు తమ రాజకీయ భవిష్యత్తును సమాధి చేస్తుందన్న ఆందోళనలో ఉన్నారు. వలస నేతలు వచ్చి - మిగతా3లో



## ఐఎస్ఎస్ నుంచి శుభాంశు వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రధాని మోదీ

- శుభాంశు శుక్లాకు ప్రధాని మోదీ దశుభాకాంక్షలు
- అక్కడ మిషన్ విజయవంతం కావాలి
- భవిష్యత్‌లో శుభాంశు శుక్లా మరిన్ని విజయాలు సాధించాలి

# ఆగస్ట్ 15వ తేదీ నుంచే మహిళలకు ఉచిత బస్సు

- మరో పథకానికి డేట్ ఫిక్స్..
- ఏపీ ప్రభుత్వం కీలక ప్రకటన
- మహిళలకు ఉచిత బస్సు పథకంపై సంబంధిత అధికారులతో చర్చ
- ఈ పథకం అమలు చేయడంలో ఇబ్బందులు తలెత్తకుండా ఆక్యుపెన్సీకి తగ్గట్లుగా బస్సులు నడిపించాలి
- తమ ప్రభుత్వానికి ఆర్థికంగా భారమైనా ఆగస్ట్ 15వ తేదీ నుంచే ఈ పథకం అమలు చేయాలి
- ఇకపై ఆర్టీసీలో ప్రవేశపెట్టేవన్నీ ఈవీ, ఏసీ బస్సులే ఉండాలి



**అమరావతి**

సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా మహిళా శక్తి పేరిట ప్రకటించిన ఉచిత బస్సు ప్రయాణం హామీపై కూటమి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శనివారం ఉండవల్లిలోని తన నివాసంలో మహిళలకు ఉచిత బస్సు పథకంపై సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్రబాబు పలు కీలక సూచనలు చేశారు. ఈ పథకం అమలు చేయడంలో ఇబ్బందులు తలెత్తకుండా ఆక్యుపెన్సీకి తగ్గట్లుగా బస్సులు నడిపించాలని సూచించారు. తమ ప్రభుత్వానికి ఆర్థికంగా భారమైనా ఆగస్ట్ 15వ తేదీ నుంచే ఈ పథకం అమలు చేయాలని తెలిపారు. - మిగతా3లో



'పెట్టుబడులు తెచ్చిందేమో జగన్..

## ప్రచారమేమో చంద్రబాబుది

- చంద్రబాబు నాయుడు చెప్పే పెట్టుబడులన్నీ కట్టుకథలే
- కోటి ఉద్యోగాలు అంటూ 1999లో చెప్పి కనీసం లక్ష ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు
- 2014లో కూడా 25 లక్షల ఉద్యోగాలు, పది లక్షల కోట్ల పెట్టుబడులు తెస్తానని కథలు వినిపించారు
- 2024లో కూడా 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి అంటూ మళ్ళీ మోసం చేశారు
- ఎన్టీపీసీ లక్షా పదివేల కోట్ల విలువైన ఎంఓయూని జగన్ ప్రభుత్వంలో చేసుకుంది
- అన్ని అనుమతులు, భూకేటాయింపులన్నీ జగనే చేశారు.



## రా చీఫ్‌గా పరాగ్ జైన్

- ప్రస్తుత 'రా' చీఫ్ రవి సిన్హా పదవీకాలం జూన్ 30వ తేదీతో ముగియనుంది.
- జూలై 1న పరాగ్ జైన్ కొత్త చీఫ్‌గా బాధ్యతలు చేపడతారు
- ప్రస్తుతం ఆయన ఏవియేషన్ రీసెర్చ్ సెంటర్ అధిపతిగా సేవలందిస్తున్నారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల సంఖ్య తగ్గింది

- సాంకేతికత వినియోగంలో ఎన్టీఆర్ జిల్లా కమిషనరేట్ ముందంజలో ఉంది
- మోడల్ పోలీసు స్టేషన్లు జిల్లా మొత్తం విస్తరించాలని..
- సురక్ష యాప్, సురక్ష డివైస్‌ల వల్ల ప్రజలకు ఎంతో మంచి జరుగుతుంది
- హోంమంత్రి వంగలపూడి అనిత



## దేశంలోనే తొలి డిజిటల్ హైవే

- నిబంధనలు ఉల్లంఘిస్తే క్షణాల్లో చలాన్!
- ముస్ముందు ఇవి స్మార్ట్‌రూపు సంతరించుకోబోతున్నాయి

# సంపాదకీయం

## ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయలేదెందుకు?

దేశాభివృద్ధికి ఒక ముఖ్యమైన కొలమానం యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను కల్పించడం. తద్వారా ప్రజల జీవన ప్రమాణాలను పెంచడం. గత దశాబ్దకాలంగా అన్ని రంగాల్లో ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు గణనీయంగా తగ్గిపోయాయి. నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్ (ఎన్ఎస్ఎస్ఓ) గత నాలుగున్నర దశాబ్దాల్లో ఇంతటి భారీ స్థాయిలో నిరుద్యోగం ఎన్నడూ లేదని స్పష్టంగా తన నివేదికలో తెలిపింది. ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఎల్ఐసి, ఇండియన్ రైల్వేస్ వంటి సంస్థల్లో లక్షలాది ఖాళీలు భర్తీ కాకుండా ఉండిపోయాయి. కేంద్ర ప్రభుత్వ శాఖల్లో సుమారు పది లక్షల ఖాళీలు ఉన్నాయని కేంద్ర ప్రభుత్వమే స్వయంగా పార్లమెంటుకు తెలిపింది. దేశ సరిహద్దుల్లో కాపలా కాస్తూ, దేశం లోపల విపత్తులు సంభవించిన సమయాల్లో ఆదుకునే దేశ రక్షణ (ఆర్మీ) వ్యవస్థలో సైతం లక్షన్నరకు పైగా ఖాళీలు ఉన్నాయని మీడియాలో వార్తలు వచ్చాయి. అగ్నిపథ్ పథకం ఒక విఫల ప్రయోగం. హడావిడిగా దీన్ని ఏర్పాటు చేయడం, దీనిపై వస్తున్న విమర్శల్ని పట్టించుకోక పోవడం, కనీసం సమీక్ష కూడా చేయకపోవడం కేంద్ర ప్రభుత్వానికే చెల్లింది! అగ్నివీర్ల సర్వీస్‌ను కేవ లం నాలుగేండ్ల వ్యవధికి పరిమితం చేయడం సరైంది కాదు. అతి తక్కువ కాలం మాత్రమే సేవలం దించి ఆ తర్వాత వాళ్లు ఏ రకంగా స్థిరపడగలరు? దేశ వ్యాప్తంగా వివిధ యూనివర్సి టీలు, కళాశాలలు, పాఠశాలలతో సహా మొత్తం విద్యారంగంలో అధ్యా పక, ఉపాధ్యాయ పోస్టులు లక్షల సంఖ్యలో ఖాళీగా ఉన్నాయి.

దేశంలోని అనేక రంగాల్లో లక్షలాది మంది ఉద్యోగులు, కార్మికులు కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ పద్ధతుల్లో పని చేస్తున్నారు. వీరిలో అనేక మందికి నియామక పత్రాలు కూడా లేవు. లక్షలాది మంది తాత్కాలిక ఉద్యోగులకు పెన్షన్, పి.ఫ్, ఆరోగ్య బీమా వంటి కనీస సౌకర్యాలు కొరవడి పలు ఇబ్బందులు పడుతున్నారు. అనేక విద్యా సంస్థల్లో కాంట్రాక్టు పద్ధతుల్లో ప్రొఫెసర్లు, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు పని చేస్తున్నారు. శాశ్వత ఉద్యోగాలు కాకుండా తుమ్మితే ఊడిపోయే విధంగా ఉద్యోగాలు ఉంటే ఆయా సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు, కార్మికుల నుండి అంకిత భావం, చిత్తశుద్ధి ఎలా ఆశించగలం? యూపీఏ-1 ప్రభుత్వ హయాం నుండి అమలవుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం దేశానికి ఎంతో మేలు చేసింది. కొన్ని రాష్ట్రాల్లో ఈ పథకం అమల్లో లోపాలు ఎదురైనప్పటికీ, దీన్ని మరింత పటిష్టం చేసి ఏడాదికి కనీసం రూ 2 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయింపులు చేయగలిగితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. దేశాభివృద్ధి ప్రక్రియలో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కీలకం. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఈ ప్రాధాన్యతను ఏ మాత్రం గుర్తించడం లేదు. అవసరమైన నిధులూ ఇవ్వడం లేదు. పైగా గ్రామీణ ఉపాధి హామీని అన్ని పట్టణాలకు విస్తరింప చేయాలని జాతీయ ఉద్యోగ, కార్మిక సంఘాలు ఎప్ప టినుంచో కోరుతున్నా, దానిపై నోరుమెదపడం లేదు. కేంద్ర ప్రభుత్వ స్టాటిస్టిక్స్ మంత్రిత్వశాఖ ఇటీవల విడుదల చేసిన పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే డేటా ప్రకారం మే, 2025లో 15-29 సంవత్సరాల వయస్సు ఉన్న గ్రామీణ యువతలో నిరుద్యోగం రేటు 13.7 శాతానికి, అదే అర్బన్ యువతలో 17.9 శాతానికి పెరిగింది. మహిళల్లో అయితే నిరుద్యోగం 5.8 శాతానికి పెరిగింది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ ఇచ్చిన నివేదిక గత దశాబ్ద కాలంలో మొత్తం దేశం యువతలో నిరుద్యోగ రేటు 22 శాతానికి చేరుకుందని పేర్కొంది. మరో పక్క సాఫ్ట్ వేర్ రంగంలోని పరిస్థితులు కూడా ఏమంత సజావుగా లేవు. ఉద్యోగాల భద్రత కొరవడింది. పలు ఐ.టి కంపెనీలు తమ ఉద్యోగుల సంఖ్యను తగ్గించేశాయి. సాంకేతిక పరిజ్ఞానం కేంద్రీకృతమవు తోంది. పలు కంపెనీల్లో వేతన స్తంభన నెలకొన్నది. దేశ సంపద పెరిగింది. కానీ అభివృద్ధి ఫలాలు దేశ ప్రజలందరికీ దక్కడం లేదు. ఇది మన వ్యవస్థ ప్రధాన వైఫల్యం. ప్రపంచంలో మన దేశ జీడీపీ ఏ స్థానానికి చేరుకున్నదనే దానికన్నా, ప్రజల ఆదాయాలు, పౌష్టికాహారం, విద్య,ఆరోగ్య సంరక్షణ, ఉపాధి కల్పన వంటి ముఖ్యమైన అంశాలను మాత్రమే దేశ ప్రగతి విషయంలో ప్రమాణికాలుగా తీసుకోవాలి. ఈ నేపథ్యంలో వివిధ రంగాలకు చెందిన లక్షలాది మంది ఉద్యోగులు, కార్మికులకు దేశంలో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను కల్పించాలి. ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ఉపాధి కొరత సమస్యను అధిగమించేందుకు తగిన చర్యలు తీసుకోవాలి. ఈ సమస్యల పరిష్కారానికి కార్మిక సంఘాలు జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా సమ్మెకు పిలుపునిచ్చాయి. ప్రజలు, ప్రజాతంత్రవాదులు, విద్యార్థులు, మేధా వులు సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలి.

# భారతీయ గణాంకకాల పితామహుడు

ప్రశాంత్ చంద్ర మహలనోబిస్ (1893 జూన్ 29 - 1972 జూన్ 28) భారతీయ శాస్త్రవేత్త, అనువర్తిత గణాంకశాస్త్రవేత్త. భారత ప్రణాళిక వ్యవస్థకు పితామహుడు జవహర్ లాల్ నెహ్రూ అయితే, భారత ప్రణాళిక పథానికి పి.సి.మహలనోబిస్ నిర్దేశకుడిగా ప్రసిద్ధిచెందాడు. అతను గణాంక కొలత అయిన "మహలనోబిస్ డిస్టెన్స్" ద్వారా గుర్తింపబడ్డాడు. ఆయన భారతదేశ మొదటి ప్లానింగ్ కమీషన్ సభ్యుడు. ఇండియన్ స్టాటిస్టికల్ ఇనిస్టిట్యూట్ ను స్థాపించాడు. 1893లో కోల్‌కతలో జన్మించిన మహలనోబిస్ భౌతిక శాస్త్రంలో శిక్షణ పొంది, అధ్యాపకుడిగా, ప్రిన్సిపాల్ గా రిటైరైనాడు. అతనికి గణాంక శాస్త్రంలో కల ఆసక్తి కారణంగా ఆ రంగంలో నైపుణ్యం సాధించి చివరికి ఆ రంగంలోనే జగత్ప్రసిద్ధి చెందినాడు. గణాంక శాస్త్ర రంగంలో అతని సేవలకు గుర్తింపుగా లండన్ లోని రాయల్ సొసైటీ పెల్లోగా ఎన్నికయ్యాడు. 1946లో ఐక్యరాజ్య సమితి గణాంక శాస్త్ర కమిషన్ సభ్యుడిగా, 1949లో కేంద్ర మంత్రివర్గపు గణాంక శాస్త్ర గౌరవ సలహా దారుడిగా నియమించ బడ్డాడు. 1950లో నేషనల్ శాంపిల్ సర్వే స్థాపనలో మహలనోబిస్ కీలకపాత్ర వహించాడు. 1949 జాతీయాదాయ కమిటీ ఛైర్మెన్ గా మహలనోబిస్ జాతీయాదాయ గణాంకాలకు ప్రాతిపదిక స్వరూపాన్ని ఇచ్చాడు. 1955 నుండి 1967 వరకు ప్రణాళిక సంఘం సభ్యుడిగా తన సేవలందించాడు. రెండో పంచవర్ష ప్రణాళిక రూపకల్పనలో అతని కృషి అనిర్వచనీయం. భారీ పరిశ్రమలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన ఆ ప్రణాళిక నమూనా మహలనోబిస్ నమూనా గా ప్రసిద్ధిగాంచింది. 1893 జూన్ 29 న కోల్‌కతలో జన్మించిన మహలనోబిస్ పూర్తి పేరు ప్రశాంత్ చంద్ర మహలనోబిస్. ఆయన పూర్వీకుల స్వస్థలం నేటి బంగ్లాదేశ్ ప్రాంతం. జీవనోపాధి కోసం మహలనోబిస్ తాత కోల్‌కత ప్రాంతానికి చేరి స్థిరపడ్డాడు. మహలనోబిస్ బాల్యం, విద్యాభ్యాసం కూడా కోల్‌కత లోనే కొనసాగింది. ప్రెసిడెన్సీ కళాశాలలో ఆయనకు జగదీష్ చంద్రబోస్, ప్రఫుల్ల చంద్ర రే బోధించారు. 1912లో భౌతిక శాస్త్రం (ఆనర్స్) లో పట్టభద్రుడయ్యాడు. మహాలనోబిస్ 1913 లో లండన్ బయలుదేరి కేంబ్రిడ్జ్ లోని కింగ్స్ కాలేజీలో చేరాడు. గణిత శాస్త్రం, భౌతిక శాస్త్రం అభ్యసించాడు. గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్‌ను విశ్వ విద్యాలయంలో కలిశాడు. అభ్యసనం పూర్తి కాగానే మహలనోబిస్ కోల్ కత లోని ప్రెసిడెన్సీ కళాశాలలో భౌతిక శాస్త్ర అధ్యాపకుడిగా ప్రవేశించాడు. 30 సంవత్సరాల పాటు సేవలందించి చివరగా ప్రిన్సిపాల్ గా రిటైరయ్యాడు. పి.సి.ఎం గా స్నేహితులచే పిలువబడిన ఆయన... ప్రమథ నాథ్ బెనర్జీ (మింటో ప్రొఫెసర్ ఆఫ్ ఎకనామిక్స్), నిఖిల్ రంజన్ సేన్ (ఖైరా ప్రొఫెసర్ ఆఫ్ అప్లైడ్ మ్యాథమెటిక్స్) మరియు సర్ ఆర్ఎన్ ముఖర్జీలతో కలిసి, మహాలనోబిస్ 1932 లో ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్స్టిట్యూట్ ను స్థాపించారు. ఆ సంస్థ 1959 లో జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థగా ప్రకటించ బడింది. 1933లో భారత గణాంక శాస్త్ర పత్రిక సాంఖ్య ప్రచురణను ఆయన ప్రారంభించాడు. 1940 లలో శాంపిల్ సర్వే మీద అతను సాగించిన పరిశోధనల ఫలితంగా 1950లో నేషనల్ శాంపిల్ సర్వే స్థాపితమైంది.ప్రెసిడెన్సీ కళాశాల అధ్యాపకుడిగా ఉన్నపుడే గణాంక శాస్త్రజుడిగా ప్రసిద్ధిచెందాడు. అతను గణాంక శాస్త్రంలో చేసిన సేవలకు గుర్తింపుగా 1945లో లండన్ లోని రాయల్ సొసైటీ ఫెలోగా ఎన్నికయ్యాడు. 1946లో ఐక్యరాజ్య సమితి గణాంక కమిషన్ సభ్యుడిగా నియమించ బడ్డాడు.1949లో కేంద్ర మంత్రివర్గపు గణాంక శాస్త్ర గౌరవ సలహాదారుడిగా నియమించ బడ్డాడు. దీనితో దేశానికి ఆర్థిక, గణాంక సేవలందించడానికి అవకాశం లభించింది. 1950 ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అధ్యక్ష ఉపన్యాసంలో జాతీయ ప్రణాళిక విధానంలో గణాంక శాస్త్రం అంతర్భాగం అని పేర్కొన్నాడు. భారతీయ గణాంక సంస్థ (ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్స్టిట్యూట్) స్థాపనలో ప్రముఖ పాత్ర వహించాడు. స్థూల జాతీయోత్పత్తి, సంబంధిత ఇతర అంశాలను అంచనా వేయడం ఈ సంస్థ బాధ్యత. జాతీయాదాయ కమిటీ ఛైర్మెన్ గా మహలనోబిస్ జాతీయాదాయ లెక్కలకు ప్రాతిపదిక స్వరూపాన్ని రూపొందించాడు. సోవియట్ యూనియన్ ప్రణాళిక విధానానికి ప్రభావితుడైన జవహర్ లాల్ నెహ్రూ దేశంలో కూడా ఒక ప్రణాళిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టు దశలో పి.సి.మహలనోబిస్ ప్రణాళిక విధాన రంగంలో ప్రవేశించాడు. 1950లో ప్రణాళిక సంఘం స్థాపితమైనప్పటి నుంచి గణాంక శాస్త్ర సలహాదారుడిగా సేవలందించాడు. 1955 నుండి 1967 ప్రణాళిక సంఘం సభ్యుడిగా నియమించ బడ్డాడు. ముఖ్యంగా భారీ పరిశ్రమలకు ప్రాముఖ్యం ఇచ్చిన రెండో పంచవర్ష ప్రణాళిక రూపకల్పనలో పి.సి.మహలనోబిస్ పాత్ర అనిర్వచనీయం. ఇది మహలనోబిస్ నమూనాగా ప్రసిద్ధి చెందినది. వర్తమాన ఆర్థిక వ్యవస్థకు ఉపయోగ కరమైన ప్రమాణాలను మహలనోబిస్ రెండో పంచవర్ష ప్రణాళికలో ప్రవేశ పెట్టాడు. ప్రణాళిక ఆలోచనలకు నిర్దిష్ట రూపం కల్పించడంలో మహలనోబిస్ ఎంతో సహకరించాడు. రవీంద్రనాథ్ ఠాగూర్‌కు కార్యదర్శిగా పనిచేశాడు. విశ్వ భారతి విశ్వ విద్యాలయంతో కూడా సంబంధం కలిగి ఉన్నాడు. 1944లో ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి వెల్డన్ మెడల్ పురస్కారం సొంతం చేసుకున్నాడు.1945లో లండన్ లోని ఫెలో ఆఫ్ ది రాయల్ సొసైటీ సభ్యత్వం పొందాడు.1957లో అంతర్జాతీయ గణాంక సంస్థ గౌరవ అధ్యక్షుడిగా హోదా పొందాడు.1968లో భారత ప్రభుత్వము పద్మ విభూషణ్ పురస్కారం చే గౌరవించింది. భారత ఆర్థిక వ్యవస్థకు దిశానిర్దేశం చేసిన మహలనోబిస్ తన డెబ్బై తొమ్మిదవ పుట్టినరోజుకు ఒక రోజు ముందు, జూన్ 28, 1972 న మరణించాడు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, మహాలనోబిస్ గౌరవార్థం జూన్ 29 ను జాతీయ గణాంక దినోత్సవంగా ప్రకటించారు.

# పౌరాణిక చిత్రాల బ్రహ్మ కమలాకర కామేశ్వరరావు

తెలుగు సినిమా ప్రపంచంలో ప్రత్యేక స్థానం కమలాకర కామేశ్వరరావు ది. పౌరాణిక సినిమాలకు కేరాఫ్ అడ్రస్ ఆయనదే. తెలుగు సినిమా ప్రేక్షకుల హృదయాలలో దైవ స్వరూపునిగా సుస్థిర స్థానం సంపాదించుకుని, పాత తరానికి చెందిన కొందరిచే చిత్ర పట పూజలు సైతం అందుకున్న ఎన్టీఆర్, పౌరాణిక హీరోగా వెలుగు వెలగడానికి కారణం కమలాకర కామేశ్వరరావు తీసిన సినిమాలే. తెలుగు పౌరాణిక చిత్రాలకు సాటి రాగల పౌరాణికాలు యావద్భారత దేశంలోనే మరే భాషలో లేవు. తెలుగు పౌరాణికాలకు ఆ ఘనతను సాధించి పెట్టిన చిత్రాలు చాలానే ఉన్నాయి. నర్తనశాల, పాండవ వనవాసం లాంటివి ఆయన దర్శకత్వ ప్రతిభకు నిదర్శనంగా మిగిలి పోయాయి. వాస్తవానికి తెలుగు ప్రేక్షకులకు తన సినిమాలతో భక్తి మార్గం పట్టించిన ఘనుడాయన. ఆయన తీసిన సినిమాలు.. ఒక్కొక్కటి ఒక్కొక్క ఆణిముత్యం. కమలాకర కామేశ్వరావు 1911 అక్టోబర్ 4న మచిలీపట్నంలో జన్మించారు. అక్కడే బి.ఎ పూర్తి చేశారు. మొదట్లో కృష్ణా పత్రికలో 'సినీఫాన్' అన్న పేరుతో సినిమా రివ్యూలు వ్రాసే వారు. విడుదలైన తెలుగు సినిమాలనుబీ న్యూ థియేటర్స్, ప్రభాత్ వారి హిందీ సినిమాలనూ కూలంకషంగా పరిశీలిస్తూ నిశితంగా విమర్శించేవారు. సినిమాల్లో కథ, కథాసంవిధానం ఎలా వున్నాయి? ఆ సినిమాలు టెక్నికల్ గా ఎలా వున్నాయి? అన్న విషయాల మీద ఆయన విమర్శలు సాగేవి. తెలుగు, హిందీ సినిమాలే గాక ఆంగ్ల చిత్రాల గురించి కూడా వ్రాసేవారు. 1931లో నోబెల్ బహుమతి గ్రహీత పెరల్ బుక్ రాసిన 'గుడ్ ఎర్త్' నవలను 1937లో సిడ్నీ ఫ్రాంక్లిన్ దర్శకత్వంలో ఇర్వింగ్ తాల్ బర్గ్ సినిమాగా నిర్మించగా, అందులో పాల్‌ముని, లూసీ రైనర్ ప్రధాన పాత్రలు పోషించారు. ఈ చిత్రం ఆస్కార్‌ను గెలుచుకుంది. ఈ సినిమా గురించి కమలాకర నాలుగు వారాలు సమీక్షలు రాశారు. నిశిత దృష్టితో రాసిన ఆ సమీక్షలు పాఠకులను విపరీతంగా ఆకర్షించాయి. ఆయన సినిమా విమర్శలకు ఎంతో విలువ ఉండేది. ఆ విమర్శలు విజ్ఞులందరికీ ప్రామాణికంగా ఉండేవి. ఆ విమర్శల్ని చదివి, వాటిలో 'బాగుంది' అని వ్రాస్తేనే ఆ సినిమాలను చూసేవాళ్ళు, బాగలేదని వ్రాస్తే చూడని వాళ్ళు కూడా ఉండేవారు. ఆయాన విమర్శలను నార్ల వెంకటేశ్వరరావు, గూడవల్లి రామబ్రహ్మం లాంటి ప్రముఖులందరూ ప్రశంసించారు. 'వస్త్రాపహరణం', 'మానసంరక్షణం' చిత్రాల మీద వ్రాసిన విమర్శలే కామేశ్వర రావును సినిమా రంగంలోకి అడుగులు వేసేలా చేశాయి. 1936లో ఆయన సినిమాల మీదున్న మక్కువతో మద్రాస్ చేరారు. స్క్రిప్ట్ మీదున్న పట్టువల్ల. మొదట్లో రచయితగా పని చేశారు. అదే సమయంలోనే కె.వి. రెడ్డి దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేశారు. ఆయనతో కలిసి అనేక సినిమాలకు స్క్రిప్ట్ వర్క్ కూడా చేశారు. వాహినీ వారి దేవత చిత్రం నుంచి కామేశ్వరరావు అసోసియేట్ గా పనిచేశారు. ఆసియాలోకెల్లా అతిపెద్ద స్టూడియోగా పేరుపొందిన వాహినీ స్టూడియోకు శంకుస్థాపన జరిగినప్పుడు మట్టి వేసిన వారిలో కామేశ్వరరావు ఒకరు. బందరులో కామేశ్వరరావుకు పింగళి నాగేంద్రరావుతో ఉన్న పరిచయంతో, కామేశ్వరరావు ఆయనను కె.వి.రెడ్డికి, బి.ఎన్.రెడ్డికి పరిచయం చేశారు. అలా తెలుగు సినిమా చరిత్రలో అత్యంత ప్రతిభా వంతమైన రచయితను పరిశ్రమకు పరిచయం చేసింది కూడా కామేశ్వరరావే. కమలాకర కామేశ్వరావు దర్శకత్వం వహించిన మొదటి సినిమా 'చంద్రహారం'. ఇది జానపద సినిమాగా తెరకెక్కింది. ఇదే సినిమాను తమిళ వెర్షన్‌లో కూడా చేశారు.ఆ తర్వాత తీసిన 'పెంకి పెళ్లాం' సినిమా చేశారు. ఎన్టీఆర్‌తో కలిసి 'పాండురంగ మహాత్మ్యం' అనే పౌరాణిక సినిమా చేసిన కామేశ్వరరావుకు ఊహించని పేరు వచ్చింది. ఈ సినిమా అప్పటి వరకు గ్లామర్ హీరోగా వెలిగిన ఎన్టీఆర్ ఈ సినిమాలో మరో కోణంలో చూపించి సక్సెస్ అందుకున్నారు. తర్వాత వరుసగా 'శోభ', 'రేచుక్క పగటి చుక్క', 'మహాకవి కాళిదాసు' 'మహామంత్రి తిమ్మరుసు' లాంటి సినిమాలు ఆయన దర్శకత్వంలో వచ్చి హిట్స్ అందుకున్నాయి. 'మహాకవి కాళిదాసు', 'మహామంత్రి తిమ్మరుసు' సినిమాలకు రాష్ట్రపతి పురస్కారం అందుకున్నారు కామేశ్వరరావు. 1962లో వచ్చిన 'గుండమ్మకథ', 'మహమంత్రి తిమ్మరుసు' వంటి వరుస సక్సెస్‌లతో బాక్సాఫిస్ దగ్గర కామేశ్వరావు పేరు మారుమ్రోగి పోయింది. 'గుండమ్మ కథ' సినిమా కుటుంబ కథా చిత్రంగా కామేశ్వరరావుకు మంచి పేరు తెచ్చుకుంది. కామేశ్వరరావు దర్శకత్వంలో వచ్చిన మరో హిట్ మూవీ 'నర్తనశాల'. ఈ సినిమాతోనే ఎస్.వి.రంగారావుకు ప్రపంచ వ్యాప్తంగా పేరొచ్చింది. జకార్తాలో జరిగిన ఆఫ్రో ఏషియన్ ఫిలిం ఫెస్టివల్‌లో పాల్గొని ఉత్తమ నటుడిగా ఎస్వీఆర్ అవార్డు అందుకున్నారు. అంతకు ముందు కమలాకర దర్శకత్వంలో వచ్చిన 'పాండవ వనవాసం' సినిమా కూడా కామేశ్వరరావుకు మంచి పేరు తీసుకొచ్చింది. పౌరాణిక సినిమాల్లో అదే ఆయన ఫస్ట్ మూవీ. ఆ తర్వాత 'శకుంతల', 'శ్రీకృష్ణ తులాభారం', 'కాంభోజరాజు కథ', 'శ్రీకృష్ణావతారం', 'కలిసిన మనసులు', 'వీరాంజనేయ' లాంటి సూపర్ హిట్ సినిమాలు దర్శకుడిగా ఆయన ఖ్యాతిని పెంచాయి. పౌరాణికాల మీదున్న పట్టుతో 1972లో కామేశ్వరరావు పిల్లలతో 'బాల భారతం' సినిమా తీసి ప్రేక్షకులను మెప్పించారు. 1970 ద్వితీయార్థానికి తెలుగులో పౌరాణికాలకు ఆదరణ పెరిగింది. ఒక రకంగా ఎన్టీఆర్ పౌరాణిక హీరోగా ఒక వెలుగు వెలగడంలో కమలకర కామేశ్వరరావు తీసిన సినిమాలే కీ రోల్ పోషించాయి. రామారావు కూడా కమలకర కామేశ్వరరావును తన గురువుగా భావించేవారు. 'కురుక్షేత్రం', అంతగా విజయవంతం కాకున్నా, తర్వాత ఆయన దర్శకత్వంలో వచ్చిన 'సీతారామ వనవాసం', 'వినాయక విజయం', 'వాసవీ కన్యకా పరమేశ్వరి మహాత్మ్యం', 'సంతోషిమాత వ్రత మహాత్మ్యం', 'శ్రీదత్త దర్శనం', 'అష్టలక్ష్మి వైభవం', 'ఏడుకొండల స్వామి' లాంటి పౌరాణిక సినిమాలెన్నో బాక్సాఫీస్ దగ్గర సూపర్ హిట్‌గా నిలిచాయి. దర్శకుడిగా కమలాకర కామేశ్వరావు పౌరాణిక, చారిత్రాత్మక, జానపద, సాంఘిక సినిమాలు చేసినా.. ఆయనకు పేరు సంపాదించి పెట్టినవి మాత్రం పౌరాణికాలే. అందుకే ఆయన్ని అందరు తెలుగు వెండితెర పౌరాణిక బ్రహ్మగా కీర్తిస్తారు. ఎన్నో అపురూపమైన చిత్రాలలో ప్రేక్షకుల మనసు దోచుకున్న కామేశ్వర రావు 1998 జూన్ 29న కన్ను మూశారు. గ్లాస్గో పంచె, తెల్లని మల్లెపూల వంటి జబ్బా, నెరసిన జుట్టు, నుదుట కుంకుమ బొట్టు... జీవితంలో ప్యాంటు వేయని మూర్తీభవించిన తెలుగుదనానికి ప్రతీకగా నిలిచిన కమలాకర కామేశ్వరావు మన మధ్య లేకపోయినా. ఆయన సినిమాలతో ఇప్పటికీ ప్రేక్షకుల మదిలో చిరంజీవిగా నిలిచే ఉన్నారు.

# వేయి మాటలకు తత్సమానం ఒక ఫోటో మాత్రమే

ఫోటోలు తీసే సాధనాన్ని కెమెరా అన్నాం. నేడు మన స్మార్ట్‌ఫోన్‌లో కూడా కెమెరాను దాగి ఉంది. మన డ్రాయింగ్ రామ్‌ల్లో గోడలకు వేడాడే మన చిన్నపాటి ఫోటోలు, ముఖ్య సంఘటనలను వ్యక్తం చేస్తున్న చిత్రాలు మనల్ని దశాబ్దాల వెనక్కి తీసుకు వెళతాయి, మన తీపి గుర్తులను ఆల్బమ్‌లో దాస్తూ మనకు గత స్మృతులను గుర్తు చేస్తాయి. 'ఫోటోగ్రఫీ' అనగా 'వెలుతురుతో రాయడం' అని అర్థం. అలాగే 'కెమెరా అబ్స్కూరా' అనగా 'చీకటి గది' అని అర్థం. ఒక్క ఫోటో తిరుగులేని సాక్షిగా నిలబడుతుంది. ఒక్క ఫోటో గత చరిత్రను కళ్లకు కడుతుంది. ఫోటోలు తీయకుండా ఏ శుభకార్యం జరగదంటే అతిశయోక్తి కాదు. నేడు మన అరచేతిలోని స్మార్ట్‌ఫోన్ కెమెరా అనుక్షణం మన నిత్య నేస్తమై, సెల్ఫీలు తీసుకునే అలవాటును చేస్తున్నది. 1825లో హెలియోగ్రాఫ్ రూపంలో 'జోసెఫ్ నైసీ' చొరవతో ఫోటోగ్రఫీ, కెమెరా చరిత్ర ప్రారంభం అయ్యింది. 1839లో 'లూయిస్ జాక్వీస్ డగ్యూరె' కృషితో వెలిసిపోని తొలి ఫోటోను తీయడం జరగడంతో ఆయన్ని 'ఫోటోగ్రఫీ పితామహుడు'గా పిలవడం జరుగుతున్నది. ఫోటోగ్రఫీ రంగంలో స్థిరమైన ఫోటోఫిలిమ్ రూపకర్తగా 'జార్జ్ ఈస్ట్‌మన్' పరిశోధనల ఫలితంగా 1888లో ప్రథమ 'కొడాక్' కెమెరా ఆవిర్భవించింది. 1936లో జపాన్‌లో 'కానన్' కెమెరా తయారు చేయబడింది. 1989లో తొలి 'డిజిటల్ కెమెరా'ను 'ఫ్యూజీ' కంపెనీ వాణిజ్యపరంగా తయారు చేసి మార్కెటింగ్ చేయడం జరిగింది. 2010లో 'డిజిటల్ వీడియో కెమెరా' అందుబాటులోకి వచ్చింది. ఫోటోల ప్రాధాన్యాన్ని గుర్తించిన ప్రపంచ పౌరసమాజం ప్రతి ఏట 29 జూన్‌న "జాతీయ కెమెరా దినోత్సవం (నేషనల్ కెమెరా డే)" పాటించుట ఆనవాయితీగా మారింది. వేడుకల్లో సంతోష క్షణాలను బంధించడం, ప్రకృతి అందాలను దోచేసి దాచుకోవడం, నేర ఘటనలకు సాక్ష్యంగా నిలవడం, మన పూర్వీకుల ముఖాలను మనకు చూపించడం, చారిత్రాత్మక ఘటనలు ఫోటోల రూపం నిక్షిప్తం కావడం, ప్రధాన సన్నివేశాలను భావితరాలకా అందించడం లాంటి అనేక బహుళ ప్రయోజనాలను కెమెరా తీసిన ఫోటోలు కలిగి ఉంటాయి. నేడు స్మార్ట్‌ఫోన్ రాకతో కెమెరాల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది, ఫోటోగ్రఫీ చంటోడికి కూడా అర్థం అవుతున్నది. ఒక ఛాయాచిత్రం వేల భావాలను ప్రతిబింబిస్తుంది. కెమెరాతో ఫోటోలు తీయడం అనేది ఒక అద్భుత కళ. అలాంటి కళాకారులు తీసిన ఫోటోలకు వేల లక్షల రూపాయలు కూడా వెచ్చించి తీసుకోవడం జరుగుతుంది. నేడు డిజిటల్ యుగంలో స్మార్ట్‌ఫోన్‌తో ఫోటోలు తీయడం, వాటికి అదనపు రంగులు అద్దడం, క్షణాల్లో సామాజిన మాధ్యమ వేదికగా వేల మందికి పంపించడా సర్వసాధారణం అవుతున్నది. జాతీయ కెమెరా దినోత్సవం వేదికగా ఫోటోగ్రఫీ పోటీపడలేదు నిర్వహణ, కెమెరా ప్రాధాన్యాన్ని వివరించడం, కెమెరా రూపకర్తల్లా స్మరించుకోవడం, కెమెరా తీసే మెలకువలు తెలుసుకోవడం, కెమెరా/ఫోటో వెనుక దాగిన చరిత్రను నెమరువేసుకోవడం లాంటి కార్యక్రమాలను చేయవచ్చు. 2017 నాటికే దాదాపు 1.2 ట్రిలియన్ల డిజిటల్ ఫోటోలు అందుబాటులో ఉండవచ్చని అంచనా. ఉత్సవాలు, పండుగలు, శుభకార్యాలు, పర్యాటక సమయాలు, ముఖ్య ఘటనలు లాంటివి జరిగినపుడు ఫోటోలు తీసుకోవడం నిత్యకృత్యం అయ్యింది. అలాంటి కెమెరాలను వాడుకుంటూ, ప్రయోజనాలను పొందుతూ, మానవాళి ప్రగతికి బాటలు వేస్తూ ముందుకు సాగుదాం. మనదైన కెమెరాకు తగు మర్యాదను ఇద్దాం.

# విదేశీ విశ్వవిద్యాలయాలతో విద్యకు ముప్పు?

ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఐదు విశ్వవిద్యాలయాలు జాతీయ విద్యావిధానం 2020కి అనుగుణంగా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిబంధనలు 2023 ప్రకారం భారతదేశంలో క్యాంపస్‌లను స్థాపించడానికి సిద్ధమవుతున్నందున, భారతీయ ఉన్నత విద్యలో పరివర్తనాత్మక మార్పు జరుగుతోంది. ఇల్లినాయిస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, యూనివర్సిటీ ఆఫ్ లివర్‌పూల్, విక్టోరియా యూనివర్సిటీ, వెస్ట్రన్ సిడ్నీ యూనివర్సిటీ, ఇన్స్టిట్యూట్ యూరోపియో డి డిజైన్ (ఇటలీ) 2026-2027 మధ్య కార్యకలాపాలను ప్రారంభించనున్నారు.యుజిసి ఆమోదం పొందిన మొదటి విదేశీ విశ్వవిద్యాలయంగా 2025 ఆగస్టులో గురుగ్రామ్ క్యాంపస్‌ను ప్రారంభించనున్నది సౌతాంప్టన్ విశ్వవిద్యాలయం. ఈ విదేశీ క్యాంపస్‌లు భారతదేశ విద్యారంగాన్ని మెరుగుపరుస్తాయా లేదా దాని ఉన్నత విద్యా వ్యవస్థకు ముప్పు కలిగిస్తాయా అని మేధావుల్లో చర్చకు దారితీసింది. భారతీయ విద్యార్థులకు విదేశీ విశ్వవిద్యాలయాల రాక గణనీయమైన ప్రయోజనాలను హామీ ఇస్తున్నది. అగ్రశ్రేణి సంస్థలు అధిక -నాణ్యతగల పాఠ్యాంశాలు, ప్రపంచ బోధనా పద్ధతులు, పరిశోధన అవకాశాలను అందించగలవు. భారత దేశంలో ప్రపంచస్థాయి ఉన్నతవిద్యాసంస్థల కొరతను పరిష్కరిస్తాయి. ప్రస్తుతం ఐఐటిలు, ఐఐఎంలు వంటి ఉన్నత సంస్థలు మాత్రమే ప్రపంచవ్యాప్తంగా పోటీపడుతున్నాయి. విద్యార్థులు విదేశాలలో చదువుకోవడం కంటే తక్కువ ఖర్చుతో అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన డిగ్రీలను పొందగలుగుతారు. ఆర్థిక భారాన్ని తగ్గిస్తారు, 2022లో 6,50,000 మంది భారతీయ విద్యార్థులు విదేశాలలో చదువుతున్నందున రూ. 1.3 లక్షల కోట్ల వార్షిక ప్రవాహాన్ని నివారిస్తారు. ఈ క్యాంపస్‌లు 2022లో దాదాపు 1 మిలియన్ భారతీయ విద్యార్థులు విదేశాల్లో చదువుతున్నందున మేధోవలస కూడా అరికట్టగలవు. 2024 నాటికి 80 బిలియన్ల డాలర్లకు చేరుకుంటాయని అంచనా వేయబడిన ఆర్థిక వనరులను నిలుపుకోగలవు. ఐఐటి ఢిల్లీ క్వీన్స్‌ల్యాండ్ విశ్వవిద్యాలయంతో భాగస్వామ్యం వంటి సహకార కార్యక్రమాలు ఆవిష్కరణను ప్రోత్సహిస్తాయని భావిస్తున్నారు.గుజరాత్‌లోని జిఐఎఫ్‌టి సిటీ వంటి కేంద్రాలు పన్ను మినహాయింపులు అందిస్తూ డీకిన్ విశ్వవిద్యాలయం వంటి సంస్థలు ఆకర్షిస్తున్నాయి. అంతేకాకుండా, విదేశీ విశ్వవిద్యాలయాలు అంతర్జాతీయ అధ్యాపకులు, పరిశ్రమ-సమలేఖన కార్యక్రమాలను అందించడం ద్వారా, ప్రపంచ మార్కెట్లకు విద్యార్థులను సిద్ధం చేయడం ద్వారా ఉపాధిని పెంచుతాయి. ఇంటి నుండి బయటకు వెళ్లకుండా ప్రపంచస్థాయి విద్యను కోరుకునే భారతీయ విద్యార్థులకు ఇది గేమ్- ఛేంజర్. అయితే, విద్య పరిరక్షణ నేతలు, విమర్శకులు సంభావ్య ప్రమాదాల గురించి హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు రూ. 10,000, రూ. 50,000తో పోలిస్తే సంవత్సరానికి రూ. 10 లక్షల నుంచి రూ. 50 లక్షల వరకు అంచనా వేయబడిన అధిక ట్యూషన్ ఫీజులు సంపన్న విద్యార్థులకు ప్రాప్యతను పరిమితం చేస్తాయి, ప్రాథమిక, ఉన్నత విద్యను పొందేందుకు చాలా మంది కష్టపడుతున్న దేశంలో అసమానతలను తీవ్రతరం చేస్తాయి. స్కాలర్ షిప్‌లు లేదా నిశ్చయాత్మక చర్యలు లేకుండా వరుసగా 25.9%, 21.2% నమోదు రేట్లు కలిగిన షెడ్యూల్డ్ కులాలు, తెగలు వంటి అట్టడుగు వర్గాలు ఉన్నత విద్యకు దూరమవుతారు. భారతదేశంలోని విదేశీ క్యాంపస్‌లు దేశీయంగా ప్రతిభను, అలాగే వనరులను నిలుపుకునే సామర్థ్యాన్ని నొక్కి చెబుతున్నాయి. అయితే, భారతదేశంలో 40 మిలియన్ల ఉన్నత విద్య విద్యార్థులు కొంత భాగాన్ని మాత్రమే అందించే వాటి పరిమితి స్థాయి వాటి ప్రభావాన్ని పరిమితం చేయవచ్చు. భారతదేశంలో విదేశీ విశ్వవిద్యాలయాల విజయం వ్యూహాత్మక నియంత్రణపై ఆధారపడి ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు. నష్టాలను తగ్గించడానికి, ప్రభుత్వం అవసరాల ఆధారిత స్కాలర్‌షిప్‌లను అమలు చేయాలి. పెరిగిన నిధులతో ప్రభుత్వ సంస్థలను బలోపేతం చేయాలి. ఉన్నత స్థాయి విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. విద్యా అంతరాలను పరిష్కరించడం కూడా చాలా కీలకం. విదేశీ విశ్వవిద్యాలయాల ప్రవేశం అంతర్గతంగా ముప్పు కాదు కానీ జాగ్రత్తగా పర్యవేక్షణ అవసరం. సరైన విధానాలతో ఇది భారతీయ ఉన్నత విద్యను ప్రపంచ కేంద్రంగా మార్చగలదు.

భారతదేశం ఈ విద్యాపరమైన కూడలిలో ఉన్నందున, రాబోయే సంవత్సరాలు భవిష్యత్తును నిర్ణయిస్తాయి.

# ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు నిర్మించుకోవాలి.

-25 మంది లబ్ధిదాలకు ఇందిరమ్మ ఇండ్ల ధ్రువపత్రాల పంపిణీ.
-యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్,



ఖానాపురం జూన్ 28 (వుదయం ప్రతినిధి): ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వ నియమా నిబంధనల మేరకు ప్రతి ఒక్కరు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవాలని లబ్ధిదారులకు యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్ తెలిపారు, మండలంలోని బుధరావుపేట గ్రామంలోని మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ధ్రువపత్రాలను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశయం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్.కె లాల్ సాహెబ్, నాయకులు బిక్కి మురళి, గిరగాని నరసయ్య, గట్ల సుదర్శన్,ఎస్.కె చాంద్ పాషా, మహాలక్ష్మి వెంకన్న, సోమా వెంకన్న, కోడి శ్రీశేలం, షరీఫ్, ఆకారపు శ్రీను,శుక్రుమియా, రాధాకృష్ణ, రాజు, చందు, సుధాకర్, ఉపేందర్, రాఘవచారి, వెంకన్న, ఇబ్రహీం, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

# పాప పుట్టినరోజుకు మొక్కలు బహుకరించిన ప్రకృతి ప్రేమికుడు

## ● మేళ్లచెరువు పోలీస్ స్టేషన్ కు 20 మొక్కలు బహుకరణ

మేళ్లచెరువు/ హుజూర్నగర్ జులై 28 : సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో 10వ తరగతి చదువుతున్న దామెర్ల బిందు శ్రీ పుట్టినరోజు సందర్భంగా సామాజిక కార్యకర్త, ప్రకృతి ప్రేమికుడు దామెర్ల అంజి స్థానిక మేళ్లచెరువు పోలీస్ స్టేషన్ కు మొక్కలు బహుకరించి నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేళ్లచెరువు స్టేషన్ ఎస్ఐ పరమేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ బిడ్డల పుట్టినరోజు వేడుకకు, పెళ్లిరోజు సందర్భముగా తలా ఒక మొక్క నాటాలని, పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. మరియు ఇదే విధంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో మొక్కలు నాటాలని దామెర్ల అంజికి సూచించారు. మొక్కలను బహుకరించిన ప్రకృతి ప్రేమికుడు దామెర్ల అంజికి అభినందనలు తెలియజేశారు. అనంతరం పోలీస్ సిబ్బందితో ఎస్సై పరమేష్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# విద్యుత్ వినియోగంపై అవగాహన సదస్సు

## రైతులందరు కెపాసిటర్లు వాడాలి: విద్యుత్ సిబ్బంది



సత్తుపల్లి జూన్ 28 (వుదయం ప్రతినిధి) ఖమ్మం జిల్లా సత్తుపల్లి డివిజన్ వేంసూరు మండల పరిధిలోని భీమవరం గ్రామంలో శనివారం నాడు సత్తుపల్లి ఏడి బి. ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో వేంసూరు మండల విద్యుత్ శాఖ సిబ్బంది రైతులకు విద్యుత్ వినియోగంలో పాటించవలసిన జాగ్రత్తల అవగాహనా సదస్సుని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు మాట్లాడుతూ రైతుల పొలాలలో ఉన్నటువంటి మోటార్ల దగ్గరికి వెళ్లి కెపాసిటర్లను ఎలా వినియోగించుకోవాలో, రైతులకు విద్యుత్ వినియోగంలో పాటించవలసిన జాగ్రత్తలతో పాటు కెపాసిటర్ల వాడకంపై కూడా అవగాహన కల్పించారు. అదేవిదంగా రైతులకు విద్యుత్ భద్రతపై తగు జాగ్రత్తలు తెలియజేసారు. అంతేకాకుండా క్షేత్ర స్థాయిలో ఏదైనా సమస్యలు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు కోరారు. ఈ కార్యక్రమంలో వేంసూరు ఏఈ అంకారావు, వెంకటేశ్వరవు, రాజేష్, విద్యుత్ శాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షునిగా కొండకింది భాస్కర్ రెడ్డి



నాగర్ కర్నూల్ జూన్ 28(వుదయం ప్రతినిధి) జిల్లాలోని నాగర్ కర్నూల్ మండల పరిధిలోని చందుబట్ల గ్రామం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ వేనేపల్లి రమణ రావు హాజరై అనంతరం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ చందుబట్ల గ్రామ అధ్యక్షులుగా కొండ కింది భాస్కర్ రెడ్డి.

ఉపాధ్యక్షులుగా ఎస్. బంగారయ్య లను ఎన్నుకోవడం జరిగినది కార్యక్రమంలో అసెంబ్లీ యూత్ అధ్యక్షులు తిరుపతి గౌడ్, మంతటీ జానకిరాములు గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మాదకద్రవ్యాల రహిత సమాజానికి ప్రజలంతా కృషి చేయాలి

నిర్మల్, జూన్ 28(వుదయం ప్రతినిధి): అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నిర్మల్ నిర్వహించిన అవగాహన ర్యాలీని కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రారంభించారు. సమాజ అభివృద్ధిలో యువత పాత్ర కీలకమని, మాదకద్రవ్యాల బారిన పడకుండా యువతను రక్షించటం, వారికి సరైన దిశానిర్దేశం చేయటం ద్వారా దేశాన్ని శక్తివంతంగా తీర్చిదిద్దవచ్చన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం సమాజాన్ని నాశనం చేస్తోందని పేర్కొన్నారు

# బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరిన మాజీ సర్పంచ్ నరేష్

చొప్పదండి, జూన్ 28(వుదయం ప్రతినిధి): కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలతో పాటు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై బోయినిపల్లి మండలం మల్కాపూర్ తాజా మాజీ సర్పంచ్ కొరేపు నరేష్ శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, తదితరులు ఉన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

సిరిసిల్ల, జూన్ 28(వుదయం ప్రతినిధి): బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం జూలై 01 నుండి 31వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే అధికారులకు ఆదేశించారు.

ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమంలో భాగంగా శనివారం వివిధ శాఖల అధికారులతో జిల్లా పోలీస్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు.

# వ్యాపార సంఘాల నేతలకు హమాలీలు సమ్మె నోటీసులు

భద్రాచలం,జూన్ 28(వుదయం ప్రతినిధి): పెనుబల్లి మండల పరిధిలోని వంగా ముత్యాలుబంజర పట్టణంలోని కిరాణా, సిమెంట్, ఐరన్ దుకాణాల వద్ద పని చేసే హమాలీ కార్మికులు శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ లో భాగమైన ఆయా వర్తక సంఘాల నేతలు ప్రభాకర్, కోటేశ్వరరావులకు సమ్మె నోటీసులు అందజేశారు. జులై 09 న దేశ వ్యాప్తంగా లేబర్ కోడ్ లను ఎత్తి వేయాలని కోరుతూ జరగనున్న సమ్మెలో పాల్గొంటున్నామని నోటీసులలో పేర్కొన్నారు. సీఐటీయూ నేత విఠల్, స్వామి ఉన్నారు.

# వర్షాలు కురవాలని గ్రామ దేవతలకు పూజలు చేసిన మహిళలు

జనగామ, జూన్ 28(వుదయం ప్రతినిధి): జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం శ్రీమన్నారాయణపురం గ్రామంలో శనివారం వర్షాల కోసం మహిళలు, రైతులు కలిసి గ్రామ దేవతలకు నీరు పోసే కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేసి, వర్షాలు కురవాలని ప్రార్థించారు. వర్షాలు లేక వేసిన పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కరుణించి వర్షాలు కురిపించు వరుణ దేవుడా అని వేడుకున్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా పి.వి నరసింహారావు జయంతి వేడుకలు.



మధిర జూన్ 28 (వుదయం ప్రతినిధి) మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని, భారత రత్న పి వి నరసింహారావు 104వ జయంతి సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బడారు నరసింహారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు,ఆ మహనీయుని చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఆర్థిక సంస్కరణలకు రూపకల్పన చేసి ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న దేశాల్లో భారత దేశాన్ని ముందు వరసలో నిలిపిన దేశ భక్తుడు పి.వి నరసింహారావు దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం అని ప్రశంసించారు. 17బాషల్లో నిష్ణాతులు, రాజనీతిజ్ఞుడు, ప్రముఖ సాహితీ వేత్త, గ్లోబల్ ఇండియా సృష్టికర్త దివంగత పీవి నరసింహారావు చూపిన మార్గం దేశానికి ఆదర్శనీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, బాణావత్ వెంకటరమణ నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోచేపల్లి సురేష్,మాజీ ఎంపీపీ మెండెం లలిత, మధిర మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కోన ధని కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, పారుపల్లి విజయ్ కుమార్,నిడమనూరు వంశీకృష్ణ,పత్తేపరపు సంగయ్య,బొమ్మ కంటి హరిబాబు, బిట్ర ఉద్దండయ్య, పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు,మాగం ప్రసాద్, కోట డేవిడ్,షేక్ రబ్బానీ,నూర్ మొహమ్మద్,సాలిక సురేష్, జాకీర్ హుస్సేన్,ఎర్రగుంట రమేష్, తన్నీరు రామకృష్ణ, బాహాట శ్రీనివాసరాజు, సిద్ధంశెట్టి సందీప్,దూదేకుల జానీ, దోర్నాల సునీల్, మెండెం ఎంకన్న తదితరులు పాల్గొన్నారు

# నూతన బోరెవెల్స్, సీసీ రోడ్డును ప్రారంభించిన కె హెచ్ అర్...



కుత్బుల్లాపూర్, జూన్ 28,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 21 డివిజన్ సాయి నగర్ స్మశాన వాటికలో నీరు లేక ఇబ్బంది పడుతున్నామని గత నేల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించి విన్నవించగా సదరు అధికారులతో మాట్లాడి మునిసిపల్ ఫండ్స్ ద్వారా నూతన బోరెవెల్స్, సీసీ రోడ్డు మంజూరు చేయించి వాటిప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం బస్తి వాసులు హర్షం వ్యక్తం చేస్తూ శాల్వాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసీ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఓబీసీ సెల్ కన్వీనర్ షెక్ బిక్కన్ షా, మల్లికార్జున్, ప్రవీణ్,

నిర్మల, యాదమ్మ, చంద్రకళ, లక్ష్మి, అంజాద్, రఫాత్, మురళి, మేడ శ్రీను, అఖిల్, రహీమ్, వాజిద్, రవి, శేఖర్, సంజీవ రెడ్డి, ఉప్పలయ్య, కార్తీక్, సంతోష్, శ్రవణ్, వీరబాబు, సంజీవ, నారాయణా రెడ్డి, మధు, వెంకన్న, విజయ్, బస్తి వాసులు పాల్గొన్నారు.

# ఘనంగా బంగారు మైసమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలు...



కుత్బుల్లాపూర్, జూన్ 28,(వుదయం ప్రతినిధి),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని సారేగూడెం శ్రీ లక్ష్మీనగర్ లో గ్రామస్థులు ఏర్పాటు చేసిన బంగారు మైసమ్మ అమ్మవారి బోనాల జాతర కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొని ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బోనాల జాతర కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉన్నదని అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగాఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మహేందర్ యాదవ్, పాక్స్ డైరెక్టర్ అర్కల జీతయ్య, బీఆర్ఎస్ దుండిగల్ మున్సిపాలిటీ జనరల్ సెక్రటరీ కోల్తూర్ మల్లేష్ ముదిరాజ్, వార్డు ప్రెసిడెంట్ శంభీపూర్ సుదర్శన్, నాయకులు కొత్తగూడెం శ్రీశైలం ముదిరాజ్, కొత్తగూడెం యాదగిరి, నాగార్జున, బాల్ రాజు, శ్రీకాంత్, కాలనీ ప్రెసిడెంట్ నాదెండ్ల నాగరాజు, కాలనీ సభ్యులు మురళి, రామ్ బాబు, నవీన్, విజయ్, మచేందర్, వీరస్వామి, శ్రీను, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయం ముందు బీజేపీ ధర్నా

సంగారెడ్డి, జూన్ 28(వుదయం ప్రతినిధి): గతంలో జగ్గారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పేదలకు ఇచ్చిన పట్టా సర్టిఫికెట్లకు పొజిషన్ చూపించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో సదాశివపేట తహసిల్దార్ కార్యాలయం ముందు శనివారం ధర్నా నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షుడు కొవ్వూరు సంగమేశ్వర మాట్లాడుతూ గతంలో జగ్గారెడ్డి ఇచ్చిన మాట నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.

# సంగారెడ్డి శ్రీ వైకుంతాపురంలో సుదర్శన నరసింహా హోమం

నారాయణఖేడ్, జూన్ 28(వుదయం ప్రతినిధి): సంగారెడ్డి పట్టణ శివారులోని శ్రీ వైకుంతాపురంలో సుదర్శన నరసింహ హోమ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. దేవాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదాచార్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం వెంకటేశ్వర స్వామి పల్లకి సేవా కార్యక్రమాన్ని ఆలయ పురవీధుల మీదుగా జరిపించారు. భక్తులు జై శ్రీమన్నారాయణ అంటూ నామస్మరణ చేశారు.

# స్వేచ్ఛ కు నివాళులర్పించిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు

హైదరాబాద్,జూన్ 28(వుదయం పతినిధి): సీనియర్ జర్నలిస్టు,టీవీ యాంకర్,కవయిత్రి స్వేచ్ఛ అకాల మరణం పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ సంతాపం తెలియజేశారు. శనివారం ఆయన పార్శిగుట్టలో స్వేచ్ఛ బౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మామిడి సోమయ్యతో పాటు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, గుడిగ రఘు,రాజశేఖర్, కార్యదర్శి సలీమా తదితరులు స్వేచ్ఛ బౌతిక కాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, మీడియారంగంలో చురుకైన జర్నలిస్టుగా, రచయితగా ఎంతో ధైర్యంతో ముందుకు సాగుతున్న స్వేచ్ఛ మరణాన్ని జీర్ణించుకోలేక పోతున్నామని,ఆమె ఆత్మహత్య చేసుకుందంటే నమ్మలేక పోతున్నామని అన్నారు. స్వేచ్ఛ మరణంపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. స్వేచ్ఛ మరణంతో రాష్ట్రం ఒక మంచి మహిళా జర్నలిస్టును కోల్పోయిందని అన్నారు. స్వేచ్ఛ మరణం సమాజానికి



తీరని లోటని ఆయన పేర్కొంటూ, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. అదేవిధంగా స్వేచ్ఛ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# పింఛన్లు పేదలకు ఆర్థిక భరోసా ను అందిస్తాయి

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.






నారాయణపేట టౌన్ జూన్ 28(ఉదయం ప్రతినిధి) పేదలకు ప్రభుత్వం ఇచ్చే పింఛన్లు ఆర్థిక భరోసా ను, సామాజిక భద్రతను అందిస్తాయని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రానికి సమీపంలో గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో చేయూత పథకంపై అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంపీ వోలు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ కార్యదర్శులు, బిల్ కలెక్టర్లు, సెక్షన్ సిబ్బంది, పోస్టల్ శాఖ సిబ్బందికి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. చేయూత పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్ పథకాన్ని వర్తింప చేయాలని సూచించారు. ఈ పథకం అమలుకు ప్రభుత్వం సూచించిన పారా మీటర్స్ ను ఖచ్చితంగా పాటించాలని చెప్పారు. ప్రభుత్వ పథకాల అమలులో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమని, పింఛన్ల ఎంపికలో పారదర్శకత పాటించాలన్నారు. పింఛన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా దరఖాస్తులు స్వీకరిస్తోందన్నారు. చనిపోయిన వారి వివరాలను సేకరించి వారి స్థానంలో కుటుంబ సభ్యులలో అర్హులైన వారు ఉంటే వారికి పింఛన్ మంజూరు చేయాలన్నారు. మంజూరుకు సంబంధించి ఎంపీడీవోలు కార్యదర్శులు, బిల్ కలెక్టర్లు ఎప్పటికప్పుడు ప్రతిపాదనలను ఆన్లైన్లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణిలో పింఛన్ల కోసం ఎక్కువ ఫిర్యాదులు రావడంతో ఈ అంశంపై పూర్తిగా దృష్టి సారించి, అన్ని సమస్యలు త్వరగా పరిష్కరించాలని ఆమె సూచించారు. జిల్లాలోని ఊట్కూరు, మక్తల్, మాగనూర్ మండలాలతోపాటు నారాయణపేట, కోస్గి మున్సిపాలిటీలలో ఈ పథకం అమలులో లోటు పాట్లను సరిచేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సెర్ఫ్ డైరెక్టర్ గోపాలరావు చేయూత పథకం లో అర్హుల ఎంపిక, మంజూరు కు పాటించాల్సిన నిబంధనలు, చనిపోయిన వారి వివరాల అప్ డేట్ గురించి క్లుప్తంగా వివరించారు. అంతకుముందు డిఆర్డిఓ మొగులప్ప జిల్లాలో 75,265 (అన్ని రకాల) పింఛన్లు ఉన్నాయని, వారికి ప్రతి నెలా 19.35 కోట్లు చెల్లించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల శిక్షణ విజయవంతం



జయశంకర్ భూపాలపల్లి జూన్ 28(ఉదయం ప్రతినిధి) జయశంకర్ భూపాలపల్లి లో రెండు రోజుల పంచాయతీ కార్యదర్శుల శిక్షణ కార్యక్రమం శనివారం విజయవంతంగా జరిగింది జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గత రెండు రోజులుగా కొనసాగిన శిక్షణా తరగతులలో జిల్లా పంచాయతీ అధికారి, ఎం వీరభద్రయ్య ముఖ్య అతిథిగా హాజరైన ఈ శిక్షణలో తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, గ్రామ సభ పాత్ర, ప్రజల భాగస్వామ్యం, సమాచార హక్కు చట్టం, పారదర్శకత, వివిధ శాఖల సమన్వయం, మహిళా మరియు శిశు-స్నేహపూర్వక గ్రామ పంచాయతీలు, మహిళా సాధికారత, బాలల హక్కులు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. మొదటి రోజు గ్రామ పంచాయతీ స్థాయిలో పారదర్శకత, సమాచార హక్కు చట్టం, గ్రామ సభ ప్రాముఖ్యత, మహిళా గ్రామ సభలు, పంచాయతీ కార్యదర్శి పాత్రపై నిపుణులు చర్చించారు. రెండవ రోజు పంచాయతీ కార్యదర్శి ఎన్నికైన ప్రజాప్రతినిధులకు సమాచార భాగస్వామిగా ఎలా ఉండగలరు, ఉత్తమ విధానాలు, బాలల హక్కులు, సవాళ్లు వాటి పరిష్కారాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన 35 మంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వీరభద్రయ్య, రిటైర్డ్ ఎంపీడీఓ మోహన కృష్ణ, ప్రాంతీయ శిక్షణ కేంద్రం హన్మకొండ ప్రతినిధి రవి పాల్గొని సర్టిఫికెట్లు అందజేశారు. ఈ శిక్షణను విజయవంతంగా నిర్వహించినందుకు డాక్టర్ ఎం.సి.ఆర్. మానవ వనరుల అభివృద్ధి సంస్థను జిల్లా యంత్రాంగం అభినందించింది

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

## వరంగల్ జిల్లా మెజిస్ట్రేట్ హారిక



రాయపర్తి జూన్ 28 (ఉదయం ప్రతినిధి): మండల కేంద్రంలో రాయపర్తి రైతు వేదిక నందు రైతులకు విత్తన డీలర్ లకు అవగాహనా కార్యక్రమంలో రైతులు మన ప్రాంతానికి అనువైన విత్తనాలను ఎంచుకోవాలని సీడ్స్ , ఫర్టిలైజర్ షాపులలో నాణ్యత లేని, కల్తీ విత్తనాలు అమ్మినచో సంబంధిత డీలర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ జిల్లా మెజిస్ట్రేట్ హారిక పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతులకు విత్తన ఎంపిక, కొనుగోలులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వరి కంటే ముందు పచ్చి రొట్టె పైరు తప్పనిసరిగా వేసుకోవాలి. రకాల ఎంపిక కన్నా కూడా పంటల యాజమాన్యం చాలా ముఖ్యం. రైతులు పంట మార్పిడి దిశగా ఆలోచించాలి. నాణ్యమైన విత్తనాలను రైతులు ఎన్నుకోవాలి. లూసుగా ఉన్న మరియు తెల్ల గుడ్డ సంచులలో ఉన్న విత్తనాలను ఎట్టి పరిస్థితులలో కొనుగోలు చేయరాదు. తప్పనిసరిగా సీల్డ్ ప్యాకెట్లలో ఉన్న విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలి. రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలి. అలాగే రసీదులో పూర్తి వివరాలు ఉండాలి. విత్తిన ప్యాకెట్ మరియు బిల్లును వంటకాలం పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలి. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధికృత డీలర్ వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలి. రాత్రి వేళలో అమ్మిన వారి వద్ద విత్తనాలు కొనుగోలు చేయవద్దు. వ్యవసాయ శాఖకు తెలిపినచో చట్టరీత్యా చర్యలు తీసుకోబడును. ప్యాకెట్ పై ఉన్న రేటు కంటే అధిక రేటుకు ఎవరైనా అమ్మినచో వెంటనే సంబంధిత వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేయాలి. విత్తన కవర్ పై పై ఉండవలసినవి- విత్తనం పేరు, రకం ఎక్స్పైరీ డేట్, ప్లాట్ నెంబర్, %+జూాజ% నెంబర్ ఉండాలని సూచనలు చెయ్యడం జరిగింది. ప్రస్తుత వాన కాలం సీజన్ ప్రారంభంతో రైతులకు అన్ని రకాల విత్తనాలు అందుబాటులో ఉండేలా డీలర్స్ కు సూచించడం జరిగింది. ఏ ఒక్క రకాన్ని కూడా కృత్రిమ కొరత లేకుండా చూడాలి, డీలర్స్ అందరు కూడా వారి యొక్క లైసెన్సులు మరియు విత్తనాల యొక్క గడువు తేదీలు అయిపోయిన వాటిని అమ్మకూడదు, అలాగే ఎవరూ కూడా నకిలీ విత్తనాలు అమ్మకుండా రైతులకు అధిక దిగుబడులను ఇచ్చే మేలైన రకాలను ఇవ్వాలి . రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని విధాల సహకరించాలని సూచించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి తహసిల్దార్ ఎం శ్రీనివాస్ , సిఐ కొమ్మూరు శ్రీనివాస్, ఏవో గుమ్మడి వీరభద్రం, ఎస్సై ఎం రాజేందర్, మండలంలోని విత్తన డీలర్లు, రైతులు వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జూరాలపై మరో కొత్త నిర్మాణం..
# మంత్రి ఉత్తమ్ కీలక ప్రకటన



(గద్వాల జూన్ 28 ఉదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు వద్ద అదనంగా మరో బ్రిడ్జి నిర్మిస్తాము అని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. జూరాల ప్రాజెక్టుకు సంబంధించి పలు గేట్ల మరమ్మతులు జరగకపోవడం, అవి పని చేయకపోవడంతో ప్రమాదంలో జూరాల అని పెద్ద ఎత్తున మీడియాలో కథనాలు రావడం, ప్రతిపక్ష పార్టీ మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు ప్రభుత్వ తీరుపై విమర్శలు చేయడంతో.. రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీహరి శనివారం ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పలు ప్రాజెక్టులను సందర్శించారు. ముందుగా గద్వాలకు చేరుకున్న మంత్రులు ర్యాలంపాడు రిజర్వాయర్ సామర్థ్యాన్ని నాలుగు టీఎంసీలకు పెంచేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. జూరాల ప్రాజెక్టు మీదుగా పెద్ద ఎత్తున వాహనాల రాకపోకలు జరుగుతున్న కారణంగా బ్రిడ్జికి ముప్పు వాటిలో ప్రమాదం ఉంది. ఆ ప్రమాదం జరగకుండా ఉండేందుకు వీలుగా అదనంగా ఒక బ్రిడ్జి నిర్మించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో చర్యలు చేపడతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇందుకోసం రూ. 100 కోట్లు మంజూరు చేస్తున్నట్లు మంత్రి జూరాల సందర్శన సందర్భంగా ప్రకటించారు. ఈ బ్రిడ్జి నిర్మాణం జరిగితే వాహనాల రాకపోకలన్ని ఆ బ్రిడ్జి మీద గా జరగనున్నాయి. మంత్రుల వెంట రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ చిన్నారెడ్డి, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మెగా రెడ్డి, పరిణికా రెడ్డి, విజయుడు, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, మాజీ జడ్పీ చైర్పర్సన్ సరిత తిరుపతయ్య, కలెక్టర్ సంతోష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# తండ్రికి మించిన తనయుడు....

## 11వ ఉమ్మడి రాష్ట్ర షూటింగ్ పోటీలలో ఎం క్య ఎస్ లో స్థానం పొందిన మాస్టర్ రియన్ పటన్...




అన్నపురెడ్డిపల్లి జూన్ 28: (ఉదయం ప్రతినిధి) 11 వ తెలంగాణ స్టేట్ షూటింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో అరుదైన ఘనతను మాస్టర్ రియన్ పటాన్ సాధించాడు. మండల పరిధిలో గల గుంపెన పంచాయితీ, గుంపెన కొత్తూరు గ్రామానికి చెందిన రియల్ పటాన్ తండ్రి రహీం పటాన్ కు రైఫిల్ షూటింగ్ అంటే ఎంతో ఇష్టం, రహీం పటాన్ షూటింగ్లో ఎన్నో పథకాలు సాధించిన తన కుమారుడికి కూడా షూటర్ చేయాలనే ఉద్దేశంతో రైఫిల్ షూటింగ్ నేర్పించారు. తండ్రి దగ్గర నేర్చుకున్న విద్యతో తండ్రికి మించిన తనయుడు గా నిరూపించాడు. తన కుమారుడు రైఫిల్ షూటింగ్ ను గమనించిన తండ్రి ప్రోత్సహిస్తూ 2025 స్టేట్ లెవెల్ ఛాంపియన్ షిప్ లో పాల్గొనేందుకు ఈ నెల 21 నుంచి ప్రారంభమైన ఛాంపియన్ షిప్ లో 11వ తెలంగాణ స్టేట్ పాల్గొని ఇన్ స్మాల్ బోర్ అండ్ షార్ట్ గన్ ఈవెంట్ లో అఫ్సిరిన్ షూటర్ 50 మీటర్లల్లో రైఫిల్ ప్రోన్ జూనియర్ విభాగంలో క్వాలిఫై స్కోర్స్ సాధించి కేరళలో జరగబోయే నేషనల్ సౌత్ జోన్, ఆల్ ఇండియా మౌలానార్కులో స్థానం సంపాదించారు. ఈ ఘనత సాధించినందుకు తెలంగాణ రైఫిల్ అసోసియేషన్ జనరల్ కార్యదర్శి కిరణ్, ఆంధ్రప్రదేశ్ రైఫిల్ అసోసియేషన్ జాయింట్ కార్యదర్శి రాజ్ కుమార్, అసోసియేషన్ మెంబర్స్ శ్రావణ్ వంశీ సబ్ కోచ్ సందీప్ హమీద్ రహీమ్ పఠాన్ మాస్టర్ రియల్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు...



# జూలై 9 న దేశవ్యాప్త సమ్మె
# ను జయప్రదం చేయాలి


## సింగరేణి కార్మిక సంఘాల నాయకులు..



భద్రాద్రి కొత్తగూడెం జులై 28 (ఉదయం ప్రతినిధి)స్థానిక సత్తుపల్లి పట్టణం జే.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ప్రాంగణంలో ఏఐటీయూసీ , ఐఎన్టియుసి , సిఐటియు , టీబీజీకేఎస్ , ఐఎఫ్టియు యూనియన్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సింగరేణిలో ఉన్న కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ దేశంలో అధికార బిజేపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు జూలై 9 న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు పిలుపు నిచ్చాయని , దేశ వ్యాప్త సమ్మెను సింగరేణిలో కూడా జయప్రదం చేయాలని , సింగరేణి సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని ప్రతి ఒక్కరు జూలై 9 న దేశవ్యాప్త సమ్మెకు మద్దతు తెలుపుతూ సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో స్వాతంత్ర్యం రాక ముందు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చడాన్ని దేశంలో ఉన్న అన్ని కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తున్నాయని , నాలుగు లేబర్ కోడ్ లను సింగరేణి లో అమలు చేస్తే కార్మిక వర్గం అనుభవిస్తున్న అనేక హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని , కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మరియు సింగరేణి లో సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ముఖ్యంగా నూతన బొగ్గు గనులు ఏర్పాటు , సొంత ఇంటి పథకం , మారుపేరుల సమస్య , పెర్క్స్ పై ఆదాయపన్ను , కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం చెల్లింపు , ప్రతి కార్మికునికి కనీస పెన్షన్ 9 వేలు మరియు ఇతర పలు సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్మిక సమస్యల పరిష్కారానికి కార్మికులందరు సమ్మె విజయవంతం చేసి సింగరేణి కార్మికుల సత్తా కేంద్ర ప్రభుత్వానికి చూపాలని కార్మిక సంఘం నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సీతారామయ్య , సుధాకర్ , ఐఎన్టీయూసీ త్యాగరాజన్ , ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్ , సి.ఐ.టి.యు తుమ్మల రాజిరెడ్డి , విజయ గిరి శ్రీనివాస్ , టీబీజీకేఎస్ కాపు కృష్ణ , మాదాసు ఈశ్వర్ , బ్రాంచ్ నాయకులు , అన్ని గనుల ఫిట్ కార్యదర్శిలు , ముఖ్య నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# రైతు పంట అమ్ముకునే హక్కును
# కేంద్ర ప్రభుత్వం కాల రాస్తుంది

## : మడుపల్లి గోపాలరావు సిపిఎం మదిర డివిజన్ కార్యదర్శి




మధిర జూన్ 28 (ఉదయం ప్రతినిధి) దేశంలో మార్కెట్లను ప్రైవేటుకర పరచి పత్తి కొనుగోళ్ల నుండి ప్రభుత్వం తప్పుకునేందుకు ప్రయత్నం చేస్తుందని రైతు పంట అమ్ముకునే హక్కును కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని రైతు వ్యతిరేక నల్ల చట్టాలను కార్పొరేట్ల కోసం మరో రూపంలో అమలులోకి తెచ్చేందుకు మోడీ ప్రభుత్వం సిద్ధమైందని సిపిఎం పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాల్ రావు విమర్శించారు. ఎర్రుపాలెం రామిశెట్టి పుల్లయ్య భవనము నందు రెండవ రోజు సిపిఎం పార్టీ మండల శిక్షణ తరగతులు శనివారం నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులకు ప్రిన్సిపాల్ గా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర రావు వ్యవహరించారు. ఉదయం పార్టీ నిర్మాణం పని పద్ధతులు అనే క్లాసును గోపాలరావు బోధించగా మతం మతోన్మాదం అనే అంశాన్ని పార్టీ జిల్లా కమిటి సభ్యులు, డిఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా కేంద్ర ప్రభుత్వం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ ద్వారా పత్తిని కొనుగోలు చేస్తున్న విధానానికి స్వస్తి పలికి తన గుత్తేదారులకు పంచి పెట్టేందుకు కొనుగోల నుండి తప్పు కొనేందుకు ప్రయత్నం చేస్తుందనివిమర్శించారు. మతాన్ని తెరపైకి తెచ్చి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం దేశ సంపదను బడా పెట్టుబడిదారులకు దోచి పెట్టేందుకు అన్ని రకాల సహాయం చేస్తుందని విమర్శించారు. బిజెపిని ఓడించటమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు తీర్పు ప్రకటించిన నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య మాట్లాడుతూ భవిష్యత్ కర్తవ్యాలు గురించి బోధిస్తూ స్థానిక సమస్యల పై పోరాటాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గామాసు జోగయ్య, దూదిగం బసవయ్య,సగుర్తి సంజీవరావు,గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు, నల్లమోతు హనుమంతరావు,షేక్ లాలా, జార్జి టెన్నిషన్, షేక్ నాగుల్ మీరా, నాగులవంచవెంకట్రామయ్య,చిత్తారు కిషోర్,గవరరాజు రాములు,కూడెల్లి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్
# బిల్ క్లార్క్ ఏసీబీకి అడ్డంగా దొరికారు



పెద్దపల్లి జిల్లా: జూన్, 28 (ఉదయం) ప్రతినిధి: సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వినోద్, బిల్ క్లర్క్ విజయ్‌లు రూ.5,000 లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. బాధితుడు ఆర్నకొండ ప్రసాద్ ఇంటి నెంబర్ మంజూరు కోసం గత సంవత్సరం నుండి రెవెన్యూ శాఖ అధికారుల చుట్టూ తిరుగుతున్నాడు. కానీ వారు రూ.10,000 లంచం డిమాండ్ చేసినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో బాధితుడు ఏసీబీకి ఫిర్యాదు చేయడంతో, వారు ఉచ్చు పన్ని ఈ రోజు అధికారులను పట్టుకున్నారు. లంచం తీసుకుంటున్న క్షణంలో అధికారులను అదుపులోకి తీసుకోవడంతో కార్యాలయంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఇటీవల రెవెన్యూ శాఖపై అవినీతి ఆరోపణలు పెరిగిన నేపథ్యంలో ఈ ఘటన మరింత దృష్టిని ఆకర్షిస్తోంది. పూర్తి వివరాలు త్వరలో వెల్లడయ్యే అవకాశం ఉంది.

## ఎఫ్. ఆర్. ఎస్. యాప్ నిర్వహణపై సూరారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడికి అభినందనలు



జయశంకర్ భూపాలపల్లి జూన్ 28(వృదయం ప్రతినిధి) ఎఫ్ ఆర్ ఎస్ అటెండెన్స్ యాప్ అత్యధికంగా నమోదు చేసిన సూరారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడిని జిల్లా అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్ అభినందించారు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులతోపాటు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ అధ్యక్షతన శనివారం ఐడిఓసి కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్ హాజరై బడిబాట కార్యక్రమంలో నమోదైన విద్యార్థుల సంఖ్య, కావలసిన అదనపు తరగతి గదుల వివరాలు, విద్యార్థులందరికీ అందించినటువంటి ఉచిత పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు, వర్క్ పుస్తకాలు యూనిఫామ్స్, ఎఫ్ ఆర్ ఎస్ అటెండెన్స్ యాప్, పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరూ పైతరగతులలో చేరినారా, లేదా, ఇతర అంశాలపై సమీక్షా సమావేశంలో అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై చర్చించారు. ఎఫ్ ఆర్ ఎస్ అటెండెన్స్ యాప్ అత్యధికంగా నమోదు చేసిన సూరారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులను అభినందించారు. అదేవిధంగా మిగతా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అందరూ ఎక్కువ శాతం ఎఫ్ ఆర్ ఎస్ యాప్ నందు విద్యార్థుల హాజరు నమోదు అగునట్లుగా చూడవలసిందిగా సూచించారు. ప్రతిరోజు విధిగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారులు వారి వారి పరిధిలోని పాఠశాలలో ప్రార్థన సమయానికి హాజరై పర్యవేక్షించ వలసిందిగా సూచించారు.

## మాజీ ప్రధాని పి.వీ నరసింహా రావు జయంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులు అర్పించిన.

### -మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు.



పర్వతగిరి జూన్ 28 ( వృదయం ప్రతినిధి ) : హనుమకొండ జిల్లా రాంనగర్ లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇంటి వద్ద మాజీ ప్రధాని పివి నరసింహారావు జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ. తెలంగాణ ముద్దుబిడ్డ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు భారతదేశం క్లిష్ట పరిస్థితిలో ఉన్న సందర్భంలో ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టి సరళీకృత విధానాలతో ఆర్థిక వ్యవస్థను గట్టెక్కించి దేశాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన దార్శనికుడు తెలంగాణ ముద్దుబిడ్డ మాజీ ప్రధాని పి.వీ. నరసింహ రావు అని కొనియాడారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనులలో వేగం పెంచాలి

### -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జూన్ 28(వృదయం ప్రతినిధి) చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనులలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు శనివారం ఐడిఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో చిన్న కాళేశ్వరం పనులు ప్రగతిపై ఇరిగేషన్ , ఫారెస్ట్, రెవెన్యూ శాఖల అధికారులతో పాటు మెగా కంపెనీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపట్టిన చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనులలో వేగం పెంచాలని తెలిపారు. ఆధునీకరణలో ఉన్న చెరువుల, కాలువల పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పంపు హౌస్ పనులను సైతం వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. భూ సేకరణ సమస్యలు ఉన్న గ్రామాల్లో లో గ్రామ సభలు నిర్వహించి గ్రామస్థులతో తీర్మానం చేయించాలని, భూసేకరణ పూర్తి అయిన గ్రామాలలో పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. సోమవారం నుండి ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు గ్రామాలలో క్షేత్ర స్థాయిలో పర్యటించి పనులలో పురోగతిని పరిశీలించి నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఎఫ్ఓ నవీన్ రెడ్డి, ఇరిగేషన్ ఈ.ఈ సూర్య ప్రకాష్, మెగా కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లి వదిలేసి చదువు మానేసిన బాలికకు చేయూత



జయశంకర్ భూపాలపల్లి జూన్ 28(వృదయం ప్రతినిధి) తల్లి వదిలేసి చదువు మానేసిన బాలికకు చేయూతనిస్తూ అండగా జయశంకర్ ఫౌండేషన్ వస్తుందని ఫౌండేషన్ చైర్మన్ మారుతి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు భూపాలపల్లి మండలం గూడాడుపల్లి గ్రామానికి చెందిన దాసరపు శ్రీజ (14) చిన్నతనంలోనే శ్రీజ ను తన తల్లి వదిలేసి వెళ్ళిపోయిందని అప్పటినుండి వాళ్ళ నాన్న మానసికంగా కృంగిపోయి తాగుడుకు బానిస అయ్యాడని అప్పటినుండి శ్రీజను పట్టించుకునే వాళ్ళు ఎవరు లేకపోవడంతో పాఠశాలకు వెళ్లడం మానేసి వేరే ఊరిలో ఒకరి ఇంట్లో పనిమనిషిగా పనిచేస్తూ ఉండిపోయిందని తెలిపారు శ్రీజ పరిస్థితిని చూసి గూడాడుపల్లికి చెందిన చంద్రగిరి శ్రీకాంత్ అనే యువకుడు ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ వారికి విషయం చెప్పడంతో వెంటనే జయశంకర్ ఫౌండేషన్ ఆ బాలిక దగ్గరికి వెళ్లి పరిస్థితి తెలుసుకొని వెంటనే ఆ చిన్నారికి బట్టలు, బుక్స్ పెన్నులు, మిగతా సామాగ్రి కొనిచ్చి, చిట్యాల కస్తూర్బా హాస్టల్ లో జాయిన్ చేయించడం జరిగిందని వెల్లడించారు అలాగే శ్రీజ పూర్తి బాధ్యతలు జయశంకర్ పొండేషన్ భరిస్తుందని పై చదువులకు కూడా సహాయక సహకారాలు అందిస్తూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు

## పర్వతగిరి మండల కేంద్రండాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు ఎమ్మార్పీఎస్ జెండా గద్దె ముగ్గు పోసిన.

### -ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బర్ల యాకయ్య.



పర్వతగిరి జూన్ 28 ( వృదయం ప్రతినిధి ): వర్ధన్నపేట నియోజకవర్గం వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బర్ల యాకయ్య మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ జెండా నిర్మాణ గద్దె కోసం ముగ్గు పోయాగా దీనికి ముఖ్య అతిథులు ఎంఆర్పిఎస్ ఎంఎస్పి పర్వతగిరి మండల ఇంచార్జ్ గోలి సుధాకర్ మాదిగ హాజరై మాట్లాడుతూ జూలై 7న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ప్రతి గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ గద్దెలు నిర్మించి జెండాలు ఎగరవేయాలని అదేవిధంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలని పిలుపిచ్చారు. కార్యక్రమంలో మాసాని గోపాల్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి బొట్ల కనకరాజు మాదిగ , బొట్ల వెంకన్న మాదిగ, బొట్ల మధుమాదిగ, కొడారి రాజు మాదిగ, బర్ల రాజశేఖర్ మాదిగ, ప్రసాద్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్స్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు విద్యార్థిని ఎంపిక



జయశంకర్ భూపాలపల్లి జూన్ 28(వృదయం ప్రతినిధి) స్పోర్ట్స్ స్కూల్స్ ప్రవేశం కోసం మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రాథమిక పాఠశాల కు చెందిన విద్యార్థిని రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొనేందుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెంటి శ్యామ్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు, ఇటీవల జిల్లా కేంద్రంలో జరిగిన స్పోర్ట్స్ పోటీల్లో పాల్గొని జిల్లాలో రెండవ స్థానంలో లో నిలిచిన కాళేశ్వరంకి చెందిన విద్యార్థిని కోల శాన్వి ఎంపికైనట్లు తెలిపారు జులై 1వతేది నుండి హైదరాబాద్ హకింపేట్ లో స్పోర్ట్స్ స్కూల్స్ పోటీల్లో పాల్గొంటారని వెల్లడించారు మారుమూల గ్రామానికి చెందిన బాలిక రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ పోటీల్లో పాల్గొనేందుకు ఎంపిక కావడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు అభినందించారు. స్పోర్ట్స్ స్కూల్లో అడ్మిషన్ దొరకాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## పేకాట ఆడుతున్న ముగ్గురు అరెస్టు



జన్నారం, జూన్ 28(వృదయం విలేకరి) పేకాట ఆడుతున్న ముగ్గురిని అరెస్టు చేశామని జన్నారం ఎస్సై జి.అనూష పేర్కొన్నారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం. జన్నారం మండలంలోని చింతగూడ గ్రామ శివారులో శుక్రవారం రోజున సాయంత్రం కొంతమంది వ్యక్తులు డబ్బులు పెట్టి పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు ఎస్ఐ పోలీస్ సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకొని ముగ్గురు వ్యక్తులను పట్టుకోగా నలుగురు వ్యక్తులు పారిపోయారని తెలిపారు. పట్టుకున్న వారి వద్ద నుండి 10,600/- రూపాయలు,52 పేక ముక్కలు ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పేకాట ఆడడం చట్టరీత్యా నేరమని అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రజాస్వామ్య విలువలపై బిజెపి అవగాహన సదస్సు.



కుత్బుల్లాపూర్, జూన్ 28,(వృదయం ప్రతినిధి),1975లో భారతదేశంలో విధించబడిన ఎమర్జెన్సీకి 50 సంవత్సరాలు పూర్తియైన సందర్భంగా మేడ్చల్ అర్బన్ జిల్లా ఇన్చార్జ్ అధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లా రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, వసమహల్ మాజీ ఎమ్మెల్యే ప్రేమ్ సింగ్ రాథోడ్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కొల్లు మాధవి, హాజరయ్యారు ఈ కార్యక్రమ ముఖ్య అతిథిగా విచ్చేసిన చెవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎమర్జెన్సీ కాలంలో ప్రజాస్వామ్యానికి ఎదురైన సవాళ్లను గుర్తు చేశారు. ఎమర్జెన్సీ భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఒక గాఢమైన అధ్యాయమని ఆ కాలం మనకు తెలిపిన ప్రధాన బోధ రాజ్యాంగాన్ని మౌలిక హక్కులను కాపాడే బాధ్యత ప్రతి పౌరునిపైన ఉందని, ప్రజాస్వామ్య వ్యవస్థలపై గౌరవం ఉండాలని, కాలానికి అనుగుణంగా పటిష్టంగా ఉండాలంటే ప్రజలలో చైతన్యం అవసరం అని ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ పరిరక్షణ ఎమర్జెన్సీ కాలంలో దేశం ఎదుర్కొన్న తీవ్ర పరిణామాలను, ప్రజాస్వామ్య వ్యవస్థపై జరిగిన దాడిని, స్వేచ్ఛలపై విధించిన ఆంక్షలను సవివరంగా వివరిస్తూ ఎమర్జెన్సీ భారత ప్రజాస్వామ్యంపై జరిగిన మూకుమ్మడి దాడి అని, యువత ఈ చరిత్రను తెలుసుకొని ప్రజాస్వామ్య పరిరక్షణలో తమ పాత్రను సమర్థవంతంగా పోషించాలని, రాజ్యాంగాన్ని తుంచి లక్షలాది మంది నిర్దోషులను జైళ్లకు నెట్టిన దుర్మార్గ పాలనను భవిష్యత్ తరాల కోసం గుర్తు చేసుకోవాలని, మీడియాపై ఆంక్షలు, ప్రతిపక్షాలపై అక్రమ అరెస్టులు, ప్రజల హక్కుల కాలరాసే చర్యలు జరిగాయని అలాంటి చీకటి రోజులు మళ్లీ రాకూడదనే హెచ్చరికే ఈ సభ ఉద్దేశం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు శిల్పా రెడ్డి, మేడ్చల్ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శిలు విగ్నేష్ చారి, వర్ధన్ రెడ్డి, కూకట్పల్లి ఇంచార్జ్ మాధవరం కాంతారావు, శివరాత్రి దామోదర్, నందనం దివాకర్, రాష్ట్ర, జిల్లా నాయకులు, స్థానిక బిజెపి అధ్యక్షులు ప్రసాదరాజు, నరేంద్ర చౌదరి, బిక్షపతి యాదవ్, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అంత్వార్ లో విద్యార్థులకు నోటుబుక్కుల పంపిణీ



నారాయణపేట టౌన్ జూన్ 28(వృయం ప్రతినిధి) నారాయణపేట మండలం అంత్వర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శనివారం నోటుబుక్కులు పెన్సిల్ లను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన అంకిల్లా సాయి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్సిళ్లు, పెన్నులతో పాటు తదితర వస్తువులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజేష్, కేశవ్, గ్రామ యువకులు ప్రకాష్ గౌడ్,బాబుగౌడ్ ,శివ గౌడ్ ,ఆనంద్ గౌడ్ ,వెంకటయ్య, తుఫాన్ అంజి తదితరులు పాల్గొన్నారు.

## చేరాలు కుమార్తె పుష్పలంకరణ లో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి



రాయపర్తి జూన్ 28 (వృదయం ప్రతినిధి ):మండల కేంద్రం అంబేద్కర్ కాలనీ లో ఎమ్మార్పీఎస్ ఐతరాజు సోదరుడు ఐత చేరాలు కూతురు ఎమస్తా పుష్పలంకరణ కార్యక్రమం లో పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు , సార్ ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని చిన్నారి ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్,చందు రామ్, పార్టీ నాయకులు చిన్నల ఉప్పలయ్య, గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, గబ్బేట యాకయ్య, ఎల్లస్వామి, సాయి గౌడ్, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, రవి, ఉబ్బని కిషోర్, జంపి, పిరని రాజు, గారే నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్ షిప్ లు రాక విద్యార్థుల ఇబ్బందులు




అలంపూర్ జూన్ 28 (వృదయం ప్రతినిధి) విద్యార్థులకు స్కాలర్ షిప్ లు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అయిజ మండల బిజెపి అధ్యక్షుడు గోపాల కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విద్యను విస్మరించిందని తెలిపారు. రాష్ట్రంలో అబద్దాలు చెప్పుకుంటూ విద్యార్థులకు అప్పుడు ఇప్పుడు అని స్కాలర్షిప్లు మంజూరు చేయకుండా కాలయాపన చేస్తూ విద్యార్థులకు శాపంగా మారిన కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాల నుండి ఎలాంటి స్కాలర్షిప్ లు కానీ ఫీజు రియంబర్స్మెంట్ కానీ విడుదల చేయలేదు. విద్యార్థులకు పదవ తరగతి పూర్తి అయి మూడు మాసాలు కావస్తున్న పై చదువులకు ఇంటర్మీడియట్ కళాశాలలో చేరాలంటే వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఎందుకనగా వారికి స్కాలర్షిప్లు రాక ఇంటర్మీడియట్లో చేరడం లేదు. తల్లిదండ్రులు ఫీజులు భరించలేకపోతున్నారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ అయిపోయి ఉన్నతమైన పై చదువులకు డిగ్రీలకు కూడా విద్యార్థిని విద్యార్థినిలు చేరడం లేదు. ఈ విధంగా ఉంటే రాష్ట్రంలో విద్యావ్యవస్థ పూర్తిగా దెబ్బ తినే అవకాశం ఉన్నది. కళాశాలలో విద్యార్థులు చేరకపోయినట్లయితే బాల్య వివాహాలు కూడా చేసే అవకాశం ఉన్నది. కాబట్టి ఈ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి కూడా నియమించలేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. కాబట్టి పై సమస్యలన్నిటిని వెంటనే పరిష్కరించాలి. లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజ పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, వెంకటాపురం మహేష్, రాజు నరేష్, ఫరీద్, వెంకటేష్, బిజెపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ప్లాస్టిక్ నిషేధంపై విద్యార్థినులకు అవగాహన



లక్షెట్టిపేట, జూన్ 28 (వృదయం ప్రతినిధి): పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో శనివారం ప్లాస్టిక్ ఫ్రీ స్కూల్ అనే అంశంపై విద్యార్థినులకు ప్లాస్టిక్ పడకాన్ని నిషేధంపై గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ రమా కళ్యాణి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ....నిషేధిత ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయడం అందరి బాధ్యత అన్నారు. వర్షం పడినప్పుడు ఆ నీరు భూమిలోకి ఇంకకుండా ప్లాస్టిక్ అడ్డుపడుతోందన్నారు. దీని వాడకాన్ని తగ్గించి భావితరాలకు అందమైన ప్రకృతిని బహుమతిగా ఇవ్వాలని తెలిపారు. అనంతరం విద్యార్థినులు ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలను, పర్యావరణం పై దాని ప్రభావం ప్రత్యామ్నాయాల గురించి ప్రదర్శనతో చక్కగా వివరించారు. అంతకుముందు విద్యార్థినులు గురుకుల కళాశాల నుంచి ఆంధ్ర బోర్ వరకు ప్లాస్టిక్ నిషేధం పై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వి. గీతాంజలి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ కె. శిరీష అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలను రైతులకు సరఫరా చేయాలి.

-ఈపాస్ మెషిన్లలోనే డీలర్లు అమ్మకాలు నిర్వహించాలి.
-ఎరువులను పురుగుమందులను రైతులకు సరసమైన ధరలకే అమ్మకాలు నిర్వహించాలి.
-డీలర్లు రైతులకు అధిక ధరలకు అమ్మకాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.
-ప్రతి డీలర్ షాపు వద్ద రేట్ల పట్టికలు ఏర్పాటు చేయాలి.
తాహసిల్దార్ నంగునూరి రమేష్.





ఖానాపురం జూన్ 28 (వృదయం ప్రతినిధి): విత్తనాల ఎరువుల డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలను ఎరువులను పురుగుమందులను రైతులకు అమ్మకాలు చేయాలని తహసిల్దార్ నంగునూరి రమేష్ మండల డీలర్లకు తెలిపారు. మండల కేంద్రంలోని రైతువేదిక కార్యాలయంలో ఎరువుల విత్తన పురుగుమందుల డీలర్లతో వ్యవసాయశాఖ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసిల్దార్ పాల్గొని మాట్లాడుతూ మండలంలోని 20 గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న ఎరువుల విత్తన షాపులలోని డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలని అలాగే సర్వమైన ధరలకే రైతులకు అందించాలని తెలుపుతూ ఎక్స్పైడ్ అయిన పురుగుమందులను రైతులకు అంటగట్టొద్దని తెలుపుతూ ఎక్స్పైడ్ అయిన పురుగుమందును రైతులకు డీలర్లు అమ్మినట్లు అయితే వెంటనే అట్టి డీలర్పై షాప్ పై చట్టపరమైన చర్యలు తీసుకొనబడిన తెలుపుతూ ఇకనుంచి డీలర్లు రైతులకు ఈపాస్ మెషిన్లలోనే అమ్మకాలు నిర్వహించాలని తెలిపారు. అలాగే ప్రతి డీలర్ షాపు వద్ద ధరల పట్టిక ఉండాలని తెలుపుతూ ప్రతి రైతుకు తప్పనిసరిగా బిల్లు రిసిప్ట్ ఇవ్వాలని డీలర్లకు తాహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి భోగ శ్రీనివాస్, డీలర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కు టమి పాలన ను విమర్శించే అర్హత నీకు లేదు జగన్

**-మంత్రి వాసంశెట్టి సుభాష్**



డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా జూన్28(వుదయం ప్రతినిధి) బోడపాటి వరప్రసాద్ కూటమి ప్రభుత్వ పాలనను విమర్శించే నైతికత, స్థాయి వైసీపీకు లేదని, గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పినా వైసిపి వాళ్లు మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ, ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మండిపడ్డారు. శనివారం రామచంద్రపురంలో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలన, అభివృద్ధి, సంక్షేమం చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు మదన పడుతూ వారి ఉనికిని కాపాడుకునేందుకు చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టోను గుర్తు చేస్తూ (రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో) పేరుతో వైసీపీ నాయకులు లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఏడాది పాలనలోనే 90 శాతం ఎన్నికల హామీలు, ఎన్నికల్లో ఇవ్వని హామీలు సైతం, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం.. వైసీపీ నాయకులకు కనిపించుట లేదా.. అని ప్రశ్నించారు. మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగ నియామకాలు, పింఛన్లు పెంపు, మహిళలకు దీపం పథకం, మహిళల గౌరవం పెంచేలా తల్లికి వందనం అమలు చేశాం. ఆగస్టు 15 నుంచి మహిళల ఉచిత బస్సు ప్రయాణం,త్వరలో అన్నదాత సుఖీభవ, పథకాలన్నీ అమలు చేస్తాం. దేశంలో అత్యధికంగా పింఛన్లు ఇస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉండటం కూటమి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకునే మా నాయకుడు సీఎం చంద్రబాబు అన్నారు. ఎన్నికల హామీల్లో లేని ఎంఎస్ ఎంఈ లు ద్వారా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటుచేసి నిరుద్యోగులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతున్నాం. ఉద్యోగం కోసం కాకుండా పదిమందికి ఉపాధి కల్పించే రీతిగా అవకాశాలు కల్పిస్తున్నారు. అలాగే పేదవారి ఆకలి తీర్చేందుకు పట్టణాలతో పాటు గ్రామాల్లో కూడా అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. వైసీపీ హయాంలో 134 ఎన్నికల హామీలను తుంగలో తొక్కారని ఆక్షేపించారు. నా ఎస్సీ.. నా బీసీ. నా మైనారిటీలు.. అంటూ జగన్ వారి పథకాలన్నీ ఎత్తేసారని విమర్శించారు. ఆంధ్ర ప్రజల జీవనాడి పోలవరం ప్రాజెక్టును గాలికి వదిలేశారు, రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు.. ఐదేళ్లలో ఒక నోటిఫికేషన్, జాబ్ క్యాలెండర్ ఇవ్వకుండా నిరుద్యోగుల ఉసురు తీసుకున్నారు. ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించకుండా డమ్మీ కార్పొరేషన్లు పేరుకు ఏర్పాటు చేసి రాజకీయ నిరుద్యోగులకు ఉపాధి చేస్తే అది సంక్షేమమా అంటూ నిలదీశారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు సైతం తుంగలో తొక్కారు.. ఇదేనా మీరు చేసిన పాలన అంటూ ప్రశ్నించారు. దశలవారీగా మద్య నిషేధం అంటూ ప్రాణాంతక 'జె' బ్రాండ్లు ప్రవేశపెట్టి ఎంతోమంది ఊపిరి తీశారు. రాష్ట్రాన్ని ఆర్థిక దివాలా తీయించి 10 లక్షల కోట్ల అప్పుల భారం మా ప్రభుత్వం నెత్తిన పెట్టారు. పేదల బియ్యాన్ని కూడా పక్కదారి పట్టించి బియ్యం మాఫియా ద్వారా విదేశాలకు అమ్ముకున్నారు. గంజాయి, బెట్టింగ్ కు పాల్పడి చనిపోయిన వారిని పరామర్శలు చేస్తూ, విగ్రహాలు పెడుతూ సభ్య సమాజానికి ఏం నేర్పిస్తున్నారు అంటూ దుయ్యబట్టారు. రాష్ట్రానికి అత్యధిక టాక్స్ కట్టే జాకీ,కియా,అమర్ రాజా వంటి పెద్ద పరిశ్రమలను రాష్ట్రం నుంచి వెళ్లగొట్టారు ఇదేనా మీరు చేసిన అభివృద్ధి అంటూ నిలదీశారు. పల్నాడు జిల్లా నల్లపాడులో జగన్ పర్యటనలో సింగయ్య అనే వ్యక్తి చనిపోతే ఏమీ పట్టనట్టు వెళ్ళిపోయారు. ఇదేనా మీ మానవత్వం..విలువలు లేవు. ఈ కేసు కోర్టు పరిధిలో ఉన్నందున న్యాయస్థానాలను గౌరవిస్తూ నేను కామెంట్ చెయ్యను.. కానీ విలువలు ముఖ్యం. వైసిపి పార్టీ సీను అయిపోయింది. ఇకనైనా డైవర్షన్ పాలిటిక్స్ ఆపండి. ప్రజలు క్షమించరు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి రాష్ట్రాన్ని సస్య శ్యామలం చేస్తాం. ప్రపంచంలోనే మేటి అయిన రాజధానిని అమరావతిలో నిర్మించి భావితరాలకు, ప్రజలకు అంకితం ఇస్తాం. రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టులు నిర్మాణం, నూతన పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగాన్ని రూపుమాపుతాం.. అభివృద్ధి మా ప్రధాన అజెండా.. వైసీపీ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు అంటూ మంత్రి పేర్కొన్నారు. సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గేలా పి4 బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని ఆర్థిక సమానత్వం సాధించేలా కూటమి ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ అన్నారు

# కొత్త సీసాలో పాత సారా పోసినట్టు గా నలుగురు మంత్రుల పర్యటన నవ్వుల పాలుగా వుంది

**-మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్**



హుస్నాబాద్ జూన్ 28 (వుదయం ప్రతినిధి): అవాకులు చెవాకులు, ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప ఒరగబెట్టింది ఏమీ లేదు బిఆర్ఎస్ హయాంలో తాము ప్రతిపాదనలు చేసి, మంజూరూ చేసిన పనులకు శంకుస్థాపనలు చేయడం గొప్పనా అని మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ధ్వజం ఎత్తారు. హుస్నాబాద్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గడచిన 10సంవత్సరాలలో హుస్నాబాద్ రూపు రేఖలను మార్చి 100% అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లిన బిఆర్ఎస్ పార్టీపై విమర్శలు చేయడానికి, అభివృద్ధి పనుల పేరిట హుస్నాబాద్ కు వచ్చి, ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చి, అవాకులు చవాకులు పేల్చి, ప్రజలకు ఒరగబెట్టింది ఏమీలేక, నలుగురు మంత్రులు నవ్వుల పాలయ్యారని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ధ్వజమెత్తారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సతీష్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నలుగురు మంత్రుల పర్యటన కొత్త సీసాలో పాత సారాయిని పోసినట్లు, పేలవంగా చెప్పగా సాగిందని విమర్శించారు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపాదనలు పంపిన పనులకు మంజూరు వస్తే అట్టి మంజూరైన పనులకు శిలాఫలకం పెట్టుకొని అభివృద్ధి పేరిట శంకుస్థాపనలు చేయడం కాంగ్రెస్ కపటనాటకానికి కేరాఫ్ అడ్రస్ గా చరిత్రలో నిలిచిపోతుందని ఎద్దేవ చేశారు. 2023 ఎన్నికల సమయంలో హుస్నాబాద్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీతో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ ఇచ్చిన హామీలు ఏ మాత్రం అమలు కాకపోగా అభివృద్ధి పేరిట మంత్రుల పర్యటనను పెట్టుకొని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని దుయ్యబట్టారు గౌరవెల్లి ప్రాజెక్టు నిర్వాసితులకు 30 లక్షల రూపాయలు ఇప్పిస్తానని డాంబికాలు పలికిన పొన్నం ప్రభాకర్ మంత్రి అయ్యాక సైతం ఇచ్చిన హామీ అమలు చేయకుండా కేవలం 17 పరిహారం మాత్రమే అందించి నిర్వాసితుల జీవితాలతో పరిహాసమాడాలని మండిపడ్డారు గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి కాకుండా నాడు గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు వేయించింది ఇప్పుడున్న ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ అని కేసు వేసిన సర్పంచ్ రాజిరెడ్డి అనే వ్యక్తి ఇప్పుడు ఇదే పొన్నం ప్రభాకర్ ను విమర్శిస్తూ మంత్రికి దొరకకుండా చిక్కకుండా తిరుగుతున్నాడని ఇది పొన్నం ప్రభాకర్ పని తీరని ఎద్దేవా చేశారు. కొత్తపల్లి చిగురుమామిడి హుస్నాబాద్ నాలుగు వరసల రహదారికి ఎలాంటి మంజూరు రాకపోగా మంజూరు చేయించామని గొప్పలు చెప్పి శిలాఫలకం వేసి శంకుస్థాపన చేయడం తగదన్నారు ఇది హుస్నాబాద్ ప్రజలను మసిపూసి మారేడు కాయ చేయడమేనని విమర్శించారు ప్రస్తుతం ఉన్న రహదారి టిఆర్ఎస్ పార్టీ హయాంలోని నిర్మించినామన్నారు మెడికల్ కళాశాలనే రాలేదని పీజీ కాలేజీ పెట్టడం ఎలా సాధ్యమో మంత్రి పొన్నం ప్రభాకర్ కి తెలియాలని దుయ్యబట్టారు ప్రస్తుతం మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసం ఉంటున్న ఎమ్మెల్యే గెస్ట్ హౌస్ తోపాటు బాలికల జూనియర్ కళాశాల భవనం మాతా శిశు 100 పడకల ఆసుపత్రి గౌరవెల్లి ప్రాజెక్టు 95% వరకు పనులు పూర్తి చేశామని పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణం ఎస్సీ ఎస్టీ గురుకులాలకు పక్కా భవనాలు నిర్మించామని బీసీ మైనార్టీ గురుకులాలను హుస్నాబాద్ కు తీసుకొచ్చామని చెప్పారు ఇవన్నీ బి ఆర్ ఎస్ పార్టీ హయాంలో ముఖ్యమంత్రి ఆనాడు కెసిఆర్ మంజూరు చేసినవి కాదా తాను ఎమ్మెల్యేగా తీసుకొచ్చినవి కాదా అని ప్రశ్నించారు కేవలం కొత్తగా తాను మంజూరు చేయించిన మాత శిశు ఆసుపత్రిలో అదనంగా 100 పడకల మంజూరు మాత్రమే పొన్నం ప్రభాకర్ తీసుకొచ్చాడని, నేడు ఇంజనీరింగ్ తరగతుల నిర్వహణకు తాము కట్టించిన పాలిటెక్నిక్ కళాశాల భవనమే గత్యైందన్నారు. సమీకృత కార్యాలయాల మినీ కలెక్టరేట్ తోపాటు ఏసీపి కార్యాలయ భవనం ఎన్పీడీసీఎల్ డిఈ కార్యాలయ భవనం మినీ స్టేడియం నిర్మాణం, ఆర్టిఏ కార్యాలయం మహాసముద్రం గండి ప్రాజెక్టు పూడ్చివేత పనులు జాతీయ రహదారి మంజూరు చేయించడం రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయించడం షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం మార్కెట్ కమిటీలో అదనంగా గోదాముల నిర్మాణం ఇవన్నీ తన హయాంలో జరిగిన పనులు కావా అని ప్రశ్నించారు. అభివృద్ధిలో 100 సంవత్సరాలు ముందుకు తీసుకెళ్తే మాయ మాటలతో ప్రజలను మోసం చేసి ఎన్నికల్లో గెలిచి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నేడు హుస్నాబాద్ ను కబ్జాలకు దోపిడీకి కేరాఫ్ అడ్రస్ గా మార్చారని ఆరోపించారు ఇలాంటి ఇలాంటి మోసకారి కాంగ్రెస్ ను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు గడచిన పది సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీ హయాంలో అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు ఎన్ని మంజూరు తీసుకొస్తే భవనాలు పూర్తి చేస్తే ముఖ్యమంత్రి నా ఇంటికి వచ్చిన హుస్నాబాద్ కు సతీష్ కుమార్ ఏం చేయలేదు అని పొన్నం ప్రభాకర్ చెప్పడం విడ్డూరమన్నారు. అవినీతి రహితంగా గత పది సంవత్సరాలు తనహయాంలో పరిపాలన కొనసాగిందన్నారు. ఇప్పుడు పోలీసు పోస్టింగ్లకు ఇతరత్రా రెవెన్యూ పోస్టింగులకు డబ్బులు పెద్ద ఎత్తున చేతులు మారుతున్నాయని ఇలాంటి దోపిడీ హుస్నాబాద్ నియోజకవర్గంలో గడచిన పది సంవత్సరాలలో జరిగిందని ఏ ఒక్క అధికారితో నిరూపించలేరని చెప్పారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న వారి నోటికాడ బుక్కను గొంజుకొని, దొడ్డిదారిలో బీఫామ్ పొంది, అడ్డదారిలో గెలిచిన పొన్నం ప్రభాకర్, హుస్నాబాద్ ను అభివృద్ధి పథంలో తీసుకెళ్లిన నాపై విమర్శలు చేయడం సూర్యుడిపై ఉమ్మి వేసినట్లు ఉటుందని, మంత్రి పొన్నంతో పాటు కాంగ్రెస్ నాయకులు గుర్తెరుగలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు క్రియాశీలక కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపుమేరకు చలో

**-పూసుగుడెం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.**

**-బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు.**



అన్నపురెడ్డిపల్లి, జూన్ 28: ( వుదయం ప్రతినిధి) మండల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఈనెల 30వ తారీకు సోమవారం చలో పుసుగూడెం టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగ కాంతారావు ఆధ్వర్యంలో జరగబోయే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు పత్రికా ప్రకటన ద్వారా శనివారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ పాలన వ్యతిరేకిస్తూ, ములకలపల్లి మండలం పూసుగూడెం లో నిర్మించిన సీతారాం ప్రాజెక్ట్ వద్ద కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, దీనికి మండల టిఆర్ఎస్ కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాము...

# వర్ధన్నపేట నియోజకవర్గం విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించిన మాజీమంత్రి ఎర్రబెల్లి



పర్వతగిరి,జూన్ 28 ( వృదయం ప్రతినిధి ) : వరంగల్, ఉర్సు గుట్ట లోని నాని గార్డెన్ లో ఏర్పాటు చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు సమీక్షా సమావేశం ఏర్పాటుకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసర్వేలన్నీ మన వైపే పక్కా 100 ఎం.ఎల్.ఎ సీట్లు ఖాయమని,రేవంత్ రెడ్డి ఒక అబద్ధాల కొరు అని,రానున్న స్థానిక ఎన్నికల్లో మన పార్టీ విజయం దిశగా అందరు పని చేయాలని,గ్రామ గ్రామానా గులాబీ జెండా ఎగరవేయాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని,ఈ మోసపూరిత కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చుకోలేక మొత్తం ఫెయిల్ అయిందని, మనం చేసిన అభివృద్ధిని ప్రజల వద్దకి తీసుకెల్లి వారికీ నిజాలు తెలియజేసే బాధ్యత ప్రతీ ఒక్కరు తీసుకోవాలని, కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని,రైతులకు సాగునీరు అందించి వారి కుటుంబాల్లో సంతోషాన్ని నింపింది మన కేసీఆర్ అయితే,కనీసం రైతులకు సాగునీరు అందియ్యక వారి కళ్ళల్లో కన్నీటిని నిలిపింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వమని,నాట్లకి నాట్లకి మధ్యన రైతు బంధు వేసింది మన కేసిఆర్ అయితే,ఓట్లకి ఓట్లకి మధ్యన రైతు భరోసా వేసింది ఈ కపట కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యలో 2 సార్లు రైభరోసా ఎగగొట్టారని, ఈ విషయం ప్రజలకి అర్థం అయ్యేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి మెట్టుట్టు శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి , వర్ధన్నపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుళ్ల కుమారస్వామి , ఎర్రబెల్లి రాజేశ్వరరావు , తంపుల మోహన్, బండి రజని కుమార్, మాజీ జడ్పీటీసీ మార్గం బిక్షపతి , మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, కార్పొరేటర్లు ఇండ్ల నాగేశ్వర్ రావు, జోరిక రమేష్, రాధికా రెడ్డి, సొసైటీ చైర్మన్ లు మనోజ్ కుమార్, దొంతి జయపాల్ రెడ్డి , వైస్ చైర్మన్ తక్కళ్లపెల్లి చందర్ రావు, గుజ్జు గోపాల్ రావు, గుజ్జ సంపత్ రెడ్డి, ముఖ్య సీనియర్ నాయకులు పిట్టల రాజు , పొట్లపెల్లి క్రిష్ణ, ఉద్యమకారులు ఆరెపల్లి మోహన్, బుద్ధ వెంకన్న,చింతపట్ల సోమేశ్వర్ రావు , చిన్నపాక శ్రీనివాస్,ఆమడగాని రాజు యాదవ్, ఏర్పుల శ్రీనివాస్ యాదవ్, తక్కలపల్లి సంపత్ రావు , దాడి సదానందం , చింతల శ్రీనివాస్ , ధర్మోజు దేవేందర్ , మాసాని వెంకట్,డివిజన్ అధ్యక్షులు, తాజా, మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు, యూత్ సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాకాల రైతాంగము జూలై ఫస్ట్ నుంచి నార్లు పోసుకోవాలి.

**-రైతులు తక్కువ సమయంలో వచ్చే పంటలను సాగు చేసుకోవాలి.**

**-మండల వ్యవసాయ శాఖ అధికారి భోగ శ్రీనివాస్.**



ఖానాపురం జూన్ 28 (వుదయం ప్రతినిధి): ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతులు ముందస్తుగా జూలై ఫస్ట్ నుంచి నార్లు పోసుకొని తక్కువ సమయంలో వచ్చే పంటలను సాగు చేసుకుంటే వడగళ్ల వర్షాలకు రైతుల పంట పొలాలు తట్టుకునే అవకాశం ఉంటుందని మండల రైతులకు మండల వ్యవసాయ శాఖ అధికారి భోగ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా మండల రైతులను ఉద్దేశించి ఏవో మాట్లాడుతూ పాకాల సరస్సు ఆయకట్టు రైతులందరూ జూలై ఫస్ట్ నుంచి నార్లు పోసుకొని వ్యవసాయ పనులు ప్రారంభిస్తే తక్కువ సమయంలో చేతికి వచ్చే పంట పొలంను సాగు చేసుకోవాలని రైతులకు తెలుపుతూ, గత రెండు మూడు సంవత్సరాల నుంచి వడగళ్ల వర్షాలు కురవడం చేతికి అందే సమయంలో పంటలు దెబ్బ తినడం జరుగుతుందని రైతులకు తెలుపుతూ ఇలాంటి ప్రమాదాల భారీ నుంచి రైతులు ముందస్తుగానే బయటికి వచ్చే ప్రయత్నం చేయాలని తెలుపుతూ తక్కువ రోజుల్లో పండే పంటలు రైతుల ఇష్టం మేరకు వరంగల్ 32100, వరంగల్ 14, ఎంటియు 1001, ఎంటియు 1010, కే ఎన్ ఎం 118, కె ఎన్ ఎం 1638, జెజిఎల్ 18047(బతుకమ్మ), జెజిఎల్ 1798, ఆర్ఎన్ఆర్ 15048(తెలంగాణ సోన) వీటితో పాటు ఇంకా చాలా రకాలు ఉన్నాయని తెలుపుతూ, రైతులు తక్కువ రోజుల్లో అధిక దిగుబడులను వచ్చే పంటలను రైతులు ఎంచుకొని వేసుకుని సాగు చేసుకోవాలని తెలుపుతూ జూలై ఫస్ట్ నుంచి కాలువలు విడుదల చేయడం జరుగుతుందని రైతులు నార్లు పోసుకోవడానికి సిద్ధంగా ఉండాలని ఆయకట్టు రైతులకు ఏవో తెలుపుతూ, వర్షాకాలంలో ముందస్తుగా నాట్లు వేసుకుంటే యాసంగిలో కూడా రైతుల పంటలు ముందస్తుగానే చేతికి వస్తాయని తెలుపుతూ, యాసంగి సీజన్లో వచ్చే వడగల వర్షాలకు అకాల వర్షాలకు ప్రకృతి వైపరీత్యాలకు రైతులు ఇబ్బంది పడాల్సిన పని ఉండదని ఏవో ఆయకట్టు రైతులకు తెలిపారు.

# నేరాల నియంత్రణకు సమర్ధవంతంగా పనిచేయాలి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే






జయశంకర్ భూపాలపల్లి జూన్ 28(వుదయం ప్రతినిధి) పోలీసు అధికారులు, సిబ్బంది నేరాల నియంత్రణకు సమర్ధవంతంగా పనిచేయాలనీ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పోలీసు స్టేషన్లలో నేరాల నమోదు, పెండింగ్ కేసులు, వారెంట్లు, ఎస్సి,ఎస్ టీ, కేసులు, మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాలు, పోక్సో కేసులు, కోర్టు మానిటరింగ్, శిక్షల అమలుపై చర్చించి, పోలీసు అధికారులకు మార్గనిర్దేశం చేశారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీసు విధులను విజిబుల్ పోలిసింగ్ తో పాటు ప్రభావవంతంగా నిర్వర్తించాని అన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నందున పోలీసు అధికారులు, సిబ్బంది పకడ్బందిగా పని చేయాలని, గ్రామాలలో జరిగే శాంతి భద్రతల అంశాలను ముందస్తు సంచారం సేకరించి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.పోలీసుల పనితీరు ను సమీక్షించేందుకు ఏర్పాటు చేసిన ఫంక్షన్ వర్టికల్ లలో ఎవ్వరికి కేటాయించినా విధులను వారు అప్డేట్ చేస్తూ మెరుగుపరచుకోవాలని సూచించారు. సైబర్ మోసాలపై, మహిళా భద్రతపై అవగాహన కల్పించాలనీ,సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. పోలీసు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, సత్వరంగా సేవలు అందించాలని పేర్కొన్నారు. అలాగే అక్రమ రవాణా జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, నిత్యం వాహన తనిఖీలు చేయాలని పేర్కొన్నారు. అలాగే జిల్లాలో రౌడి షిటర్స్ పై నిఘా ఏర్పాటు చేయాలని, ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఏ.నరేష్ కుమార్, భూపాలపల్లి, కాటారం, వర్టికల్ డిఎస్పీలు సంపత్ రావు, సూర్యనారాయణ, నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



జయశంకర్ భూపాలపల్లి జూన్ 28(వుదయం ప్రతినిధి) విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.శనివారం టేకుమట్ల మండలంలోని కస్తూరి భా గాంధీ గురుకుల పాఠశాలలో 2.30 కోట్ల తో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులు, ప్రయోగ శాల భవనాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ , రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి తో కలిసి ప్రారంబించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ భూపాలపల్లి కలెక్టర్ గా విధులలో చేరిన సంవత్సర కాలంలో విద్యా, వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని, జిల్లాలో ప్రతి రోజు ఎక్కడో ఒక చోట మండల ప్రత్యేక అధికారులు, జిల్లా కలెక్టర్ సైతం గురుకుల పాఠశాలల్లో తనికీలు చేపడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యా, భోజనం అందిస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు అడిగిన మేరకు పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణానికి, చేతిపంపు, డయాస్ నిర్మాణానికి నిధులు విడుదల చేస్తామని తెలిపారు. జిల్లా లోని అన్ని గురుకుల పాఠశాలల ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి గురుకుల పాఠశాలలో కావలసిన అన్ని వసతులు కల్పిస్తామని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ విద్యావ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని విద్యాశాఖను తన దగ్గరే పెట్టుకొని విద్యాశాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ అధికారంలోకి వచ్చిన సంవత్సరన్నర కాలంలోనే ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో గవర్నమెంట్ పాఠశాలలో సీట్లు కోసం రికమెండ్ చేసే రోజులు రాబోతున్నాయని అన్నారు. గురుకులాల నుండి పాఠశాలలకు బస్సులు ఏర్పాటు చేసి విద్యార్థులను తరలించే రోజులు త్వరలో రాబోతున్నాయని. విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో మెరుగైన విద్యా బోధన అందించేందుకు మన నియోజకవర్గంలో ఘనపురం మండలం గాంధీ నగర్ గుట్ట వద్ద 30 కోట్ల తో ఇంటిగ్రేటెడ్ ఎద్యుకేషన్ స్కూల్ క్యాంప్లెక్స్ ను నిర్మించబోతున్నామని తెలిపారు. తన ఎస్ డి ఎఫ్ నిధుల నుండి ఇప్పటి వరకు పాఠశాలలకు 7 కోట్లు వరకు కేటాయించడం జరిగిందని ప్రభుత్వ గురుకుల పాఠశాలలులో విద్యార్థుల కు వేడి నీళ్ల కొరకు గీజర్లు దుప్పట్లు అందించామని త్వరలో గురుకులాల్లో కావలసిన బెడ్లు, ఇతర సౌకర్యాలు కల్పిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.విద్యార్థులు చక్కగా చదువుకొని తమ లక్ష్యాలను చేరుకోవాలని ప్రభుత్వ పాఠశాలలలో చదివిన విద్యార్థులు ఎందులో తక్కువ కాదని నిరూపించాలని ఎమ్మెల్యే సత్యనారాయణ రావు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి మాట్లాడారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిసిడిఓ శైలిజ, తహసీల్దార్ విజయ లక్ష్మి, ఎంపీడీవో అనిత, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఇస్నాపూర్ మార్కెట్ తైబజార్ టెండర్లను రద్దు చేయాలి

**-హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు మెట్టుశ్రీధర్**
**-సంగారెడ్డి జిల్లా, ఇస్నాపూర్ మున్సిపాలిటీ**



ఇస్నాపూర్ మున్సిపల్ మార్కెట్ కు నిర్వహించిన తైబజార్ టెండర్లను రద్దు చేసి తిరిగి వేలం నిర్వహించాలని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు మెట్టుశ్రీధర్ దప్పు అరవింద్ ఇస్నాపూర్ మున్సిపల్ కమీషనర్ శ్రీహరికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది రసీదులు ఇవ్వకుండా వ్యాపారులను భయభ్రాంతులకు గురిచేస్తూ నిర్ణయించిన రుసుము కంటే అధికమొత్తంలో టెండర్ దారులు వసూలు చేస్తున్నారని ఇది ముమ్మాటికి తెలంగాణ మున్సిపల్ చట్టం 2019 ఉల్లంఘనే అని టెండర్లను రద్దు చేసి తిరిగి నిర్వహించడమే కాకుండా గుత్తేదారు ని బ్లాక్ లిస్టులో చేర్చాలని మెట్టుశ్రీధర్ డిమాండ్ చేయడం జరిగింది భవిషత్ లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని మరియు మార్కెట్ లో సూచక బోర్డులు ఏర్పాటు చేసి నిబంధనలు ఉల్లంఘిస్తే ఫిర్యాదు చేయాల్సిన నంబర్లను పొందుపరచాలని కోరడం జరిగింది పేద మధ్యతరగతి ప్రజలు ఎక్కువ నివాసం ఉండే ఈ ప్రాంతంలో తైబజార్ అధిక వసూళ్లు చేయడం వల్ల ఈ భారం పరోక్షంగా ప్రకల పైనే పడుతుందని మెట్టుశ్రీధర్ ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

**-మాజీ సర్పంచ్ వరలక్ష్మి పంతుల నాయక్**



వెల్దండ జూన్ 28 (వు దయం ప్రతినిధి) మండల పరిధిలోని పోచమ్మ గడ్డ తండా గ్రామపంచాయతీ లో ఇల్లు లేని వారికి ప్రభుత్వం చేత మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మాజీ సర్పంచ్ వరలక్ష్మి పంతుల నాయక్ ఆధ్వర్యంలో భూమి పూజ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఇల్లు లేకుండా అవస్థలు పడుతున్న పేద గిరిజనులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం సంతోషకరమని సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ నర్సారెడ్డి, పంచాయతీ కార్యదర్శి నవనీత తోపాటు ప్రజలు పాల్గొన్నారు

# ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడు.

**-బిమంత్రి వర్యా ఒక్కసారి మా రోడ్డు వైపు చూడండి**
**-నలుగురు ఎమ్మెల్యేలు పాలించిన పట్టించుకోలేదు**
**-20 ఏళ్లు గడిచిన ఎవరికీ గుర్తు రాలేదు**




నారాయణపేట జూన్28(వుదయం ప్రతినిధి) మక్తల్ ఎమ్మెల్యేగా రాష్ట్ర మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టారు కనీసం మంత్రిగా అయినా మా రోడ్డు వైపు చూడండి అంటూ ఆ గ్రామ ప్రజలు రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరిని కోరుతున్నారు. 2005 నుండి నలుగురు ఎమ్మెల్యేలు మారిన నేటికీ ఆ రోడ్డును వెయ్యాలనే ఆలోచన 20 ఏళ్ల నుండి ఎవరికీ రాలేదని కనీసం మంత్రిగా ఉన్నారు కాబట్టి ఆ రోడ్డు పరిస్థితిని అర్థం చేసుకొని గ్రామానికి రోడ్డు వేయాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు. వివరాల్లోకి వెళితే మక్తల్ నియోజకవర్గం ఉట్కూర్ మండలానికి చెందిన వల్లంపల్లి గ్రామం నుండి సత్యనారాయణ స్వామి మందిరం వరకు చినుకు పడితే చాలు చిత్తడిగామారి కనీసం రోడ్డు గూండా నడిచి వెళ్లే పరిస్థితి కూడా లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కాగా 2005 నుండి నేటి వరకు ఆ రోడ్డును ఎవరు పట్టించుకోలేదని ఆ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గతంలో మక్తల్ ఎమ్మెల్యేలుగా కాంగ్రెస్ నుండి స్వర్గీయ చిట్టెం నర్సిరెడ్డి, తెలుగుదేశం పార్టీ నుండి స్వర్గీయ ఎల్కోటి ఎల్లారెడ్డి, కాంగ్రెస్ ఆ తర్వాత భారతీయ రాష్ట్ర సమితి పార్టీ నుండి చిట్టెం రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నుండి డీకే అరుణ మంత్రిగా సైతం పదవీకాలం కొనసాగించారు. కానీ రోడ్డు వేసి, గ్రామం నుండి జిల్లా కేంద్రానికి రాకపోకలు కొనసాగించి గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే పాపాన పోలేదని ఆ గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ నుండి ఎమ్మెల్యేగా గెలుపొంది 18 నెలల తర్వాత మంత్రిగా వాకిటి శ్రీహరి కొనసాగుతున్నారని కనీసం ఇప్పటి కాంగ్రెస్ మంత్రి అయిన ఆ రోడ్డు గురించి ఆలోచించి రోడ్డు వేయాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న

**-శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి**



నారాయణఖేడ్. జూన్ 28 ( వృదయం ప్రతినిధి ): సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండల పరిధిలోని పంచగామ గ్రామానికి సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో గూడు లేని వారి గోస తీర్చడానికి రాత్రి పేదవాడికి ఇందిరమ్మ ఇండను ఇవ్వాలని ఉద్దేశంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోనీ ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని పేదవాడి కళ్ళల్లో చిరునవ్వు చూడాలని కాస్త ఇబ్బందులు ఎదురైనా ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నామని వారు అన్నారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తమ ప్రభుత్వం ముందుకు పోతుందని ఎమ్మెల్యే అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల వలన ఆర్థిక అవరోధాలు ఉన్న ప్రతి ఇంట సౌభాగ్యాన్ని నింపాలనే మహా సంకల్పంతో రూపొందించిన అభయ హస్త మహనీయులన్నీ తూచా తప్పకుండా అమలు చేసే ప్రయత్నం చేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ప్రతీ కార్యకర్త నాయకుడు ఒక సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమర్ధవంతంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పుడు మాకు ఇందిరమ్మ ఇల్లు వచ్చినవని మళ్లీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాతనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని లబ్ధిదారులతో ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పట్లోళ్ల విఠల్ రెడ్డి , మరియు పంచగామ గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు ఫోటో ఫైల్ 1. భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి దృశ్యం

# పర్వతగిరి మండలంలో పాఠశాలల ఆకస్మిక తనిఖీ చేసిన.

**-మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి.**



పర్వతగిరి జూన్ 28 ( వృదయం ప్రతినిధి ) :పర్వతగిరి మండలంలో విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పాక రమేష్ బాబు శనివారం పలు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. దీనిలో భాగంగా ముంజలకుంట తండా ప్రాథమిక పాఠశాలను సందర్శించడం జరిగింది. గత విద్యా సంవత్సరం ఇద్దరూ విద్యార్థులు ఉన్న పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం 11 మంది విద్యార్థులు నూతనంగా ప్రవేశం పొందారు. ఈ సందర్భంగా ముంజలకుంట తండా ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ ప్రమీల, గాయపు లింగారెడ్డి, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ అభినందించారు. ఏకోపాధ్యాయ పాఠశాల అయినప్పటికీ విద్యార్థుల నమోదు పెరిగినందున మరొక ఉపాధ్యాయుడిని తాత్కాలికంగా పాఠశాలకు సర్దుబాటు చేసినట్టుగా విద్యాశాఖ అధికారి లింగారెడ్డి తెలిపారు.

# అనాథ విద్యార్థులను తీర్థయాత్రలకు పంపిన బిస్మరాజ్ ఫౌండేషన్



నారాయణపేట టౌన్ జూన్28(వుదయం ప్రతినిధి) సాంఘిక మహిళా శిశు సంక్షేమ వసతి గృహానికి చెందిన అనాథ విద్యార్థినులను, సిబ్బందిని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి సహకారంతో నారాయణపేట ఆర్టీసీ డిపోకు చెందిన బస్సులో సంబంధిత అధికారులు తీర్థ యాత్రకు తీసుకెళ్లారు. తీర్థ యాత్రకు సంబంధించిన బస్సును శనివారం ఉదయం నారాయణపేట బారంబాయిలోని సాంఘిక మహిళా శిశు సంక్షేమ వసతి గృహం వద్ద భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులతో కలిసి నారాయణపేట ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నారాయణపేటలో ఉన్న సాంఘిక మహిళా శిశు సంక్షేమ వసతి గృహానికి చెందిన అనాథ విద్యార్థినులను భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఆర్థిక సహకారంతో వారిని తీర్థ యాత్రకు తీసుకెళ్లడం అభినందనీయమని అన్నారు. భీష్మరాజ్ ఫౌండేషన్ చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను మరింతగా విస్తరించి ప్రజల ఆదరాభిమానాలు చూరగొనాలని సూచించారు. సేవా కార్యక్రమాల్లో ముందంజ. అందరి మాదిరిగానే అనాథ విద్యార్థినులకు కూడా అన్ని ప్రదేశాలు, తీర్థ యాత్రలకు వెళ్లాలని ఉంటుందని, వసతి గృహం నిర్వాహకుల విజ్ఞప్తి మేరకు ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రాజ్ కుమార్ రెడ్డి చర్యలు చేపట్టి వారిని తీర్థ యాత్రకు పంపించడం జరిగిందని ఫౌండేషన్ సభ్యులు పేర్కొన్నారు. దీంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో తమ ఫౌండేషన్ ముందుకు సాగుతుందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది శ్రీధర్, సురేష్, హన్మంతు, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, శివరాజ్, సుదర్శన్ రెడ్డి, హన్మంతు ముదిరాజ్, మిస్కిన్ సంతోష్, వెంకటరావు, వై.సంతోష్, అశోక్, నందుకుమార్, చామకూర నగేష్, కృష్ణ యాదవ్, మన్నె గోపాల్, శ్రీనివాస్, సాంఘిక మహిళా శిశు సంక్షేమ వసతి గృహం అధికారులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# అంకంపాలెం బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థిని అభినందించిన

**-ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి, రాహుల్**



జూన్ 28 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): గిరిజన సంక్షేమ శాఖ అంకంపాలెం బాలికల ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి వరకు చదువుకున్న వజ్జ రోజా పదవ తరగతి ఫలితాల్లో పాఠశాలల్లో రెండవ ర్యాంకు సాధించి పాఠశాలకు మంచి పేరు వచ్చేలా చేసినందుకు ఆమెను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. శనివారం నాడు తన ఛాంబర్ లో గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాల అంకంపాలెంలో గత సంవత్సరం10వ తరగతి పూర్తిచేసిన వజ్జ రోజా పదవ తరగతి ఫలితాలలో 9 వ గ్రేడ్ లో ఉత్తీర్ణురాలై, పాఠశాల స్థాయిలో రెండవ ర్యాంకు సాధించి తోటి విద్యార్థినిలకు ఆదర్శంగా నిలిచిందని, ప్రభుత్వ కార్పోరేట్ కళాశాల ఖమ్మంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదివి బైపీసీలో 440 మార్కులకు గాను 424 సాధించడం జరిగిందని, ఆమె కోరిక డాక్టర్ కోర్స్ చదివి డాక్టర్ అయిన తర్వాత మారుమూల గిరిజన గ్రామాలలో పేద గిరిజన కుటుంబాలకు ఉచితంగా వైద్య సేవలు చేయాలనే కుతూహలంతో ఇప్పటి నుండే నీట్ శిక్షణ తీసుకుంటుందని అందుకు ఐటీడీఏ రిలీఫ్ ఫండ్ నుండి ఆర్థిక సహాయం అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎస్ ఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుల తల్లి'కి మంత్రి సుభాష్ రూ.10 వేలు ఆర్థిక సాయం



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జూన్28(వుదయం ప్రతినిధి) రామచంద్రపురం నియోజవర్గం కాజులూరు మండలం శీల గ్రామానికి చెందిన ఇంజనీరింగ్ చదువుతున్న ముమ్మిడి వెంకట మాధవికు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. మాధవి చిన్ననాటి నుంచి చదువులో అగ్రస్థానంలో ఉత్తీర్ణత సాధిస్తూ వస్తుంది. మాధవి కుటుంబం ఆర్థికంగా వెనుకబడి ఉన్నారు. ఈ పరిస్థితిని కాజులూరు మండల కూటమి పార్టీ నాయకులు మంత్రి సుభాష్ దృష్టికి తీసుకెళ్లగా మంత్రి స్పందించి తక్షణ సాయంగా రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించి బాగా చదువుకొని ఉన్నత స్థితికి ఎదగాలని ఆశీస్సులు అందించి ప్రోత్సహించారు. భవిష్యత్తులో విద్యకు సంబంధించి ఏ అవసరం వచ్చినా తాను తప్పక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. మంత్రి సుభాష్ వెంట కూటమి పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులున్నారు. రామచంద్రపురం నియోజవర్గంలోని నిరుపేద విద్యార్థుల కోసం ఆర్థిక సహాయం అందించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


# పార్క్ స్థలాన్ని కాపాడిన హైడ్రా కమీషనర్.



కుత్బుల్లాపూర్, జూన్ 28,(వుదయం ప్రతినిధి),జీడిమెట్ల రుక్మిణి ఏస్టేట్ కాలనీలో టిఆర్ఎస్ ఎమ్మెల్యే బంధువు 500 గజాల స్థలం ఆక్రమణపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు స్థానికులు వ్యక్తిగతంగా ఫిర్యాదు చేయడంతో వెంటనే హైడ్రా కమీషనర్ రంగనాథ్ స్పందించి కూకట్పల్లి జోనల్ కమిషనర్ తో మాట్లాడి రాత్రి పార్క్ లో అక్రమంగా నిర్మించుకొని బోర్డులను,పార్కు కాంపౌండ్ వాల్ ను కూల్చి పార్కు స్థలం అని బోర్డు ఏర్పాటు చేయడంపై కాలనీవాసులు హైడ్రా కమిషనర్ రంగనాథ్, హైడ్రా టీం కు, జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ రెండు సంవత్సరాల నుంచి పార్కు స్థలం కోసం ఎన్ని సార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పార్క్ పరిరక్షించడం చేయలేదని కానీ ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాస్తులను పరిరక్షించడం కోసం ఏర్పాటు చేసిన హైడ్రా సామాన్య ప్రజలకు వరంలాగ మారిందని, సమస్య పరిష్కారం 12 గంటల్లోపే చేయడంపై కాలనీవాసులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైడ్రా కమిషనర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఆర్డీఎస్ రైతులను ఆదుకోండి

**-చిన్నోనిపల్లె, నెట్టెంపాడు పనులపై దృష్టి పెట్టండి**
**-మంత్రి ఉత్తమ్ కు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే విజయుడు**



అలంపూర్ జూన్ 28 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లాలో రైతులను ఇబ్బంది పెట్టే విధంగా ఉన్న ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. శనివారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి గద్వాలలోని జూరాల ప్రాజెక్టును సందర్శించిన క్రమంలో జిల్లాలోని సాగునీటి సమస్యలను రైతుల తరపున వివరిస్తూ ఎమ్మెల్యే విజేయుడు మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఆర్డిఎస్ ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలని ఆయన కోరారు. తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకంలో ప్రధానంగా రైతులకు ఆయువుగా భావించే మల్లమ్మ కుంట, వల్లూరు, జూలకల్లు రిజర్వాయర్లను పూర్తిచేసి ఆర్డీఎస్ ఆయకట్టులో డిస్ట్రిబ్యూటర్ వరకు నీరు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చిన్నోని పల్లె నుండి ఆర్డీఎస్ కు లింకు కలిపి ఆయకట్టుకు మరింత జీవం అందించాలని ఆయన మంత్రిని కోరారు. ప్రస్తుతం ఉన్న తుమ్మిళ్ల మోటార్ల ద్వారా ఆయకట్టుకు నీరు అందుతున్నప్పటికీ అది తాత్కాలిక ప్రయోజనంగా మారుతుందని, రిజర్వాయర్లను నిర్మించి, ఆయకట్టుకు శాశ్వత ప్రయోజనం కల్పించి రైతులకు భరోసా ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఇతర అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# నియాన్, నైస్,పల్లవి స్కూల్ లపై చర్యలు తీసుకోవాలి

**కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జి అశోక్**




నాగర్ కర్నూల్ జూన్ 28(వుదయం ప్రతినిధి) జిల్లా కేంద్రంలోని నియాన్, నైస్, పల్లవి స్కూల్ లపై చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుంపల్లి అశోక్ డిమాండ్ చేశారు శనివారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో డీఈఓ రమేష్ కి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైస్ స్కూల్ యాజమాన్యం ఐఐటి ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నారు కనీస మౌలిక సదుపాయాలు లేవని స్కూల్ గ్రౌండ్ ఫైర్ సేఫ్టీ లాంటివి కూడా లేవని అన్నారు పల్లవి స్కూల్ భవనం కూడా చెరువు బఫర్ జోన్ లో ఉందని అన్నారు చెరువులోకి నీళ్లు ఎక్కువగా వస్తే స్కూల్ అంచు వరకు వచ్చే పరిస్థితి ఉందని దీంతో విద్యార్థులు ప్రమాదాలకు గురై పరిస్థితి ఉంటుందని అన్నారు కనీసం స్కూల్ గ్రౌండ్ కూడా లేదని అన్నారు ప్రైవేట్ విద్యాసంస్థలలో అర్హత లేని టీచర్లు ఎక్కువ వరకు ఉన్నారని అలాంటి స్కూళ్లలో శోధాలు నిర్వహించి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు శివరాం నవీన్ తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ వర్సిటీ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల


నారాయణపేట టౌన్ జూన్28(వుదయం ప్రతినిధి) అంబేద్కర్ వర్సిటీ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాల సమన్వయకర్త భాస్కర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ బిఏ,బీకాం,బీఎస్సీ కోర్సుల్లో 2025-26 విద్యా సంవత్సరం ప్రవేశాల కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. కాగా కొత్తగా అడ్మిషన్ పొందే విద్యార్థులు ఇంటర్మీడియట్, ఓపెన్ ఇంటర్, ఐటిఐ, ఒకేషనల్ అదేవిధంగా ఇంటర్మీడియట్ కోర్సు పాస్ అయి ఉన్నచో అడ్మిషన్ పొందేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.అడ్మిషన్ పొందేందుకు చివరి తేదీ ఆగస్టు 13 లోపు అడ్మిషన్ పొందగలరని భాస్కర్ రెడ్డి తెలిపారు. మిగతా వివరాల కొరకు స్టడీ సెంటర్ ను సంప్రదించాలన్నారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుతో పాటు పదవ తరగతి, ఇంటర్మీడియట్, కుల ధ్రువీకరణ పత్రము, ఆధార్ కార్డు సర్టిఫికెట్లు తీసుకొని స్టడీ సెంటర్ దగ్గరికి వచ్చి మిగతా వివరాలను తెలుసుకోవాలని ఆయన కోరారు.

# ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలి.

**మండల వ్యవసాయశాఖ అధికారి భోగ శ్రీనివాస్.**



ఖానాపురం జూన్ 28 (వుదయం ప్రతినిధి): మండలంలోని 20 గ్రామ పంచాయతీల పరిధిలోని ఆయకట్టు రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ ను ఏఈవోల వద్దగాని మీ సేవలో గాని తప్పనిసరిగా ప్రతి రైతు చేయించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి భోగ శ్రీనివాస మండల రైతులకు ఆయకట్టు రైతులకు తెలిపారు. ఈ సందర్భంగా మండల రైతులను ఉద్దేశించి ఏవో మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాకాలం ప్రారంభం నుంచి ప్రతి పంటకు సంబంధించిన వివరాలు ఫార్మర్ రిజిస్ట్రేషన్ లో పొందుపరస్తారని ప్రకృతి వైపరీత్యం వల్లకానీ, వడగళ్ల వర్షాలకు పంటలు దెబ్బతిన్న ఇకనుంచి ప్రభుత్వం వేసే నష్టపరిహారం గానీ ఇన్సూరెన్స్ కంపెనీల నుంచి వచ్చే బీమా సొమ్మునుగాని ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకున్న నెంబర్కు మాత్రమే ఇకనుంచి నష్టపరిహారం రైతుల అకౌంట్లోకి నేరుగా జమవుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి మండల రైతులకు ఆయకట్టు రైతులకు తెలిపారు.

# బిజినెస్



## అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతీయ బ్రాండ్‌గా అదానీ గ్రూప్




ఈ సంవత్సరం అదానీ బ్రాండ్ విలువ పెరుగుదల 2023లో నివేదించబడిన మొత్తం బ్రాండ్ వాల్యుయేషన్ కంటే ఎక్కువగా ఉంది. దీని వలన అదానీ గ్రూప్ గత సంవత్సరం 16వ స్థానం నుండి 13వ స్థానానికి చేరుకుంది. అదానీ భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న బ్రాండ్‌గా అవతరించింది. దీని బ్రాండ్ విలువ 82 శాతం పెరిగింది. లండన్‌కు చెందిన బ్రాండ్ ఫైనాన్స్ మోస్ట్ వాల్యూయబుల్ ఇండియన్ బ్రాండ్స్ 2025 నివేదిక ప్రకారం, గ్రూప్ వృద్ధికి దాని దూకుడు, సమగ్ర మౌలిక సదుపాయాల దృష్టి, గ్రీన్ ఎనర్జీ ఆశయాలలో పెరుగుదల, కీలకమైన వాటాదారులలో బ్రాండ్ ఈక్విటీ పెరుగుదల కారణమని పేర్కొంది. అదానీ బ్రాండ్ విలువ 2024లో $3.55 బిలియన్ల నుండి $6.46 బిలియన్లకు పెరిగింది. ఇది $ 2.91 బిలియన్ల పెరుగుదలను సూచిస్తుంది. ఈ వృద్ధి సమూహం వ్యూహాత్మక స్పష్టత, బలం, స్థిరత్వం పట్ల నిబద్ధతకు నిదర్శనమని నివేదిక పేర్కొంది. నివేదిక ప్రకారం, ఈ సంవత్సరం అదానీ బ్రాండ్ విలువ పెరుగుదల 2023లో నివేదించబడిన మొత్తం బ్రాండ్ వాల్యుయేషన్ కంటే ఎక్కువగా ఉంది. దీని వలన అదానీ గ్రూప్ గత సంవత్సరం 16వ స్థానం నుండి 13వ స్థానానికి చేరుకుంది. ఆ కంపెనీ రికార్డు స్థాయిలో ఆదాయాలు, అపారమైన వృద్ధి, చారిత్రాత్మక లాభాలను సాధించింది. టాటా గ్రూప్ మరోసారి భారతదేశ బ్రాండింగ్ ప్రపంచంలో ఆధిపత్యం చెలాయించింది. బ్రాండ్ వాల్యుయేషన్ కన్సల్టెన్సీ బ్రాండ్ ఫైనాన్స్ తాజా ఇండియా 100 నివేదిక 2025 ప్రకారం, టాటా గ్రూప్ భారతదేశంలో అత్యంత విలువైన బ్రాండ్‌గా అవతరించింది. ఈ సంవత్సరం దాని బ్రాండ్ విలువ 10% పెరిగింది. అలాగే దేశంలో $30 బిలియన్ల మార్కును దాటిన మొదటి బ్రాండ్‌గా నిలిచింది. దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉండటం, 6–7% జీడీపీ వృద్ధి రేటు అంచనా కారణంగా భారతీయ కంపెనీలు తమ బ్రాండ్ విలువను పెంచుకోవడానికి అద్భుతమైన అవకాశాన్ని పొందవచ్చని ఈ నివేదిక పేర్కొంది. పెరుగుతున్న దేశీయ డిమాండ్, ప్రభుత్వ–ప్రైవేట్ భాగస్వామ్యం, మూలధన పెట్టుబడుల సహాయంతో, ప్రపంచ అనిశ్చితులు ఉన్నప్పటికీ కంపెనీలు వేగంగా ముందుకు సాగుతున్నాయి. లార్సెన్ అండ్ టూబ్రో గ్రూప్ (బ్రాండ్ విలువ 3 శాతం పెరిగి 7.4 బిలియన్ డాలర్లకు చేరుకుంది) హైటెక్ తయారీపై పెరిగిన ప్రాధాన్యతతో పాటు పునరుత్పాదక, సెమీకండక్టర్లలోకి వై తొమ్మిదవ అత్యంత విలువైన భారతీయ బ్రాండ్‌గా నిలిచింది. 10వ స్థానంలో మహీంద్రా గ్రూప్ (బ్రాండ్ విలువ 9 శాతం పెరిగి 7.2 బిలియన్ డాలర్లకు చేరుకుంది) టెక్, ఇంజనీరింగ్ ఆవిష్కరణలతో బలమైన ఊపును కొనసాగించింది. ఇంతలో తాజ్ హోటల్స్ భారతదేశంలో బలమైన బ్రాండ్‌గా అవతరించింది. ఈ సంవత్సరం ఆసియన్ పెయింట్స్ కూడా తన బ్రాండ్‌ను కొనసాగించింది. అదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా బలమైన పెయింట్స్, బ్రాండ్‌గా తన హోదాను నిలుపుకుంది. అమూల్ కూడా తన బ్రాండ్‌ను కొనసాగించినట్లు నివేదిక పేర్కొంది.



## నర్సరీ చదువుకూ విద్యారుణం..

## ఫీజుల భారానికి టాటా చెప్పేయండి..!

సాధారణంగా మన దేశంలో ప్రముఖ కళాశాలలు, విదేశాల్లోని యూనివర్సిటీల్లో చదువుల కోసం బ్యాంకులు విద్యా రుణాలు మంజూరు చేస్తాయనే విషయం అందరికీ తెలిసిందే. వీటి ద్వారా ఆయా కళాశాలల్లో యువత చదువు పూర్తి చేసుకునే వీలుంటుంది. చదువు పూర్తయ్యి ఉద్యోగం వచ్చిన తర్వాత ప్రతి నెలా వాయిదాల రూపంలో ఆ రుణాన్ని తీర్చవచ్చు. అయితే నర్సరీ నుంచి 12వ తరగతి చదువు కోసం కూడా బ్యాంకులు విద్యారుణాలను మంజూరు చేస్తాయి. ఈ విషయం మనలో చాలామందికి తెలియదు. ప్రస్తుతం పిల్లల స్కూలు ఫీజులు విపరీతంగా పెరిగిపోయాయి. ఒక మోస్తరు పేరున్న ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లలో లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారు. సామాన్యుల విషయం పక్కన పెడితే, ఎగువ మధ్య తరగతి కుటుంబాలు కూడా వీటిని భరించలేకపోతున్నాయి. ముఖ్యంగా ఢిల్లీ, ముంబై, నోయిడా, బెంగళూరుతో పాటు టైర్ 2, టైర్ 3 నగరాల్లోనూ ఈ పరిస్థితి నెలకొంది. అయితే పిల్లలకు ఇచ్చే నిజమైన ఆస్తి చదువే కాబట్టి..ఎంత ఖర్చయినా తల్లిదండ్రులు భరిస్తున్నారు. ఇలాంటి సమయంలో పిల్లల చదువు కోసం బ్యాంకుల నుంచి విద్యా రుణాలు పొందే అవకాశం ఉంది. మన దేశంలో నర్సరీ నుంచి 12వ వరకూ చదువు కోసం విద్యారుణాలు అందుబాటులో ఉన్నాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఐసీఐసీఐ, హెచ్ డీఎఫ్ సీతో పాటు కొన్ని ఆర్థిక సంస్థలు కూడా ఈ రుణాలను మంజూరు చేస్తున్నాయి. ఇవి పొందటానికి కింద తెలిపిన అర్హతలు తప్పనిసరిగా ఉండాలి. విద్యారుణం తీసుకునే విద్యార్థి లేదా అతడి తల్లిదండ్రులు తప్పనిసరిగా భారతీయ పౌరులై ఉండాలి. అయితే కొన్ని బ్యాంకులు భారతీయ పౌరసత్వ కలిగిన ప్రవాస భారతీయ (ఎన్ఆర్ఐ) విద్యార్థులకు రుణాలు ఇస్తాయి. విద్యార్థి వయసు మూడేళ్ల నుంచి 18 ఏళ్ల మధ్యలోనే ఉండాలి. అయితే కొన్ని బ్యాంకులు మాత్రం విద్యార్థికి 16 ఏళ్లు ఉండాలనే నిబంధన విధించాయి. సీబీఎస్ సీ, ఐసీఎస్సీ, రాష్ట్ర బోర్డులు, అంతర్జాతీయ బోర్డులతో అనుసంధానమైన, గుర్తింపు పొందిన స్కూళ్లలోనే చదవాలి. రుణం ఇవ్వడానికి ముందే ఆ పాఠశాలల గుర్తింపును బ్యాంకులు పరిశీలిస్తాయి. స్థిరమైన ఆదాయం ఉన్న తల్లిదండ్రులు, లేదా చట్టపరమైన సంరక్షకులు సహ దరఖాస్తుదారుగా వ్యవహరించాలి. సెంట్రల్ సెక్టార్ వడ్డీ సబ్సిడీ (సీఎస్ఐఎస్) తదితర పథకాల కింద రుణాలను పొందాలనుకుంటే ఆ విద్యార్థి కుటుంబ వార్షిక ఆదాయం రూ.4.5 లక్షలకు మించకూడదు. కొన్ని ప్రైవేటు బ్యాంకులు మాత్రం రూ.8 లక్షల పరిమితి వరకూ అంగీకరిస్తాయి.

పాఠశాల విద్య కోసం మామూలుగా రూ.4 లక్షల వరకూ రుణం మంజూరు చేస్తాయి. కొన్ని బ్యాంకులు మాత్రం రూ.10 లక్షల వరకూ ఇస్తాయి. సాధారణంగా రూ.4 లక్షల రుణానికి పూచీకత్తు అవసరం లేదు. అయితే రూ.7.50 లక్షల వరకూ ఉన్న రుణాలకు క్రెడిట్ గ్యారంటీ ఫండ్ స్కీమ్ ఫర్ ఎడ్యుకేషన్ లోన్స్ (సీజీఎఫ్ఎస్ఈఎల్) కింద భద్రత కల్పిస్తారు. బోర్డింగ్ పాఠశాలలకు హాజరయ్యే విద్యార్థుల ప్రయాణ ఖర్చులకు, పుస్తకాలు, యూనిఫాం, విద్యా సామగ్రి కొనుగోలుకు, ట్యూషన్, హాస్టల్, పరీక్ష ఫీజు చెల్లింపునకు, ల్యాప్ టాప్, ఇతర ముఖ్యమైన పరికరాల కోసం విద్యా రుణాలను వినియోగించుకోవచ్చు.

## ఈక్విటీ స్కీమ్స్‌లో ఆ రెండే టాప్..

## మూడు నెలలుగా రాబడి వరద



భారతదేశంలో పెట్టుబడిదారుల ఆలోచనలు మారుతున్నాయి. ముఖ్యంగా పెరిగిన ఆర్థిక అక్షరాస్యత నేపథ్యంలో స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడికి ఆసక్తి చూపుతున్నారు. తమ పెట్టుబడిని రిస్క్ చేసి మరీ మంచి లాభాలు రావాలని కోరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఫ్లెక్సీ–క్యాప్, మల్టీ–క్యాప్ ఫండ్స్ అనేవి రెండు ప్రసిద్ధ ఈక్విటీ ఆధారిత పథకాలు పెట్టుబడిదారులకు మంచి లాభాలు ఇచ్చారు. ఈ రెండూ ఏఎంఎఫ్ఐ విడుదల చేసిన డేటా ప్రకారం గత మూడు నెలల్లో గణనీయమైన నికర రాబడిని సాధించాయి. ఏఎంఎఫ్ఐ మే 2025 డేటా ప్రకారం మల్టీ–క్యాప్ ఫండ్స్ నికర ఇన్‌ఫ్లో రూ. 2,999.29 కోట్లుగా ఉండగా, ఫ్లెక్సీ–క్యాప్ ఫండ్స్ రూ. 3,841.32 కోట్లుగా వచ్చాయి. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లు భారతీయ పెట్టుబడిదారులలో ఆదరణ పొందుతూనే ఉన్నందున, ఫ్లెక్సీ–క్యాప్, మల్టీ–క్యాప్ ఫండ్ల మధ్య వ్యత్యాసాన్ని అర్థం చేసుకోవడం అనేది పెట్టుబడి నిర్ణయాలకు చాలా ముఖ్యం. మల్టీ–క్యాప్ ఫండ్లు సెబీ నిర్దేశించిన నిర్మాణాన్ని అనుసరిస్తాయి. అంటే లార్జ్, మిడ్, స్మాల్–క్యాప్ స్టాక్‌లకు కనీసం 25 శాతం కేటాయింపుతో పొదుపు చేస్తాయి. ఈ నియమం కంపెనీ పరిమాణాలలో క్రమశిక్షణ కలిగిన వైవిధ్యతను నిర్ధారిస్తుంది. మార్కెట్ సర్కిల్స్‌లో పనితీరును సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. అయితే ఈ నిర్మాణం మార్కెట్ మార్పులకు ప్రతిస్పందించడంలో ఫండ్ మేనేజర్‌కు ప్రాముఖ్యతను కూడా పరిమితం చేస్తుంది. ఇది అస్థిర దశలలో రిస్క్–రివార్డ్ తీవ్రతను పెంచుతుంది. 65 శాతం ఆస్తులు ఈక్విటీల్లో పెట్టుబడి పెట్టబడినంత వరకు ఫ్లెక్సీ–క్యాప్ ఫండ్లు పూర్తి సౌలభ్యాన్ని అందిస్తాయి. ఫండ్ మేనేజర్లు మార్కెట్ పరిస్థితుల ఆధారంగా కేటాయింపులను సర్దుబాటు చేయవచ్చు . తిరోగమనాల సమయంలో లార్జ్–క్యాప్‌లపై పూర్తిగా దృష్టి పెట్టడం లేదా ర్యాలీల సమయంలో మిడ్–స్మాల్–క్యాప్‌లపై దృష్టి పెట్టాలని నిపుణులు చెబుతున్నారు. మార్కెట్ క్యాప్స్ కంటే రంగాలు తరచుగా ముఖ్యమైనవిగా ఉంటాయి. ముఖ్యంగా స్వల్ప నుంచి మధ్యకాలిక వ్యాపారులకు నగదు అనేది చాలా కీలకంగా ఉంటుంది. అయితే రాబడికి సమయంతో పాటు కేటాయింపుకు సంబంధించిన ప్రాముఖ్యత ఉంటుంది. నియమాల ఆధారిత విధానంతో స్థిరమైన, సమతుల్య వైవిధ్యాన్ని కోరుకునే పెట్టుబడిదారులకు మల్టీ–క్యాప్ ఫండ్లు అనువైనవని నిపుణులు చెబుతున్నారు. మార్కెట్ ట్రెండ్‌ల ఆధారంగా డైనమిక్ కేటాయింపును కోరుకునే వారికి ఫ్లెక్సీ–క్యాప్ ఫండ్లు మరింత అనుకూలంగా ఉంటాయని వివరిస్తున్నారు.

## విదేశీ మారకం నిల్వల్లో పతనం



భారతదేశ విదేశీ మారకం నిల్వల్లో మరోమారు తగ్గుదల చోటు చేసుకుంది. జూన్ 20తో ముగిసిన వారంలో 1.02 బిలియన్ డాలర్లు తగ్గి 697.93 బిలియన్లకు చేరుకున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తెలిపింది. ఇది ఇంతక్రితం వారం నమోదైన 698.95 బిలియన్లతో పోల్చితే తగ్గుదలను సూచిస్తుందని పేర్కొంది. ఈ తగ్గుదల విదేశీ కరెన్సీ ఆస్తుల (ఎఫ్‌సిఎ), బంగారం నిల్వలలో మార్పుల కారణంగా చోటు చేసుకుందని ఆర్బీఐ నివేదిక వెల్లడించింది. ఫారెక్స్ నిల్వలలో ప్రధాన భాగం అయినా విదేశీ కరెన్సీ ఆస్తులు 0.89 బిలియన్లు తగ్గి 618.22 బిలియన్లకు చేరుకున్నాయి. ఈ ఆస్తులలో యూరో, యెన్, పౌండ్ వంటి కరెన్సీలు డాలర్‌తో పోలిస్తే విలువలో స్వల్ప హెచ్చు తగ్గులు చెందడం ఈ తగ్గుదలకు కారణం. అదే సమయంలో బంగారం నిల్వలు 0.11 బిలియన్లు తగ్గి 54.76 బిలియన్లకు చేరాయి. స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (ఎస్‌డీఆర్) 0.02 బిలియన్లు తగ్గి 18.14 బిలియన్లకు, అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్)లో భారతదేశ నిల్వలు స్వల్పంగా తగ్గి 4.81 బిలియన్లుగా చోటు చేసుకున్నాయి."ఫారెక్స్ నిల్వలలో ఈ తగ్గుదల సాధారణ మార్కెట్ హెచ్చుతగ్గుల కారణంగా సంభవించింది. ఇది ఆర్థిక స్థిరత్వంపై పెద్ద ప్రభావం చూపదు." అని ఆర్బీఐ గవర్నర్ సంజరు మల్హోత్రా తెలిపారు. భారతదేశ ఫారెక్స్ నిల్వలు ఇప్పటికీ దేశ దిగుమతులను సుమారు 14 నెలల పాటు భరించగల స్థాయిలో ఉన్నాయన్నారు. గత కొన్ని నెలలుగా ఫారెక్స్ నిల్వలలో స్వల్ప హెచ్చుతగ్గులు సాధారణమయ్యాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.


## భెల్‌కు అదానీ పవర్ భారీ ఆర్డర్




ప్రభుత్వ రంగంలోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (భెల్)కు అదానీ పవర్ లిమిటెడ్ నుంచి భారీ ఆర్డర్ దక్కింది. రూ.6,500 కోట్ల విలువైన ఆర్డర్‌ను పొందింది. అదానీ పవర్‌కు చెందిన రారుపూర్, మిర్జాపూర్‌లోని థర్మల్ పవర్ ప్లాంట్‌ల కోసం 800 మెగావాట్ సామర్థ్యం గల రెండు సూపర్‌క్రిటికల్ థర్మల్ పవర్ యూనిట్‌లను భెల్ తయారు, సరఫరా, నిర్మాణం చేసి ఇవ్వనుంది. ఈ ప్రాజెక్టులు అదానీ పవర్ శక్తి ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింత పెంచడంతో పాటు, దేశంలో విద్యుత్ డిమాండ్‌ను తీర్చనుందని ఆ వర్గాలు తెలిపాయి. మరోవైపు ఈ ఆర్డర్ ఒప్పందంలో బాయిలర్లు, టర్బైన్లు, జనరేటర్లు, సంబంధిత ఇతర పరికరాల సరఫరాతో పాటు, వాటి స్థాపన, నిర్వహణ సేవలు కూడా ఉన్నాయి. ఈ ఒప్పందం భెల్‌కు ఆర్థికంగా బలమైన అవకాశంగా మారనుంది. ఇది కంపెనీ ఆదాయాన్ని పెంచడంతో పాటు తన మార్కెట్ స్థానాన్ని బలోపేతం చేస్తుంది. అదానీ పవర్‌తో ఈ భాగస్వామ్యం భెల్ సాంకేతిక నైపుణ్యం, నమ్మకమైన సేవలను మరోసారి రుజువు చేస్తుందని ఆ కంపెనీ అధికారులు పేర్కొన్నారు. ఈ ఆర్డర్ దేశీయ విద్యుత్ రంగంలో స్వదేశీ తయారీని ప్రోత్సహించే లక్ష్యాలకు అనుగుణంగా ఉందన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఇంధన భద్రతను మెరుగుపరచడంతో పాటు, స్థానిక ఉపాధి అవకాశాలను కూడా సృష్టించే అవకాశం ఉందన్నారు.

# జాతీయం – అంతర్జాతీయం

## జాతీయ స్థాయిలో అన్నమలైకి బాధ్యతలు అప్పగిస్తాం



న్యూఢిల్లీ: జాతీయ స్థాయిలో అన్నమలైకి బాధ్యతలు అప్పగిస్తామని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. తమిళనాడు బిజెపి నాయకుడు కె. అన్నామలై రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తారని, అదే సమయంలో ఆయనకు జాతీయ స్థాయిలో బాధ్యతలు అప్పగిస్తామని అన్నారు. అన్నామలై నాయకత్వంపై అమిత్ షా ప్రశంసలు కురిపించారు. తమిళనాడులో బిజెపి పార్టీని విస్తరించడంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విధానాలను అట్టడుగు స్థాయి వర్గాల ప్రజల వద్దకు తీసుకెళ్లడంలో ఆయన చేసిన కృషి చేశారని మెచ్చుకున్నారు. అన్నామలై సంస్థాగత నైపుణ్యాలను పార్టీ జాతీయ స్థాయిలో ఉపయోగించుకుంటుందని పేర్కొన్నారు. తమిళనాడు బిజెపి అధ్యక్షుడిగా అన్నామలై ప్రశంసనీయమైన విజయాలు సాధించారని.. జాతీయ స్థాయిలో అన్నామలై నైపుణ్యాలను బిజెపి ఉపయోగించుకుంటుందని ఆయన చెప్పారు. కాగా, 2026లో తమిళనాడు రాష్ట్రంలో నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్(ఎన్డియే) కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని ఇటీవల అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు.

వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికల తర్వాత బిజెపి, ఎఐఎడిఎంకెలతో కూడిన ఎన్డియే కూటమి ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## అమెరికాతో అణు చర్చల్లేవ్..

అమెరికాతో ఎలాంటి అణుచర్చలు జరిపే ఉద్దేశం లేదని ఇరాన్ స్పష్టం చేసింది. ఇటీవల తమపై అగ్రరాజ్యం చేసిన దాడులతో గణనీయ మైన నష్టం జరిగిందని పేర్కొన్న ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్, అణు కార్యక్రమం పునరుద్ధరణపై నిపుణులు అధ్యయనం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇరాన్‌తో అణు చర్చలపై వైట్ హౌజ్ ప్రెస్ సెక్రెటరీ కరోలినా లీవిట్ స్పందించారు. ఇరాన్‌తో ఎలాంటి చర్చలు నిర్వహించడం లేదని ఆమె వెల్లడించారు. అయితే, ఒప్పందానికి సంబంధించిన చర్చలు పున:ప్రారంభించేందుకు మధ్యవర్తిత్వం వహిస్తున్న అమెరికా ఖతార్‌తో మాట్లాడనుందని లీవిట్ తెలిపారు. వచ్చేవారం టెహరాన్‌తో అణు చర్చలు జరుపుతామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నాటో శిఖరాగ్ర సమా వేశంలో తెలిపారు. అణ్వాయుధాలు తయారుచేయాలన్న ఆశయాన్ని వదిలేసేలా ఇరాన్‌తో చమురుపై అమెరికా ఆంక్షలు సడలించే అవకాశాలున్నట్లు ట్రంప్ సంకేతాలిచ్చారు. ప్రస్తుతం ఇరాన్ పునర్ నిర్మాణానికి నగదు కావాలని ట్రంప్ అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలోనే ఆ దేశం కోలుకోవడానికి మద్దతు ఇవ్వడం కోసం కొన్ని ఆంక్షలను సడలించే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. అయితే అమెరికాతో అణు చర్చలు జరిపే ఉద్దేశం తమకు లేదని ఇరాన్ తేల్చి చెప్పేసింది.



## ట్రంప్‌కు ఇరాన్ మాస్ వార్నింగ్

ఇరాన్ అధ్యక్షునిపై ట్రంప్ చేసిన వ్యాఖ్యల పట్ల ఆదేశ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ మాస్ వార్నింగ్ ఇచ్చారు.'ట్రంప్ నిజంగా మాతో అణు ఒప్పందాన్ని కోరుకుంటుంటే ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని మర్యాదగా సంబోధించాలి. ఖమేనీ పట్ల అగౌరవకరమైన, ఆమోదయోగ్యం కాని స్వరాన్ని పక్కన పెట్టాలి' అని వ్యాఖ్యానించారు. ఇక ఇదే సందర్భంగా ఇజ్రాయెల్‌పై కూడా అబ్బాస్ అరాగ్చీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ దాడులతో అతలాకుతలమైన ఇజ్రాయెల్ ప్రభుత్వానికి అమెరికా వద్దకు పరిగెత్తడం తప్ప వేరే మార్గం లేదంటూ వ్యాఖ్యానించారు. బెదిరింపులు, దాడులకు భయపడమని ప్రపంచానికి చాటి చెప్పిన శక్తివంతమైన ఇరానియన్ ప్రజలు ఎవరి దగ్గరి నుంచి సానుభూతి, ప్రాణ భిక్ష కోరుకోరని పేర్కొన్నారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ ప్రాణాలను తానే కాపాడానని, అయినా అతడు కృతజ్ఞత లేనివాడంటూ ట్రంప్ వ్యాఖ్యానించారు. అంతేకాకుండా ఆయనను చంపే ఉద్దేశ్యం ఇప్పుడు లేదని, కొన్ని రోజులకు వాయిదా వేశామని అధిక ప్రసంగాలు చేశారు. ఇజ్రాయిల్ కూడా శుక్రవారం అనుచిత వ్యాఖ్యలు చేసింది. యుద్ధం సమయంలో ఇరాన్ అధ్యక్షుని హతం చేయాలని ప్లాన్ వేశామని, కానీ ఖమేని ఆచూకీ తమకు లభించలేదని పేర్కొంది.

## జూలై 1 నుంచి ఆ వాహనాలకు పెట్రోల్, డీజిల్ బంద్!

న్యూఢిల్లీ: జీవితకాలం ముగిసిన వాహనాలకు ఢిల్లీ ప్రభుత్వం షాక్ ఇవ్వనుంది. ఆ వాహనాలకు జూలై 1, 2025 నుండి ఆయిల్ పంపుల వద్ద ఇంధనాన్ని నిషేధించేందుకు ఢిల్లీ ప్రభుత్వం రెడీ అయ్యింది. అలాంటి వాహనాలకు ఇంధనాన్ని నింపకుండా ఉండేందుకు.. ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆటోమేటెడ్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ కెమెరా సిస్టమ్‌ల సహాయంతో ఇంధన స్టేషన్‌లకు వచ్చే వాహనాలను పర్యవేక్షిస్తుంది. కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ ఆదేశం ప్రకారం, అన్ని జీవితకాలం ముగిసిన వాహనాలను వాటి రిజిస్ట్రేషన్ తో సంబంధం లేకుండా ఢిల్లీలో ఇంధనం నింపడంపై నిషేధం విధించనున్నారు. కాగా, నిబంధనల ప్రకారం, వాహన యజమానులు మొదటిసారి అఫిడవిట్ సమర్పించిన తర్వాత వారి కార్లను తీసుకెళ్లడానికి అనుమతించబడతారు. కానీ రెండవసారి.. అలాంటి వాహనాలను వెంటనే జప్తు చేస్తారు. ఢిల్లీ-NCR ప్రాంతంలో జీవితకాలం ముగిసిన వాహనాలు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. నివేదికల ప్రకారం, ఢిల్లీలో జీవితకాలం ముగిసిన బైకుల సంఖ్య 62 లక్షలు ఉండగా.. నాలుగు టైర్ల వాహనాల సంఖ్య 41 లక్షలు. ఇక, NCR (నేషనల్ క్యాపిటల్ రీజియన్)ను పరిగణనలోకి తీసుకుంటే.. హర్యానాలో సుమారు 27.5 లక్షల వాహనాలు, ఉత్తరప్రదేశ్‌లో 12.4 లక్షలు, రాజస్థాన్‌లో 6.1 లక్షల వాహనాలు జీవితకాలం ముగిసిపోయాయి. 2018లో, సుప్రీంకోర్టు ఢిల్లీలో 10 సంవత్సరాల కంటే పాత డీజిల్ వాహనాలను, 15 సంవత్సరాల కంటే పాత పెట్రోల్ వాహనాలను నిషేధించింది.

## ఖైబర్ పక్తూన్‌ఖ్వాలో వరదలు

పాకిస్తాన్ ఖైబర్ పక్తూన్‌ఖ్వా ప్రావిన్స్‌లోని స్వాత్ నదిలో అకస్మాత్తుగా వచ్చిన వరదల్లో ఒకే కుటుంబానికి చెందిన 18 మంది గల్లంతయ్యారు. శుక్రవారం చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించి ఇప్పటివరకు నలుగురి మృతదేహాలను వెలికి తీసినట్లు రెస్క్యూ అధికారులు తెలిపారు. మృతులు పర్యాటకుల బృందంలో భాగంగా స్వాత్ ప్రాంతాన్ని సందర్శించడానికి వచ్చిన కుటుంబానికి చెందినవారు. ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా నది మట్టం అకస్మాత్తుగా పెరగడంతో వారు నీటిలో చిక్కుకుపోయారు. ప్రస్తుతం 80 మందితో కూడిన రెస్క్యూ బృందం ఐదు ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపడుతోంది. ఇదే సమయంలో.. ఖ్వాజఖేలా వద్ద స్వాత్ నదిలో నీటి ఉధృతి 77,782 క్యూసెక్కులకు చేరడంతో 'అతి భారీ వరద'గా గుర్తించామని ఖైబర్ పక్తూన్‌ఖ్వా విపత్తు నిర్వహణ సంస్థ (%ాణహీూ%) పేర్కొంది. రాష్ట్రంలోని పేషావర్, చర్సద్దా, నౌషెరా జిల్లాల కలెక్టర్లకు హెచ్చరికలు జారీ చేసింది. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజల ప్రాణాలు, ఆస్తి, పంటలు, పశువులను కాపాడేందుకు అత్యవసర జాగ్రత్త చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులను పీడీఎంఏ ఆదేశించింది.

అధిక ప్రమాదమున్న ప్రాంతాలను గుర్తించి, అప్రమత్తంగా ఉండాలని, వరద పరిస్థితిపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించింది. అప్పటి పాలక అవామీ లీగ్ పార్టీ అధికారం దక్కించుకునేందుకు పౌరుల ఓటు హక్కులను క్రమపద్ధతిలో హరించడంతో పాటు మూడు సార్వత్రిక ఎన్నికల ఫలితాలను తారుమారు చేశారని ఆరోపణలు వెల్లువెత్తిన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల సమయంలో చట్టపాలన, ప్రజాస్వామ్యం, ప్రాథమిక మానవ హక్కులు ఉల్లంఘనకు గురయ్యాయని, దేశీయంగా, అంతర్జాతీయంగా విస్తృతమైన విమర్శలు ఎదుర్కొన్నట్లు నోటిఫికేషన్ పేర్కొంది.

## అమెరికాతో చర్చలకు అవకాశమే లేదు



అమెరికాతో చర్చలకు అవకాశమే లేదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి పేర్కొన్నారు. వచ్చేవారం ఇరాన్‌తో చర్చలు జరపాలని యోచిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రకటనను ఖండించారు. గురువారం స్థానిక మీడియాతో ఆయన మాట్లాడారు. అమెరికాతో చర్చలు తమకు ప్రయోజనకరంగా ఉన్నాయో లేదో అంచనా వేస్తోందని అన్నారు. దాడులతో అణుకేంద్రాలకు జరిగిన నష్టం తక్కువేమీ కాదని అరాఘ్చి పేర్కొన్నారు. సంబంధిత అధికారులు అక్కడి పరిస్థితిని అంచనా వేస్తున్నారని అన్నారు. ఇది ఇరాన్ భవిష్యత్తు దౌత్య వైఖరిని స్పష్టం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇజ్రాయిల్, అమెరికాలు ఇరాన్ అణుస్థావరాలపై దాడిచేయడంతో గతంలో జరిగిన ఐదు రౌండ్ల చర్చలను రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఇరాన్ అణ్వాయుధాల సామర్థ్యాన్ని అడ్డుకునేందుకు ఈ దాడులు చేసినట్లు అమెరికా, ఇజ్రాయిల్‌లో ఆరోపించాయి. అయితే తమ అణు కార్యక్రమం పూర్తిగా పౌర వినియోగానికి ఉద్దేశించబడిందని ఇరాన్ స్పష్టం చేసింది.

## న్యాయ విద్యార్థినిపై గ్యాంగ్ రేప్

### కోల్‌కతాలోని లా కాలేజీ ఆవరణలోనే ఘాతుకం



కోల్‌కతా : ఆర్‌జి కర్ ఆస్పత్రి ఘటన మరిచిపోకముందే పశ్చిమ బెంగాల్‌లో మరో దారుణం జరిగింది. దక్షిణ కోల్‌కతాలోని న్యాయ కళాశాల ఆవరణలో 24 సంవత్సరాల విద్యార్థినిపై ముగ్గురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. బాధితురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదుతో ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. నిందితులు ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. దుండగుల్లో ఇద్దరు సీనియర్ విద్యార్థులు కాగా, మరొకడు ఇక్కడ కాలేజీలో పనిచేసే ఉద్యోగి. ఇతడు అధికార పార్టీ టిఎంసి విద్యార్థి విభాగం నేత అని వెల్లడైంది. నిందితులను పోలీసులు కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయస్థానం కస్టడీకి అప్పగించింది. ఈ నేరంలో ఓ వ్యక్తిని ప్రధాన నిందితుడుగా గుర్తించారని పోలీసు వర్గాలు శుక్రవారం తెలిపాయి. పెళ్లికి నిరాకరించినందుకే ఈ దారుణానికి ఒడిగట్టినట్లు ప్రాథమికంగా తెలిసింది. అరెస్టు అయిన వారిలో ఒకడైన మనోజిత్ మిశ్రా టిఎంసి నేతగా చెబుతున్నారు. ఈ నెల 25 రాత్రి 7 నుంచి 7.30 గంటల మధ్యంలో దుండగులు కాలేజీలోని గార్డు రూంలోనే అకృత్యానికి పాల్పడ్డారని పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. అత్యాచార ఘటనను నిందితులు సెల్‌ఫోన్‌లో చిత్రీకరించారు. ఆరు నెలల క్రితం స్థానిక ఆర్‌జి కర్ వైద్య కళాశాలలో ఓ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిగింది. ఇది దేశవ్యాప్త సంచలనానికి దారితీసిన సంఘటన తెలిసిందే.

## ఆర్ఎస్ఎస్ దండుపాళ్యం రాజ్యాంగ హరణం



దేశంలోకి ఇప్పుడు బలీయంగా మరోసారి సంఘ్ పరివార్ దండు దిగింది. వారి ముసుగు తొలిగింది. ఈ ఆర్ఎస్ఎస్ వారికి రాజ్యాంగం అవసరం లేదు. వారు కోరుకునేది మనుస్మృతి అని కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ విమర్శించారు. ఆర్ఎస్ఎస్ సంచాలకులు దత్తాత్రేయ హెుసబలే రాజ్యాంగంలోని సామ్యవాద, లౌకిక పదాలను తొలిగించి వేయాలనే డిమాండ్ చేయడంపై రాహుల్ శుక్రవారం స్పందించారు. ఇంతకాలం వరకూ ఉన్న వారి ముసుగులు ఇప్పుడు తీసివేశారు. రాజ్యాంగం అంటే వారికి ఒళ్లు మంట. ఎందుకంటే రాజ్యాంగంలో ఎక్కువగా సమానత, లౌకికత, న్యాయం ప్రస్తావనలు ఉంటాయి. ఇది వీరికి గిట్టదు. అందుకే రాజ్యాంగ పీఠికలోని సెక్యులర్, సోషలిస్టు పదాలను తీసివేయాలనే నినాదం బలోపేతం అవుతోందని వ్యాఖ్యానించారు. 'వారికి మనుస్మృతి అత్యవసరం. బడుగు అణగారిన వర్గాలు వారి హక్కుల హరణనే ఈ దండు పాళ్యం ఆలోచనా విధానం అన్నారు. రాజ్యాంగం నుంచి అత్యంత శక్తివంతపు ఆయుధం వంటి కీలక పదాల అపహరణ వీరి ప్రధాన లక్ష్యం అని విమర్శించారు. ఆర్ఎస్ఎస్ వారి నిజమైన అజెండా , వారి మను జెండా ఇప్పుడు తిరిగి రెపరెపలాడుతోందన్నారు. అయితే ఆర్ఎస్ఎస్ పగటికలలు నిజం కాబోవని స్పష్టం చేశారు. వారి కుయుక్తులను తిప్పికొడుతామన్నారు. ప్రతి దేశభక్తియుత పౌరుడు , నిజమైన భారతీయుడు తమ తుది శ్వాసల వరకూ రాజ్యాంగాన్ని, రాజ్యాంగ పీఠికలోని అంశాలను ప్రాణప్రదం చేసుకుంటారని ఈ ప్రతిపక్ష నేత తెలిపారు.

## బంగ్లాదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం..

గత మూడు సార్వత్రిక ఎన్నికల అవకతవకలపై దర్యాప్తు చేసేందుకు కమిటీని నియమించినట్లు బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం ప్రకటించింది. వరుసగా 2014, 2018, 2024 సార్వత్రిక ఎన్నికల్లో జరిగిన అవకతవకలు, ప్రభుత్వ ప్రమేయం ఆరోపణలను దర్యాప్తు చేసేందుకు, భవిష్యత్తులో నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించేందుకు అవసరమైన సిఫార్సులు చేయడానికి కమిటీని నియమించినట్లు గురువారం విడుదలైన క్యాబినెట్ డివిజన్ నోటిఫికేషన్‌ను ఉటంకిస్తూ అధికారిక మీడియా పేర్కొంది. హైకోర్టు మాజీ జస్టిస్ షమిమ్ హస్నిన్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీ సెప్టెంబర్ 30 నాటికి నివేదికను సమర్పించనుందని తాత్కాలిక ప్రభుత్వం తెలిపింది. సంబంధిత ఎన్నికల కమిషన్లు పాల్పడిన ఆర్థిక అవకతవకలను కూడా దర్యాప్తు చేయనుంది. ఏ కార్యాలయానికి చెందిన అధికారులకైనా నోటీసులు జారీ చేయవచ్చని, అవసరమైతే దర్యాప్తు కోసం అదనపు సభ్యులను భాగస్వామ్యం చేయవచ్చని నోటిఫికేషన్ పేర్కొంది. అప్పటి పాలక అవామీ లీగ్ పార్టీ అధికారం దక్కించుకునేందుకు పౌరుల ఓటు హక్కులను క్రమపద్ధతిలో హరించడంతో పాటు మూడు సార్వత్రిక ఎన్నికల ఫలితాలను తారుమారు చేశారని ఆరోపణలు వెల్లువెత్తిన సంగతి తెలిసిందే.

ఈ ఎన్నికల సమయంలో చట్టపాలన, ప్రజాస్వామ్యం, ప్రాథమిక మానవ హక్కులు ఉల్లంఘనకు గురయ్యాయని, దేశీయంగా, అంతర్జాతీయంగా విస్తృతమైన విమర్శలు ఎదుర్కొన్నట్లు నోటిఫికేషన్ పేర్కొంది.

## జన్మతః పౌరసత్వంపై ఆంక్షలకు ఓకే

జన్మతః అమెరికా పౌరసత్వ హక్కు వివాదంలో అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ పంతం నెగ్గనుంది. ఈ విషయంలో అమెరికా అధ్యక్షుడికి ఉండే అధికారాలను దేశ సుప్రీంకోర్టు సమర్థించింది. ఈ విషయంలో ట్రంప్ అధికారాల నిలిపివేతకు దిగువ న్యాయస్థానాల జడ్జిల తీర్పును సు ప్రీంకోర్టు పరిమితం చేసింది. అమెరికాలో జన్మించే నవజాత శిశువులకు స్వతహాసిద్ధంగా తక్షణం అమెరికా పౌరసత్వం కల్పించే విధానం ఇప్పటివరకూ అమలులో ఉంది. అయితే ఇది కుదరదని ట్రంప్ తమ రెండోసారి అధికార ఆరంభంలోనే ఆంక్షలకుదిగారు. దీనిపై మూడు రాష్ట్రాలు కోర్టుకువెళ్లాయి.

అక్కడ ట్రంప్ అధికారాలకు బ్రేక్ పడింది. అయితే ఇప్పుడు సుప్రీంకోర్టు 6:3 తీర్పుతో దిగువ కోర్టుల ఆంక్షలను పరిమితం చేసింది. అధికారిక నిర్ణయాల అమలు విషయాల పరిశీలన తరువాత ఈ జడ్జిల తీర్పును పరిమితం చేశారు ఇంజెక్షన్‌లను నిలిపివేయాలనే ట్రంప్ అధికార యంత్రాంగ అభ్యర్థనను ఆమోదించింది.

ఈ పరిణామంతో ఇకపై ఆయా రాష్ట్రాలలో కూడా జన్మతః పౌరసత్వ హక్కు సంపూర్తి అమలు సాధ్యం కాదు. పలు ఇతర అంశాల పరిధిలోనే నదజాత శిశువులకు సిటిజన్‌షిప్ బై బర్త్ స్థాయి కల్పిస్తారు.

## రేవంత్ పై చర్యలు తీసుకున్న తరువాతే రాహుల్ బీహార్ కి రావాలి

పాట్నా: బీహార్ ప్రజలను కించపరిచేలా మాట్లాడిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చర్యలు తీసుకోవాలని జన్ సురాజ్ పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్ కిశోర్ డిమాండ్ చేశారు. ఆ తరువాతే బీహార్ రాష్ట్రంలో ఎన్నికల ప్రచారానికి రాహుల్ రావాలని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ బీహార్ అడ్వైసర్‌లను, అధికారులను పెట్టుకొని తెలంగాణ రాష్ట్రాన్ని దివాళా తీయించాడని, కూలీ పనులు చేయడం బీహార్ ప్రజల డిఎన్ఎలోనే ఉందని రేవంత్ రెడ్డి మాట్లాడారని గుర్తు చేశారు.

ఇవాళ రాహుల్ గాంధీ ఏం మొహం పెట్టుకొని బీహార్‌లోకి వస్తున్నారని ప్రశ్నించారు.. బీహార్ ప్రజలను కించపరిచేలా మాట్లాడిన రేవంత్ రెడ్డిపై ముందు చర్యలు తీసుకున్న తరువాతే రాహుల్ గాంధీ బీహార్‌లో ఎన్నికల ప్రచారానికి రావాలని ప్రశాంత్ కిశోర్ విమర్శలు గుప్పించారు. రాహుల్ ఢిల్లీలో ఉండి బీహార్ వాళ్ల జోకులు వేస్తున్నారని, బీహార్ కు వచ్చి ఉపన్యాసం ఇవ్వాలని ఎద్దేవా చేశారు. 1989లో అప్పటి దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ బీహార్ కు రూ.50000 కోట్లు కేటాయించారని, నిధులు మాత్రం ఖర్చు చేయలేదని దుయ్యబట్టారు.

బీహార్ లో లోక్ సభ ఎన్నికలలో ప్రధాని మంత్రి మోడీ సక్సెస్ అయ్యారని తెలిపారు. బీహార్‌లో కుల ప్రాతిపదికన, మోడీ పేరుతో ప్రజలు ఓట్లు వేస్తారని పిఎం నరేంద్ర మోడీ అన్నారని, మోడీ కులానికి చెందిన ప్రజలు బీహార్‌లో ఎంత మంది ఉన్నారని ప్రశాంత్ కిశోర్ ప్రశ్నించారు. మోడీ కులానికి చెందిన వ్యక్తులు బీహార్‌లో లేనప్పుడు మోడీకి ఎలా ఓట్లు పడ్డాయని నిలదీశారు.

## జపాన్‌లో 'ట్విటర్ కిల్లర్ 'ఉరితీత

జపాన్ లోని టోక్యోలో 2017లో తన అపార్ట్‌మెంట్ లోని 9 మందిని తకహిరో షిరైషి అనే వ్యక్తి కర్కశంగా హత్య చేసిన సంఘటన సంచలనం సృష్టించింది.న దాంతో నాటి నుంచి అతడు ట్విటర్ కిల్లర్‌గా వైరల్ అయ్యాడు. తాజాగా అతడికి మరణశిక్ష విధించినట్టు అధికారులు పేర్కొన్నారు. టోక్యో అధికారులు తెలిపిన వివరాల ప్రకారం %ూ% టోక్యో లోని ఓ అపార్ట్‌మెంట్ లోని ఓ ఫ్లాట్ లో ఎనిమిది మంది మహిళలు

, ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన 2017 లో చోటు చేసుకుంది. అనుమానం వచ్చిన పోలీసులు ఫ్లాట్‌కు చెందిన తకహిరో షిరైషి అనే వ్యక్తిని అదుపు లోకి తీసుకుని విచారించగా, ఈ హత్యలకు సంబంధించి భయానక విషయాలు వెలుగు లోకి వచ్చాయి. తాను చంపిన 9 మంది సోషల్ మీడియాలో వారు ఆత్మహత్య చేసుకోవాలని అనుకుంటున్నట్టు వివిధ సందర్భాల్లో పోస్టులు పెట్టడాన్ని గమనించానని నిందితుడు తెలిపాడు.అనంతరం సోషల్ మీడియా ట్విటర్ ద్వారా తాను బాధితులను సంప్రదించి, వారు చనిపోవడానికి సహాయం చేశానని చెప్పడంతో అధికారులు అవాక్కయ్యారు. వారు చనిపోవాలని అనుకున్నందుకే తాను ఎనిమిది మంది మహిళలు సహా ఓ వ్యక్తిని హతమార్చినట్టు తెలిపాడు. అయితే నిందితుడు ఎనిమిది మంది మహిళలపై అత్యాచారానికి పాల్పడి వారిని హతమార్చినట్టు దర్యాప్తులో తేలింది. మృతుల్లో టీనేజర్లు కూడా ఉన్నట్టు అధికారులు పేర్కొన్నారు. హత్య చేసిన అనంతరం షిరైషి వారి శరీరాలను ముక్కలుగా నరికి బాక్సుల్లో పేర్చి పెట్టినట్టు తెలిపారు. ఈ భయానక హత్యలతో అతడు ట్విటర్ కిల్లర్‌గా సోషల్ మీడియాలో వైరల్‌గా మారాడు. కేసు దర్యాప్తు అనంతరం 2020లోషిరైషికి అక్కడి అధికారులు మరణశిక్ష విధించారు. జపాన్‌లో విధిస్తున్న మరణశిక్షలను రద్దు చేయాలని అక్కడి ప్రజలు పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టడంతో మూడేళ్లుగా ఉరిశిక్షలు విధించడాన్ని అక్కడి అధికారులు నిలిపివేశారు. మూడేళ్ల తర్వాత శుక్రవారం టోక్యో డిటెన్షన్ హౌస్‌లో షిరైషిని ఉరితీసినట్టు అధికారులు వెల్లడించారు. అతడి ఉరిశిక్ష అమలు చేసేవరకు ఈ విషయాన్ని బయటకు వెల్లడించలేదని తెలిపారు.

# చక్కని ఆరోగ్యం



## దానిమ్మ తింటే ఇన్ని లాభాలా..

రోజుకో దానిమ్మ పండు తినడం వల్ల మన ఆరోగ్యానికి ఎన్నో రకాల మేలు జరుగుతుంది. ఈ పండు కేవలం రుచికి మాత్రమే కాదు, పోషకాల గని. విటమిన్లు, ఖనిజాలు, శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే దానిమ్మ, మన శరీరాన్ని లోపలి నుంచి బలోపేతం చేస్తుంది. అంతేకాదు ఒంట్లో ఉన్న ఏ రోగమైనా సరే దాన్ని తగ్గించి తిరిగి శరీరాన్ని శక్తి పుంజుకునేలా చేయగలదు. దానిమ్మలో పాలీఫెనాల్స్, ఆంథోసైనిన్స్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల శరీర కణాలకు కలిగే నష్టాన్ని తగ్గిస్తాయి. దీనివల్ల వృద్ధాప్య ఛాయలు ఆలస్యమవడం, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం తగ్గడం జరుగుతుంది. దానిమ్మ రసం లేదా పండు గుండె ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది, చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోవడాన్ని (అథెరోస్క్లెరోసిస్) నివారించి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. దీనివల్ల గుండెపోటు, స్ట్రోక్ వంటి వాటి ప్రమాదం తగ్గుతుంది.

దానిమ్మలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది శరీర రోగనిరోధక శక్తిని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. రోజు దానిమ్మ తీసుకోవడం వల్ల సాధారణ అంటువ్యాధులు, జలుబు, ఫ్లూ వంటి వాటి నుంచి శరీరం రక్షణ పొందుతుంది. దానిమ్మలో పీచు పదార్థం (ఫైబర్) పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచి, మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తుంది. పేగుల ఆరోగ్యాన్ని కాపాడి, ప్రేగు కదలికలను క్రమబద్ధీకరించడంలో సహాయపడుతుంది. కొన్ని అధ్యయనాలు దానిమ్మకు క్యాన్సర్ నిరోధక లక్షణాలు ఉన్నాయని సూచిస్తున్నాయి. ముఖ్యంగా ప్రోస్టేట్ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడంలో దానిమ్మలోని సమ్మేళనాలు సహాయపడతాయని పరిశోధనలు చెబుతున్నాయి. దానిమ్మలో ఐరన్ (ఇనుము) పుష్కలంగా ఉంటుంది. రక్తహీనతతో బాధపడేవారికి ఇది చాలా మంచిది. దానిమ్మ రక్తాన్ని పెంచి, హిమోగ్లోబిన్ స్థాయిలను మెరుగుపరుస్తుంది. దీనివల్ల అలసట, బలహీనత తగ్గుతాయి. దానిమ్మలోని యాంటీఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నష్టం నుంచి కాపాడి, వృద్ధాప్య లక్షణాలను తగ్గిస్తాయి.

చర్మానికి సహజమైన కాంతిని అందించి, ఆరోగ్యంగా ఉంచుతుంది. దానిమ్మలో సహజ చక్కెరలు ఉన్నప్పటికీ, దీనిలోని యాంటీఆక్సిడెంట్లు రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడంలో సహాయపడతాయని కొన్ని పరిశోధనలు సూచిస్తున్నాయి. అయితే, మధుమేహులు వైద్యుల సలహా మేరకు దానిమ్మను మితంగా తీసుకోవడం మంచిది. దానిమ్మను నేరుగా తినడం లేదా రసం తీసుకోవడం ద్వారా ఈ ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అయితే, ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉన్నవారు లేదా కొత్త ఆహారాన్ని తమ దినచర్యలో చేర్చుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం ఎల్లప్పుడూ మంచిది.

## కాకర ఆ సమస్యలకు ఏకైక ఔషధం..



చాలా మంది కాకర కాయ తినడానికి పెద్దగా ఆసక్తి చూపరు. ఇతర కూరగాయ మాదిరి కాకరకాయ వంటకాలు ఎంత రుచికరంగా తయారు చేసినప్పటికీ అందులో ఉండే సహజ చేదు కారణంగా దానిని తినడానికి వెనుకాడుతుంటారు. నిజానికి దీని ఆరోగ్య ప్రయోజనాలు సాటిలేనివని నిపుణులు చెబుతున్నారు.కాకరకాయ రుచికి చేదుగా ఉంటుందన్న సంగతి తెలిసిందే. అందుకే చాలా మంది కాకర కాయ తినడానికి పెద్దగా ఆసక్తి చూపరు. ఇతర కూరగాయ మాదిరి కాకరకాయ వంటకాలు ఎంత రుచికరంగా తయారు చేసినప్పటికీ అందులో ఉండే సహజ చేదు కారణంగా దానిని తినడానికి వెనుకాడుతుంటారు. నిజానికి దీని ఆరోగ్య ప్రయోజనాలు సాటిలేనివని నిపుణులు చెబుతున్నారు. ఈ కూరగాయలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. అంతే కాదు ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా కాకరకాయను కొన్ని రకమైన ఆరోగ్య సమస్యలకు ఔషధంగా కూడా ఉపయోగించవచ్చు. కాకరకాయలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి కడుపు నొప్పి, విరేచనాల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. కాకరకాయ జ్వరాన్ని తగ్గించడానికి గొప్ప ఔషధంగా పని చేస్తుంది. శ్వాసకోశ సమస్యలు ఉన్నవారికి వేరే మందులు అవసరం లేదు. కేవలం కాకరకాయ ఆహారంలో చేర్చుకుంటే సరిపోతుంది. కాకరకాయ కడుపు, ప్రేగుల వాపు వంటి గ్యాస్ట్రిటిస్ సమస్యలను నయం చేయడంలో సహాయపడుతుంది. కాకరకాయలో యాంటీఆక్సిడెంట్ లక్షణాలు ఉన్నాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. చేదు రుచి కలిగిన కాకరలో కరిగే ఫైబర్, ఇతర సమ్మేళనాలు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. ఇది మధుమేహం ఉన్నవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. కాకరకాయలో విటమిన్ సి, ఇతర పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి, ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడతాయి. కాకరకాయలో ఉండే ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియను మెరుగుపరచడంలో, మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. కాకరకాయలోని విటమిన్ సి, ఇతర యాంటీఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, చర్మ సమస్యలను నివారించడంలో సహాయపడతాయి. కాకరకాయ కాలేయాన్ని శుభ్రపరచడానికి, విష పదార్థాలను తొలగించడానికి సహాయపడుతుంది. కాకరకాయ రక్త కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది గుండె ఆరోగ్యానికి మంచిది. కాకరకాయను తాజాగా తినవచ్చు. లేదంటే జ్యూస్ మాదిరి చేసి, వడకట్టి తాగవచ్చు. కాకరకాయను నీటిలో మరిగించడం ద్వారా లేదా ఎండబెట్టడం ద్వారా కూడా ఉపయోగించవచ్చు. కాకరకాయను ఉడికించడం, వేయించడం, సూప్‌లో ఉపయోగించడం ద్వారా కూడా తినవచ్చు. కాకరకాయతో కమ్మని ఊరగాయలు తయారు చేసుకుని కూడా ఆరగించవచ్చు.

## దాల్చిన చెక్క నీటితో ఈజీగా బరువు తగ్గొచ్చు..



దాల్చిన చెక్క వంటల్లో రుచిని పెంచే మసాలా మాత్రమే కాదు.. ఇందులో అనేక ఆరోగ్య ప్రయోజనాలు దాగి వున్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దాల్చిన చెక్క నీటిని ప్రతిరోజూ తాగడం వల్ల మీరు ఊహించని ఆరోగ్య ప్రయోజనాలు పొందుతారని అంటున్నారు. డయాబెటిస్ నియంత్రణ నుంచి బరువు తగ్గడం వరకు దాల్చిన చెక్క నీరు అద్భుత ప్రయోజనాలను అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. దాల్చిన చెక్క నీరు ఖాళీ కడుపుతో తాగడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. దాల్చిన చెక్కలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు శరీరానికి రక్షణగా పనిచేస్తాయి. దాల్చిన చెక్క ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచి, రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇది ముఖ్యంగా మధుమేహం బాధితులకు మంచిదని చెబుతున్నారు.

దాల్చిన చెక్కలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు శరీరానికి రక్షణగా పనిచేస్తాయి. దాల్చిన చెక్క ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచి, రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇది ముఖ్యంగా మధుమేహం బాధితులకు మంచిదని చెబుతున్నారు. దాల్చిన చెక్క నీరు, జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. జీవక్రియను వేగవంతం చేసి కొవ్వు కాల్చడానికి సహాయపడుతుంది. దాల్చిన చెక్కలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. దాల్చిన చెక్కలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు, శరీరంలోని వాపును తగ్గిస్తాయి. దాల్చిన చెక్క, శరీర రోగ నిరోధక శక్తిని పెంచి, అంటు వ్యాధుల నుంచి రక్షిస్తుంది. ఈ నీటిని క్రమం తప్పకుండా తాగడం వల్ల జలుబు, ఫ్లూ వంటి వ్యాధులు రాకుండా నియంత్రించవచ్చు. దీన్ని తాగడం వల్ల శరీరంలో ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదాలను దూరం చేస్తుంది. దాల్చిన చెక్క మెదడు పనితీరును మెరుగుపరుస్తుందని పరిశోధకులు చెబుతున్నారు. ఇది అభిజ్ఞా పనితీరు, జ్ఞాపకశక్తి, శ్రద్ధను మెరుగుపరుస్తుంది. అల్జీమర్స్ వ్యాధి వంటి వ్యాధుల ప్రమాదాన్ని దరి చేరకుండా చేస్తుంది. కణాలను దెబ్బతినకుండా రక్షిస్తుంది. ఉదయం లేవగానే ఒక గ్లాసు వెచ్చటి దాల్చిన చెక్క నీరు తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. జీవక్రియ రేటు పెరుగుతుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. దాల్చిన చెక్క నీరు తయారీ కోసం ముందుగా ఒక గ్లాసు నీటిని తీసుకుని బాగా మరిగించాలి. ఇప్పుడు ఆ మరిగించిన నీటిలో చిన్న ముక్క దాల్చిన చెక్కను వేసి 5-10 నిమిషాలు నానబెట్టుకోవాలి. దాంతో దాల్చిన చెక్కలోని రుచి, సువాసన, ఆరోగ్యకరమైన లక్షణాలు నీటిలోకి విడుదలవుతాయి. నానబెట్టిన నీటిని వడకట్టి, గోరు వెచ్చగా తాగేయాలి. మీరు కావాలంటే రుచి కోసం తేనె, నిమ్మరసం కూడా యాడ్ చేసుకోవచ్చు.

## అరటి పువ్వు ఆరోగ్య రహస్యం తెలిస్తే అస్సలొదిలిపెట్టరు..?



అరటి పువ్వు.. తయారుచేసిన వంటకాలు భలే రుచిగా ఉంటాయి. ఇది రుచికరంగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ అరటి పువ్వును శాస్త్రీయంగా మూసా అక్యుమినాటా అని పిలుస్తారు . దీనిని ఆయుర్వేద ఔషధాల తయారీలో కూడా ఉపయోగిస్తారు. ఎందుకంటే ఇందులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అరటి పువ్వు తెలియని వారుండరు. దీనితో తయారుచేసిన వంటకాలు భలే రుచిగా ఉంటాయి. ఇది రుచికరంగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ అరటి పువ్వును శాస్త్రీయంగా మూసా అక్యుమినాటా అని పిలుస్తారు . దీనిని ఆయుర్వేద ఔషధాల తయారీలో కూడా ఉపయోగిస్తారు. ఎందుకంటే ఇందులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఫైబర్, ప్రోటీన్లు, విటమిన్ ఎ, విటమిన్ సి, పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం ఉంటాయి. అందుకే చాలా మంది క్రమం తప్పకుండా కూరగాయగా ఉపయోగిస్తారు. అంతే కాదు ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. దీనిని ఏడాదికి కనీసం ఒకసారైనా తినాలని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఎందుకంటే దీనికి రకరకాల వ్యాధులను నివారించే శక్తి ఉంటుంది. దీనిని ఆహారంలో వినియోగించడం వల్ల కలిగే లాభాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం..

అరటి పువ్వు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. అరటి పువ్వులలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి.అరటి పువ్వులలో ఉండే విటమిన్లు ఎ, సి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. అవి కాలానుగుణ వ్యాధులను నివారిస్తాయి. అరటి పువ్వులలో ఉండే మెగ్నీషియం మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ఆందోళన, నిరాశ భావాలను నివారిస్తుంది. అరటి పువ్వులలో ఉండే విటమిన్ బి6 మహిళల్లో రుతుక్రమ సమస్యలను నివారించి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. అరటి పువ్వు శరీరంలోని కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. అరటి పువ్వులలో ఫైబర్ అధికంగా ఉంటుంది. అవి నొప్పి, వాపు, ఆర్థరైటిస్ వంటి సమస్యలను తగ్గిస్తాయి. పాలిచ్చే తల్లులు అరటి పువ్వులు తినడం వల్ల పాల ఉత్పత్తి పెరుగుతుంది. శిశువు ఆరోగ్యంగా ఉంటుంది. అరటి పువ్వులలో ఫైబర్ అధికంగా ఉంటుంది. అవి నొప్పి, వాపు, ఆర్థరైటిస్ వంటి సమస్యలను తగ్గిస్తాయి. దీనిలోని ఫైబర్ కంటెంట్ పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. అరటి పువ్వు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. అయితే, మధుమేహం ఉన్నవారు దీనిని మితంగా తీసుకోవాలి. అరటి పువ్వులలోని పొటాషియం అధిక రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది గుండె ఆరోగ్యానికి మంచిది. అరటి పువ్వు చర్మ ఆరోగ్యాన్ని కాపాడుతుందని, వృద్ధాప్యాన్ని నివారిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

## కొబ్బరి నీళ్లు తాగితే ఒంట్లో కొలెస్ట్రాల్ పెరుగుతుందా?

కొబ్బరి నీళ్లు శరీరంలో నీటి కొరతను తొలగిస్తాయి. మూత్రాన్ని పలుచన చేస్తాయి. ఇది మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే అవకాశాలను తగ్గిస్తుంది. ఇది కాల్షియం, ఆక్సలేట్, ఇతర ఖనిజాలను సమతుల్యం చేస్తుంది. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఉన్నవారికి కొబ్బరి నీళ్లు తాగడం ప్రయోజనకరంగా ఉంటుంది. కొబ్బరి నీళ్లు తాగడం ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. ఇందులో అనేక పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో కాల్షియం, పొటాషియం, సోడియం, మెగ్నీషియం, ఫోలేట్, జింక్, ఫాస్పరస్, విటమిన్ సి, విటమిన్ బి-కాంప్లెక్స్, అమైనో ఆమ్లాలు, ఫైబర్, కాల్షియం, ఐరన్, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. కొబ్బరి నీళ్లు తాగడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రనలో ఉంటాయి. ఇందులో పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది.

ఇది గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ప్రకారం, కొబ్బరి నీళ్లలో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. ఇది శరీర జీవక్రియను వేగవంతం చేస్తుంది. ఇది కేలరీలను బర్న్ చేసే సామర్థ్యాన్ని పెంచుతుంది. కొబ్బరి నీళ్లలో ఫైబర్ ఉంటుంది. ఇది కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. ఇది ఎక్కువగా తినాలనే కోరికను కూడా తగ్గిస్తుంది. దీని వినియోగం ఆకలిని నియంత్రిస్తుంది. అనారోగ్యకరమైన స్నాక్స్ తినాలనే కోరికను తగ్గిస్తుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. కొబ్బరి నీళ్లు శరీరంలో నీటి కొరతను తొలగిస్తాయి. మూత్రాన్ని పలుచన చేస్తాయి. ఇది మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే అవకాశాలను తగ్గిస్తుంది. ఇది కాల్షియం, ఆక్సలేట్, ఇతర ఖనిజాలను సమతుల్యం చేస్తుంది. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఉన్నవారికి కొబ్బరి నీళ్లు తాగడం ప్రయోజనకరంగా ఉంటుంది. కొబ్బరి నీళ్లలో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. ఇది మలబద్ధకం, అజీర్ణ సమస్యను తొలగిస్తుంది. ఇది కడుపు మంటను తగ్గిస్తుంది. ప్రేగులను శుభ్రపరుస్తుంది. ఇది గ్యాస్, ఆమ్లత్వం వంటి సమస్యల నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది. కొబ్బరి నీళ్లు ప్రేగులలో మంచి బ్యాక్టీరియాను పెంచడం ద్వారా జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది.


## అల్లం, వెల్లుల్లి కలిపి తింటే ఏమౌతుంది..?



అల్లం, వెల్లుల్లి మనం వంటల్లో తరచూ వాడే సహజ పదార్థాలు. ఆరోగ్యం కాపాడుకోవడంలో మన జీవితంలో ఇవి చాలా ముఖ్యమైనవి. అయితే వీటిని కలిపి వాడితే లాభాలు తగ్గిపోతాయా అనే సందేహం కొందరిలో ఉంటుంది. అల్లంలో ఉండే జింజెరాల్ అనే ముఖ్యమైన సమ్మేళనం శరీరంలో వాపులు, నొప్పులు తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది జీర్ణ శక్తిని మెరుగుపరచడమే కాదు.. వికారం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలకు ఉపశమనం ఇస్తుంది. ముఖ్యంగా ఉదయం ఖాళీ కడుపుతో తరిగిన అల్లం లేదా అల్లం నీరు తాగడం శరీరాన్ని శుద్ధి చేస్తుంది. వెల్లుల్లిలో అల్లిసిన్ అనే సమ్మేళనం శక్తివంతమైన యాంటీబాక్టీరియల్ గుణాలు కలిగి ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యం మెరుగుపరచడంలో తోడ్పడుతుంది. కొలెస్ట్రాల్ స్థాయి తగ్గించడంలో, రక్తపోటు నియంత్రణలో ముఖ్యంగా పనిచేస్తుంది. అంతేకాక వైరల్ ఇన్ ఫెక్షన్లను అడ్డుకోవడంలో కూడా ఇది సహాయపడుతుంది. అల్లం, వెల్లుల్లి కలిపి వాడటం వల్ల వాటి ఆరోగ్య లాభాలు మరింతగా పెరుగుతాయి. వీటిలోని సమ్మేళనాలు కలిసి పని చేసి శరీరంపై మరింత శక్తివంతమైన ప్రభావాన్ని చూపుతాయి. దీనిని సినర్జీ ఎఫెక్ట్ అంటారు.. అంటే ఒక్కో పదార్థం వేర్వేరుగా ఇచ్చే లాభాల కంటే కలిపి వాడినప్పుడు వచ్చే లాభం ఎక్కువగా ఉంటుంది. అల్లం, వెల్లుల్లి కలిపి వాడటం వల్ల కలిగే లాభాలు. వంటల్లో అన్ని రకాల కూరలకు అల్లం, వెల్లుల్లి మిశ్రమాన్ని ఉపయోగించవచ్చు. ఉదయాన్నే ఖాళీ కడుపుతో తరిగిన అల్లం, వెల్లుల్లిని తేనెతో కలిపి తినడం మంచి ఫలితాలను ఇస్తుంది. అలాగే అల్లం టీ లేదా వెల్లుల్లి నీరు కూడా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అల్లం, వెల్లుల్లి మోతాదుకు మించకుండా వాడాలి. శరీర తత్వాన్ని బట్టి కొందరికి ఎసిడిటీ వంటి సమస్యలు వచ్చే అవకాశముంది. గర్భిణులు, రక్తం పల్చబడే మందులు వాడే వారు వైద్య సలహాతో వాడితే మంచిది. అల్లం, వెల్లుల్లి కలిపి వాడటం ఆరోగ్యానికి హానికరం అనే అపోహను వదిలేయండి. నిజానికి వీటిని సరిగ్గా వాడితే ఆరోగ్య లాభాలు మరింతగా లభిస్తాయి.



# సినిమా



## 'కన్నప్ప' మూవీ హిట్టా? ఫట్టా?




**టైటిల్ :** కన్నప్ప
**నటీనటులు:** విష్ణు మంచు, మోహన్ బాబు, మోహన్‌లాల్, ప్రభాస్, అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్, ప్రీతి ముకుందన్, శరత్ కుమార్, బ్రహ్మానందం తదితరులు
**నిర్మాణ సంస్థ:** ఏవీఏ ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ
**నిర్మాత:** మోహన్ బాబు
**కథ:** పరుచూరి గోపాల కృష్ణ,ఈశ్వర్ రెడ్డి, జి. నాగేశ్వర రెడ్డి తోట ప్రసాద్
**దర్శకత్వం:** ముకేశ్ కుమార్ సింగ్
**సంగీతం :** స్టీఫెన్ దేవస్సీ
**సినిమాటోగ్రఫీ:** షెల్డన్ చౌ
**ఎడిటర్:** ఆంథోనీ
**విడుదల తేది:** జూన్ 27, 2025

కన్నప్ప.. మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కింది. ఈ చిత్రంలో ఆయన ప్రధాన పాత్ర పోషించడంతో పాటు కథకుడిగా, నిర్మాతగాను వ్యవహరించాడు. మంచు ఫ్యామిలికి చెందిన మూడు తరాలు ఈ చిత్రంలో నటించాయి. అలాగే ప్రభాస్, మోహన్ లాల్, అక్షయ్ కుమార్ లాంటి అగ్ర నటులు కీలక పాత్రలు పోషించడంతో ఈ చిత్రంపై ఆసక్తి పెరిగింది. ఇక టీజర్, ట్రైలర్ వచ్చాక ఈ సినిమాపై ఉన్న నెగెటివిటీ తగ్గిపోయింది. ప్రమోషన్స్ గట్టిగా చేయడంతో హైప్ క్రియేట్ అయింది. భారీ అంచనాల మధ్య నేడు(జూన్ 27) ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఎలా ఉందో రివ్యూలో చూద్దాం

కథేంటంటే..

తిన్నడు(మంచు విష్ణు) పరమ నాస్తికుడు. అతని తండ్రి నాథ నాథుడు(శరత్ కుమార్) మాటే ఆయనకు వేదం. గూడెం ప్రజలకే ఏ కష్టం వచ్చినా ముందుంటాడు. పక్క గూడానికి చెందిన యువరాణి నెమలి(ప్రీతీ ముకుందన్)తో ప్రేమలో పడతాడు. ఓసారి గూడెంలో ఉన్న వాయు లింగం కోసం వచ్చిన కాల ముఖుడు (అర్పిత్ రాంకా) సైన్యంతో తిన్నడు యుద్ధం చేస్తాడు. ఈ విషయం కాల ముఖుడికి తెలిసి.. గూడెంపై దండయాత్రకు బయలుదేరుతాడు. అదే సమయంలో ఓ కారణంగా తిన్నడు గూడాన్ని వీడాల్సి వస్తుంది. నెమలితో కలిసి అడవికి వెళ్తాడు. శివుడి పరమభక్తురాలైన నెమలి.. దేవుడినే నమ్మని తిన్నడు కలిసి జీవితం ఎలా సాగించాడు? వీరి జీవితంలోకి రుద్ర(ప్రభాస్) ఎందుకు వచ్చాడు? శివరాత్రి రోజు ఏం జరిగింది? వాయు లింగం కోసం కాల ముఖుడు ఎందుకు వెతుకుతున్నాడు? పరమ నాస్తికుడైన తిన్నడు చివరకు శివుడు పరమ భక్తుడు కన్నప్పగా ఎలా మారాడు? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

ఎలా ఉందంటే..

కన్నప్ప కథ తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. పరమ నాస్తికుడైన తిన్నడు పరమ భక్తుడిగా ఎలా మారాడు అనేది 50 ఏళ్ల క్రితమే కృష్ణం రాజు 'భక్త కన్నప్ప' చిత్రం ద్వారా కళ్లకు కట్టినట్లు చూపించారు. అదే కథతో ఇప్పుడు మంచు విష్ణు 'కన్నప్ప' చిత్రాన్ని తీర్చిదిద్దాడు. ఓ భక్తి కథకు కావాల్సినంత కమర్షియల్ ఎలిమెంట్స్ యాడ్ ను నేటి తరానికి నచ్చేలా 'కన్నప్ప' కథను చెప్పాలనుకున్నారు. ఈ విషయంలో మంచు విష్ణుని అభినందించాల్సిందే. అయితే టెక్నికల్‌గా సినిమాలో చాలా లోపాలు ఉన్నాయి. సీజీ వర్క్ పేలవంగా ఉంది. వార్ సీన్స్ కూడా అంతగా ఆకట్టుకోలేకపోయింది. అయితే ఎమోషన్‌ని తెరపై బాగా పండించి ఆ లోపాలను కాస్త కప్పిపుచ్చారు. భావోద్వేగ సన్నివేశాలను దర్శకుడు బాగా హ్యాండిల్ చేశాడు. ముఖ్యంగా చివరి 40 నిమిషాలు సినిమా చాలా ఎమోషనల్‌గా సాగుతూ.. శివ భక్తులను విపరీతంగా ఆకట్టుకుంటుంది.

శివుడు గొప్పతనాన్ని పాట రూపంలో చెబుతూ కథను ప్రారంభించాడు దర్శకుడు. ఆ తర్వాత తిన్నడు ఎందుకు నాస్తికుడిగా మారాల్సి వచ్చిందో అర్థవంతంగా చూపించారు. మంచు విష్ణు ఎంట్రీ కథనం ఆసక్తి పెరుగుతుంది. యువరాణి నెమలితో ప్రేమలో పడడం.. వీరిద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు యూత్‌ని ఆకట్టుకుంటాయి. పాటల పేరుతో భక్తి చిత్రంలోనూ శృంగార రసాన్ని బాగానే పండించారు. కొన్ని చోట్ల ఆ శృంగార రసం మితిమీరిపోయింది కూడా. ఇక మోహన్ బాబు ఎంట్రీ, మోహన్ లాల్ ఎంట్రీ సీన్స్ అదిరిపోతాయి. అయితే ఫస్టాఫ్‌లో వచ్చే యుద్ధ సన్నివేశాలు మాత్రం అంతగా ఆకట్టుకోలేదనే చెప్పాలి. ఓవరాల్‌గా ఫస్టాఫ్ పర్లేదులే అన్నట్లుగా సాగుతుంది. ఇక సెకండాఫ్‌లో కథనం పరుగులు పెడుతుంది. ముఖ్యంగా రుద్రగా ప్రభాస్ ఎంట్రి ఇచ్చిన తర్వాత కథనం మరింత ఆసక్తికరంగా సాగుతుంది. ప్రభాస్ కనిపించేది 20 నిమిషాలే అయినా.. ప్రేక్షకులు అలా చూస్తూ ఉండిపోతారు. క్లైమాక్స్‌లో విష్ణు నటన ఆకట్టుకుంటుంది. శివ భక్తులకు చివరి 40 నిమిషాలు అయితే విపరీతంగా నచ్చుతుంది.

ఎవరెలా చేశారంటే..

తిన్నడు అలియాస్ కన్నప్పగా మంచు విష్ణు బాగా నటించాడు. ముఖ్యంగా సెకండాఫ్‌లో విష్ణు నటన అదిరిపోతుంది. ఆయన కెరీర్‌లో బెస్ట్ ఫెర్ఫార్మెన్స్‌గా కన్నప్ప నిలిచిపోతుంది.

గూడెపు యువరాణి, శివుడి పరమ భక్తురాలు నెమలిగా ప్రీతి ముకుందన్ మంచి నటనతో ఆకట్టుకుంది. తెరపై కావాల్సినంత అందాలను ప్రదర్శిస్తూనే.. నటన పరంగాను మంచి మార్కులే సంపాదించుకుంది. విష్ణు, ప్రీతీల మధ్య కెమిస్ట్రీ బాగా వర్కౌట్ అయింది.

ఇక రుద్రగా ప్రభాస్ తనదైన నటనతో సినిమా స్థాయిని పెంచేశాడు. తెరపై కనిపించేది 20 నిమిషాలే అయినా.. అవే సినిమాకు కీలకంగా మారుతాయి. తిన్నడు, నెమలితో పాటు మహాదేవ శాస్త్రీ పాత్రలకు రుద్రకు మధ్య వచ్చే సీన్స్ అదిరిపోతాయి. ఆయన చెప్పే డైలాగ్స్ థియేటర్స్‌లో విజిల్స్ వేయిస్తాయి.

ఇక శివుడికి తనకంటే గొప్ప భక్తుడు లేడని భావించే మహాదేవ శాస్త్రీగా మోహన్‌బాబు తనదైన నటనతో ఆకట్టుకున్నాడు. ఆయన డైలాగు డెలివరీ ఆ పాత్రకు హుందాతనం తెచ్చింది.

మోహన్‌లాల్ తెరపై కనిపించేది కాసేపే అయినా.. ఆ సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. శివుడి పాత్రలో అక్షయ్ కుమార్, పార్వతీదేవి పాత్రలో కాజల్ ఒదిగిపోయారు.

ఇక తిన్నడు తండ్రిగా శరత్‌కుమార్ నటన బాగుంది. కానీ, ఓన్ వాయిస్‌తో చెప్పిన డబ్బింగ్ బాగోలేదు. చిన్నప్పటి తిన్నడుగా నటించిన అవ్రామ్.. నటన పరంగా ఓకే కానీ డబ్బింగ్ దారుణంగా ఉంది. తెలుగు పదాలు సరిగా పలకలేకపోయాడు. బ్రహ్మానందం, మధుబాల, శివబాలాజీతో పాటు మిగిలిన నటీనటులు తమ పాత్రల పరిధిమేర నటించారు.

సాకేంతికంగా సినిమా బాగుంది. స్టీఫెన్ దేవస్సీ పాటలు పర్వాలేదు కానీ నేపథ్య సంగీతమే అంతగా బాగోలేదు. రెగ్యులర్ కమర్షియల్ సినిమాలను గుర్తు చేసేలా బీజీఎం ఉంది. షెల్డన్ చౌ సినిమాటోగ్రఫీ అద్భుతంగా ఉంది. న్యూజిలాండ్ అందాలను తెరపై చక్కగా చూపించాడు. ఆర్ట్ డిపార్ట్‌మెంట్ పనితీరు బాగుంది. ఎడిటింగ్ ఓకే. నిర్మాణ విలువలు సినిమా స్థాయికి తగ్గట్లు ఉన్నతంగా ఉన్నాయి.

## నిధి అగర్వాల్ వింత అలవాటు.. రాత్రిళ్లు అవి చూడాల్సిందేనట!



సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే టాలీవుడ్ హీరోయిన్లలో నిధి అగర్వాల్ ఒకరు. సినిమాలకు సంబంధించిన అప్డేట్స్‌తో పాటు, తన గ్లామరస్ ఫోటోషూట్స్‌తో తరచూ నెట్టింట్లో హల్‌చల్ చేస్తూ ఉంటుంది. అంతేకాక, అభిమానులతో చిట్‌చాట్ చేసి ఇంట్రెస్టింగ్ విషయాలను షేర్ చేయడంలోనూ నిధి ముందుంటుంది. తాజాగా, ప్రతి రోజు రాత్రి తానే చేసే ఒక ఆసక్తికర విషయాన్ని అభిమానులతో పంచుకుంది. రాత్రి సమయంలో నాకు ఒక మర్డర్ మిస్టరీ సినిమా లేదా వెబ్ సిరీస్ చూడడం అలవాటుగా మారింది. కానీ ఇప్పుడు కొత్త కంటెంట్ దొరకడం లేదు. దయచేసి నాకు మంచి మర్డర్ మిస్టరీలు సజెస్ట్ చేయండి. ఏ భాష అయినా సరే! అని నిధి తన ట్వీట్ ద్వారా ఫ్యాన్స్‌ను కోరింది. నిధి ట్వీట్ కు నెటిజన్ల నుంచి ఆశించినంత రెస్పాన్స్ వచ్చిందనే చెప్పాలి. కానీ చాలా మంది కాస్త సెటైరిక్ మూడ్‌లోనే ఆమెకి రిప్లై ఇచ్చారు. రాధే శ్యామ్, బ్రహ్మోత్సవం,ఆచార్య , అజ్ఞాతవాసి సినిమాలు మర్డర్ మిస్టరీలే అంటూ కామెంట్ చేశారు. ఇక "హరి హర వీరమల్లు" సినిమా ఇప్పటివరకు విడుదల కాకపోవడం కూడా మర్డర్ మిస్టరీ అయిపోయిందని ఓ అభిమాని ఫన్నీగా స్పందించాడు. మరికొందరు "ఆదిపురుష్", "ఫ్యామిలీ స్టార్", "శక్తి", "స్పైడర్", "వరుడు", "భోళా శంకర్" వంటి సినిమాల పేర్లను మర్డర్ మిస్టరీలు అంటూ సజెస్ట్ చేశారు. ఇక మేఘాలయ హనీమూన్ కేసు, తేజేశ్వర్ మర్డర్ కేసులాంటివి అసలైన మర్డర్ మిస్టరీలని, వాటి గురించి తెలుసుకోమంటూ కొందరు సలహాల ఇచ్చారు. ఇస్మార్ట్ శంకర్ చిత్రంతో మంచి క్రేజ్ తెచ్చుకున్న నిధి అగర్వాల్ ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న హరి హర వీరమల్లు చిత్రంలో కథానాయికగా నటిస్తుంది. అలానే రెబల్ స్టార్ ప్రభాస్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న ది రాజా సాబ్ సినిమాల్లో కూడా హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ రెండు సినిమాలు పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలతో తెరకెక్కుతున్నాయి.హరి హర వీరమల్లు సినిమా జూలై 24, 2025న విడుదలకు సిద్ధమవుతుండగా, ది రాజా సాబ్ మూవీ డిసెంబర్ 5, 2025న థియేటర్లలోకి రానుంది. ఈ రెండు సినిమాల తర్వాత తన కెరీర్ మరో మలుపు తిరుగుతుందన్న ఆశాభావం నిధిలో కనిపిస్తోంది.



## వారియర్‌గా రష్మిక మందన్నా

2018లో "ఛలో" తో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన రష్మిక మందన్న ఇప్పుడు పాన్ ఇండియా హీరోయిన్‌గా సత్త చాటుతున్నారు. పుష్ప, యానిమల్, ఛావా సినిమాలతో పాటు రీసెంట్‌గా 'కుబేర'తో బాక్సాఫీస్ వద్ద మెప్పించారు. కిల్లర్ లుక్స్‌తో ఇటు యూత్ ఐకాన్‌గా, అటు దర్శక నిర్మతాల బెస్ట్ ఆప్షన్‌గా ఆమె మారిందని చెప్పవచ్చు. వరుస చిత్రాలలో తన అద్భుతమైన నటనతో రష్మిక అగ్ర నటిగా నిలదొక్కుకున్నారు. స్టార్ హీరోయిన్ స్టేటస్ దక్కించుకున్నారు. ఇప్పుడు ఆమె మరో ఆసక్తికర ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించారు. త్వరలో 'మైసా' అనే సినిమాతో వస్తున్నట్లు ఒక పోస్టర్‌తో ప్రకటించారు. అందులో రష్మిక భయంకరమైన అవతారంలో కనిపించి సినిమాపై ఆసక్తి పెంచారు. పాన్ ఇండియా రేంజ్‌లో రవీంద్ర పూలే దర్శకత్వం వహిస్తున్నారు. తాను గతంలో ఎప్పుడూ పోషించని పాత్రతో 'మైసా' కోసం చేస్తున్నట్లు రష్మిక చెప్పారు. అభిమానుల కోసం ఎప్పుడు కూడా కొత్తగా, భిన్నంగా ఉన్న పాత్రలే చేయాలనేది తన ఉద్దేశం అంటూ పేర్కొన్నారు. ఇది ఆరంభం మాత్రమే అంటూ మైసా పోస్టర్‌ను రష్మిక షేర్ చేశారు. ఇప్పటి వరకు రష్మికను శ్రీవల్లి, గీతాంజలిగా చూసిన ప్రేక్షకులు త్వరలో ఒక వారియర్‌గా ఆమెను చూడనున్నారు. భారీ బడ్జెట్‌తో ఈ మూవీని అన్ ఫార్ములా ఫిల్మ్స్ నిర్మిస్తోంది. మరిన్ని విషయాలు త్వరలో ప్రకటించనున్నారు.

## ఎన్టీఆర్- త్రివిక్రమ్ ప్రాజెక్ట్‌పై పెరిగిపోతున్న అంచనాలు



యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం సినిమాల పరంగా దూసుకుపోతున్నాడు. చివరిగా దేవర పార్ట్ 1 చిత్రంతో సందడి చేసిన తారక్, మరి కొద్ది రోజులలో వార్ 2 చిత్రంతో పలకరించబోతున్నాడు. ఈ సినిమాతో బాలీవుడ్ మార్కెట్‌లో కూడా తన హవా కొనసాగించనున్నాడు. హృతిక్ రోషన్‌తో కలిసి చేస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్ ఆగష్టు 15న విడుదల కానుండగా, ఫ్యాన్స్ మూవీపై ఓ రేంజ్‌లో ఎక్స్‌పెక్టేషన్స్ పెట్టుకున్నారు. మరోవైపు తారక్ ..మాస్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాతో మాస్ ట్రీట్ పక్కా రానుందని అంటున్నారు. ఇక జూనియర్ ఎన్టీఆర్.. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో ఓ భారీ మైథాలజికల్ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు ఫిల్మ్ నగర్‌లో జోరుగా ప్రచారం నడుస్తుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందబోయే ఈ సినిమాకి సంబంధించిన కథపై ఇప్పటికే చర్చలు జోరుగా సాగుతున్నాయి. నిర్మాత నాగ వంశీ ఇటీవల ఇచ్చిన హింట్ ప్రకారం, ఈ కథ ఓ పౌరాణిక శక్తిరూపం అయిన సుబ్రహ్మణ్య స్వామి ఆధారంగా ఉండబోతుందనే వార్తలు వినిపిస్తున్నాయి. కుమారస్వామి, కార్తికేయ, మురుగన్ అని పిలిచినా అది ఆ ఒక్క దేవత రూపమే. అయితే త్రివిక్రమ్ ఈ పౌరాణిక అంశాన్ని ఎలా స్క్రీన్ పై ఆవిష్కరించబోతున్నారు? స్కంద పురాణం నుంచి ఎలాంటి సంఘటనలను కథలో మిళితం చేయబోతున్నారు? అన్నది సినీ ప్రేమికుల్లో ఆసక్తిని రేపుతోంది. తారక్ – త్రివిక్రమ్ మూవీ ఈ ఏడాది ప్రారంభమవుతుందనే ఊహాగానాలు వినిపించినా, తాజా సమాచారం ప్రకారం ఇది 2026కి వాయిదా పడే అవకాశం ఉంది. ఈలోగా తారక్ ప్రశాంత్ నీల్ సినిమా పూర్తి చేస్తే, త్రివిక్రమ్ కూడా విక్టరీ వెంకటేష్ తో ఒక మూవీ పూర్తి చేయనున్నట్టు సమాచారం.తారక్ అంటేనే అన్ని రకాల పాత్రలను అవలీలగా చేయగల సత్తా ఉన్న నటుడు. ముఖ్యంగా పౌరాణిక పాత్రల్లో తన వేషధారణ, డైలాగ్ డెలివరీ తో అదరగొడతాడు. అలాంటి తారక్‌తో త్రివిక్రమ్ చేస్తోన్న ఈ సినిమా అతని కెరీర్‌లో మరో మైలురాయిగా నిలవనుందని విశ్లేషకుల అంచనా. ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించిన అధికారిక అప్‌డేట్ ఎప్పుడొస్తుందో అని అభిమానులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

# 'పెట్టుబడులు తెచ్చిందేమో జగన్.. ప్రచారమేమో చంద్రబాబుది

**తాడేపల్లి :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పే పెట్టుబడులన్నీ కట్టుకథలేనని విమర్శించార వైఎస్సార్‌సీపీ నేత పోతిన మహేష్. ఆయన సీఎం అయిన ప్రతీసారి ఇలాంటి కట్టుకథలే చెప్పుకుంటూ ఉంటారని మండిపడ్డారు. శనివారం, జూన్ 28 తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి మాట్లాడిన పోతిన మహేష్.. కోటి ఉద్యోగాలు అంటూ 1999లో చెప్పి కనీసం లక్ష ఉద్యోగాలు కూడా ఇవ్వలేదనే విషయాన్ని పోతిన మహేష్ గుర్తు చేశారు. ' 2014లో కూడా 25 లక్షల ఉద్యోగాలు, పది లక్షల కోట్ల పెట్టుబడులు తెస్తానని కథలు వినిపించారు. 2024లో కూడా 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి అంటూ మళ్ళీ మోసం చేశారు. ఇలా ప్రతిసారీ దారుణమైన అబద్దాలు చెప్పి జనాన్ని వంచిస్తూనే ఉన్నారు. కోటి యాభై లక్షల మంది నిరుద్యోగులు రాష్ట్రంలో ఉన్నట్టు చంద్రబాబుకు చెందిన ఎల్లోమీడియానే చెప్పింది. మరి ఎంతమందికి ఉద్యోగాలు కల్పించారు?, ప్రపంచంలో ట్రెండింగులో ఉన్న నాలుగు పదాలను పట్టుకుని అది తానే చేశానంటూ భజన చేయించుకోవటం చంద్రబాబుకు అలవాటు. చంద్రబాబు చెప్పే మాటలు హంబక్కేనని ప్రజలు గుర్తించాలి. జగన్ తెచ్చిన పరిశ్రమలను కూడా తానే తెచ్చినట్టు నిస్సిగ్గుగా చెప్పుకుంటున్నారు. ఎన్టీపీసీ లక్షా పదివేల కోట్ల విలువైన ఎంఓయూని జగన్ ప్రభుత్వంలో చేసుకుంది. అన్ని అనుమతులు, భూకేటాయింపులన్నీ జగనే



చేశారు. కానీ చంద్రబాబు చేసినట్టు భజన చేసుకుంటున్నారు ఇలా అనేక ప్రాజెక్టులను జగన్ తెస్తే చంద్రబాబు తన ఖాతాలో వేసుకుంటున్నారు. పెట్టుబడులు తెచ్చేది జగన్, ప్రచారం చేసుకునేది చంద్రబాబు. కూటమి నేతల బెదిరింపులు, దాడులకు పారిశ్రామిక వేత్తలు పారిపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అసలు ఎవరైనా పెట్టుబడులు పెట్టటానికి వస్తారా?, బాలాజీగోవిందప్ప లాంటి పెద్దపెద్ద పారిశ్రామిక వేత్తలను అరెస్టులు చేసి జైల్లో పెడితే ఇక ఎవరు పెట్టుబడులు పెడతారు?, జిందాల్ కూడా చంద్రబాబు ప్రభుత్వ వేధింపులు తట్టుకోలేక మహారాష్ట్రకు పారిపోయారు. తాడిపత్రిలో ఆదినారాయణరెడ్డి అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీపై దాడి చేయించారు. పల్నాడులో టీడీపీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సిమెంట్ ఫ్యాక్టరీలపై దాడి చేయించారు. శ్రీకాకుళం, శ్రీకాళహస్తిలలో అక్కడి ఎమ్మెల్యేలు కమిషన్ల కోసం వేధించలేదా?, మైహోం వారి సిమెంట్ ఫ్యాక్టరీపై వేధింపులకు పాల్పడలేదా?, కృష్ణపట్నం పోర్టు నుండి కమీషన్లు ఇవ్వలేదని సోమిరెడ్డి దాడి చేశారు. కమీషన్లు ఇవ్వకపోతే ఎమ్మెల్యేలు సీజ్ ద ఫ్యాక్టరీ అంటున్నారు. ఇలాంటి వారి వలన రాష్ట్రానికి ఎలా పెట్టుబడులు వస్తాయి?, అశోక్ లేలాండ్ 2021లో జగన్ హయాంలోనే ఉత్పత్తి ప్రారంభించింది. స్టాక్ ఎక్స్చేంజ్ లో లిస్టింగ్ కూడా అయింది. కానీ లోకేష్ వెళ్ళి మళ్ళీ ప్రారంభిస్తున్నట్టు బిల్డప్పులు ఇచ్చారు డైకిన్ సంస్థ 2022లో జగన్ హయాంలో ప్రారంభిస్తే దాన్ని కూడా చంద్రబాబు తన ఖాతాలో వేసుకున్నారు. ఎవరి హయాంలో ఎన్నెన్ని పరిశ్రమలు వచ్చాయో చర్చకు సిద్ధమా?, చంద్రబాబు బినామీ కంపెనీలకు వేల కోట్ల విలువైన భూములను కట్టబెడుతున్నారు. ఎకరం 99 పైసలకే ఎవరికోసం ఇస్తున్నారో చంద్రబాబు, లోకేష్ సమాధానం చెప్పాలి. రాష్ట్రానికి వస్తున్న పరిశ్రమలు ఏమీ లేవు. ఉద్యోగాల కల్పన అనేదే జరగటం లేదు. కానీ వేల కోట్ల విలువైన భూములను తమ బినామీ కంపెనీలకు దోచి పెడుతున్నారు. దీనిపై ప్రజలు ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నించాలి' అని పోతిన మహేష్ పేర్కొన్నారు.

# నగర వాసులకు శుభవార్త.. ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్

**హైదరాబాద్:** నగర వాసులకు శుభవార్త. ట్రాఫిక్ సమస్య తీరడంతో పాటు ఇంధనం, సమయం ఆదా చేయడానికి నిర్మించిన మరో ఫ్లైఓవర్ అందుబాటులోకి వచ్చింది. 1.2 కిలో మీటర్ల మేర ఓఆర్‌ఆర్ నుంచి కొండాపూర్ వరకు నిర్మించిన పీజేఆర్) ఫ్లైఓవర్‌ను శనివారం సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే మాదాపూర్ ప్రాంతం నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుతో పాటు ఫైనాన్షియల్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతానికి వెళ్లడానికి మార్గం సుగమమవుతుంది. ట్రాఫిక్ కష్టాలు తొలగడానికి ఆస్కారం ఏర్పడుతుంది.

**ఫ్లైఓవర్ విశిష్టతలు..**

ఫైనాన్షియల్ డిస్టిక్ట్, మాదాపూర్, శంషాబాద్ వెళ్లేందుకు ట్రాఫిక్ కష్టాలు ఉండవు

శిల్పా లేఔట్ ఫేజ్%-%2 ఫ్లైఓవర్ కాగా.. దీనికి పీజేఆర్ ఫ్లైఓవర్‌గా నామకరణం చేశారు

ప్రాజెక్టు మొత్తం వ్యయం 446.13 కోట్ల అంచనా

ఇందులో ఫేజ్%-%2 ఫ్లైఓవర్ పూర్తి అంచనా వ్యయం రూ.182.72 కోట్లు

ఓఆర్‌ఆర్ నుంచి కొండాపూర్ రోడ్డు వరకు 630 మీటర్లు

ఆబ్లిగేటరీ స్పామ్ (స్టీల్) 450 మీటర్లు

త్రీ లేన్, వెడల్పు 24 మీటర్లు

క్యారెట్ వే 6 లైన్ల బై డైవర్షనల్

కొండాపూర్ వైపు డౌన్ ర్యాంప్ రెండు వైపులా 165 మీటర్లు వెడల్పు 12 మీటర్లు

ఆరు లేన్ల ఫ్లైఓవర్‌గా నిర్మాణం



**ఉపయోగాలు ఇలా..**

మోహిదీపట్నం, మాదాపూర్, జూబ్లీహిల్స్ వైపు నుంచి వచ్చే వాహనాలతో గచ్చిబౌలి జంక్షన్ వద్ద భారీ ట్రాఫిక్ జామ్‌కు ఉపశమనం

ఓఆర్‌ఆర్ నుంచి కొండాపూర్ వైపు వాహనాలు అంతరాయం లేకుండా వెళ్లొచ్చు

ఉదయం, సాయంత్రం వేళల్లో హైటెక్‌సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ మధ్య మెరుగైన కనెక్టివిటీ

గచ్చిబౌలి జంక్షన్ వద్ద పీక్ అవర్‌లో దాదాపు 10.5 నిమిషాలు ఆదా ట్రిపుల్ ఐటీ జంక్షన్ నుంచి గచ్చిబౌలి జంక్షన్, సైబరాబాద్ నుంచి గచ్చిబౌలి జంక్షన్‌లకు వేగంగా చేరుకునే వీలు గణనీయమైన ఇంధన ఆదా

# కాంగ్రెస్‌లో వర్గపోరు?

-మొదటిపేజీ తరువాయి

పోతారని, తాము ఒరిజినల్ కాంగ్రెస్ నేతలమని, తమకు ప్రాధాన్యత లేకపోతే ఎలాగని వారు ప్రశ్నిస్తున్నారు. అధికారంలో లేకపోయినా నమ్మి తాము ఇన్నేళ్లు కాంగ్రెస్‌లో ఉంటే ఇప్పుడు తమ భవిష్యత్తును నాశనం చేస్తారా అని పాత నేతలు అంటున్నారు. ఇలా రెండు వర్గాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పట్టు నిలుపుకునేలా, తమను నమ్ముకున్న వారికి పంచాయతీ ఎన్నికల్లో అవకాశాలు కల్పించాలన్న డిమాండ్ ను పార్టీ పెద్దల ఎదుటకు తెస్తున్నారు.తెలంగాణ కాంగ్రెస్‌లో ఇప్పుడు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు చేరిన నియోజకవర్గల్లో ఒరిజినల్ కాంగ్రెస్ వర్సెస్ వలస కాంగ్రెస్ నేతలు అన్న రీతిలో చీలికలు వచ్చాయి. కొత్త నేతల రాకను, పాత నేతలు, కార్యకర్తలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. జగిత్యాల నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్సెస్ ఆపార్టీ సినియర్ నేత జీవన్ రెడ్డి మధ్య తీవ్రమైన విబేధాలు ఉన్నాయి. ఇటీవలే నియోజవర్గంలో వెలసిన ఫ్లెక్సీలలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జీవన్ రెడ్డి ఫోటోలు ప్రముఖంగా పెట్టి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఫోటో పెట్టకపోవడం పార్టీలో ఉన్న అంతర్గత విభేదాలకు నిదర్శనంగా చెప్పవచ్చు. ఈ నియోజకవర్గంలోనే తాము ఒరిజినల్ కాంగ్రెస్ అని బ్యానర్లు జీవన్ రెడ్డి వర్గీయులు ఏర్పాటు చేయడం కూడా జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో సంజయ్ వర్గానికి ప్రాధాన్యత ఇస్తే, తాము తిరుగుబాటు చేస్తామని జీవన్ రెడ్డి వర్గీయులు ఇప్పటికే హెచ్చరికలు పంపుతున్నారు. స్టేషన్ ఘన్పూర్ లోను వర్గ విబేధాలు చోటు చేసుకున్నాయి. వరంగల్ జిల్లాలో పట్టును విడవ కూడదని అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ఆమె భర్త మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ప్రయత్నిస్తున్నారు. బీఆర్‌ఎస్ నుంచి హస్తం గూటికి చేరిన కడియం శ్రీహరి తన పట్టును కోల్పోకూడదని భావిస్తున్నారు. ఇలా రెండు వర్గాల మధ్య పోరు నడుస్తోంది. కడియం రాకను కొండా మురళి రాజకీ అవకాశవాదంగా అభివర్ణించారు. ఇక మంత్రి కొండా సురేఖ తాను మంత్రి కావడాన్ని కడియం జీర్ణించుకోలేకపోతున్నారని బహిరంగంగానే వ్యాఖ్యానించడం సంచలం సృష్టించింది. ఇలా రెండు వర్గాలు స్టేషన్ ఘన్పూర్ లో తమ రాజకీయ బలాన్ని నిలబెట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ పంచాయతీ ఎన్నికల్లో తమ అనుచరులకే అవకాశాలు ఇప్పించుకోవడానికి తీవ్రంగా ప్రయత్నాలు ప్రారంభించారు. రానున్న రోజుల్లో అంతర్గత పోరు ఎక్కడికి దారి తీస్తుందా అన్న ఆందోళనలో కాంగ్రెస్ పెద్దలు ఉన్నారు.బీఆర్‌ఎస్ నుంచి గెలిచిన బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హస్తం పార్టీలో చేరికతో , జెడ్పీ ఛైర్ పర్సన్ సరిత తిరుపతయ్య మధ్య వర్గ పోరు ప్రారంభమైంది. కొద్ది రోజుల క్రితం మంత్రి పొంగులేటి సమక్షంలోనే ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, సరితకు మద్దతు ఇస్తున్న నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఉద్దేశపూర్వకంగానే అధికార కార్యక్రమాలకు జెడ్పీ ఛైర్మన్ సరితను పిలవడం లేదని మల్లు రవి ఆరోపిస్తున్నారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డిని వ్యతిరేకిస్తూ జెడ్పీ ఛైర్మన్ సరిత వర్గం రాజకీయాలు చేస్తోంది. ఇలా రెండు వర్గాలు ఇక్కడ తయారయ్యాయి. పంచాయతీ ఎన్నికల్లో ఎవరి వర్గం వారు వారి అనుచరులకు పంచాయతీ ఎన్నికల్లో అవకాశాల కోసం ప్రయత్నాలు ప్రారంభించారుపఠాన్ చెరు నియోజవర్గం విషయానికి వస్తే ఇక్కడ మూడు వర్గాల మధ్య విబేధాలున్నాయి. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నీలం మధు,కఠారి శ్రీనివాస్ గౌడ్ మధ్య మొదటి నుంచి విబేధాలున్నాయి. పార్టీ అవకాశాల కోసం ఇద్దరు ప్రయత్నిస్తున్నవారే. ఇలాంటి సందర్భంలో బీఆర్‌ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ లో చేరడంతో పఠాన్ చెరులో ఇప్పుడు మూడు వర్గాలయ్యాయి. అయితే నీలం మధు, కఠారి శ్రీనివాస్ గౌడ్ మహిపాల్ రెడ్డి తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇక కఠారి అనుచరులు అయితే ఒక అడుగు ముందుకేసి మహిపాల్ రెడ్డి కార్యాలయంపై దాడి చేశారు. అక్కడి ఫర్నీచర్, కుర్చీలను ధ్వంసం చేశారు. ఈ మూడు వర్గాలు నియోజకవర్గంలో తమ పట్టుకోసం ప్రయత్నిస్తున్నాయి. తమ అనుచరులకే స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు ఇప్పించుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ మూడు వర్గాలను సయోధ్య కుదర్చడం అంత సులువేమి కాదని తెలుస్తోంది. ఒక వేళ ఇదే పరిస్థితి ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఇబ్బందులు ఎదుర్కోవడం ఖాయం.భద్రాచలం నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ నుంచి గెలిచిన తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఆయన వర్గం తెల్లం వెంకట్రావుకు వ్యతిరేక వర్గంగా ఏర్పడింది. ఇరు నేతలు నియోజకవర్గ పట్టు కోసం ప్రయత్నిస్తున్నారు. ఇరు వర్గాల మధ్య పెద్ద ఎత్తున ఘర్షణలు చోటు చేసుకోనప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ వర్గం వారికి న్యాయం చేయాలని పార్టీ పెద్దలను డిమాండ్ చేస్తున్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో బీఆర్ ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన పోచారం శ్రీనివాస్ రెడ్డి వర్సెస్ కాంగ్రెస్ లో అంతకు ముందు బీజేపీ నుంచి చేరిన ఎనుగు రవీందర్ రెడ్డి మధ్య వర్గపోరు నడుస్తోంది. పోచారం ఎమ్మెల్యేగా ఉండగా, ఎనుగు రవీందర్ రెడ్డి నియోజకవర్గ ఇన్ చార్జిగా ఉన్నారు. పోచారం చేరిక సమయంలోనే ఎనుగు రవీందర్ రెడ్డి తీవ్రంగా ఆక్షేపించారు. ఆ తర్వాత కూడా ఆయన పోచారం పై పలు అవినీతి ఆరోపణలు బహిరంగంగానే చేయడం జరిగింది. ఇలా రెండు వర్గాలు ఈ స్థానిస సంస్థల ఎన్నికల్లో తమ అనుచరులకే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. చెవెళ్ల నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన కాలే యాదయ్య కాంగ్రెస్ లో చేరడంతో అక్కడ పాత నేతలతో

## ఆగస్ట్ 15వ తేది నుంచె మహిళలకు ఉచిత బస్సు

-మొదటిపేజీ తరువాయి

ఇకపై ఆర్టీసీలో ప్రవేశపెట్టేవన్నీ ఈవీ, ఏసీ బస్సులే ఉండాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

పురపాలక శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశం

అలాగే.. మున్సిపల్, పురపాలక శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉండవల్లి నివాసంలో సమీక్షకు మంత్రి నారాయణ, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. అమృత్ స్కీమ్ కింద తాగునీరు పైప్‌లైన్ పనులకు టెండర్లు పిలిచామని సీఎం చంద్రబాబు తెలిపారు. వారంలో రూ.5,350 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలుస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. గుంటూరు, విశాఖపట్నంలో చెత్త నుంచి విద్యుత్ తయారీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నెల్లూరు, రాజమండ్రి ప్లాంట్లకు టెండర్లు పూర్తి అయ్యాయని చెప్పారు. కడప, కర్నూలు, విజయవాడ, తిరుపతి ప్లాంట్లకు త్వరలో టెండర్లు పిలుస్తామని అన్నారు. మున్సిపాలిటీల్లో ఆధునిక యంత్రాల కొనుగోలుకు రూ.225 కోట్లు కేటాయించామని తెలిపారు. వీలైనంత త్వరగా లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల సంఖ్య తగ్గింది

**విజయవాడ:** ఎన్టీఆర్ జిల్లా కమిషనరేట్ పరిధిలో 'సురక్షా 360' కార్యక్రమాన్ని హోంమంత్రి వంగలపూడి అనిత ప్రారంభించారు. సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా రాష్ట్రంలో నేరాల సంఖ్య తగ్గిందని హోంమంత్రి అన్నారు. సాంకేతికత వినియోగంలో ఎన్టీఆర్ జిల్లా కమిషనరేట్ ముందంజలో ఉందని ప్రశంసించారు. మోడల్ పోలీసు స్టేషన్లు జిల్లా మొత్తం విస్తరించాలని.. సురక్ష యాప్, సురక్ష డివైస్‌ల వల్ల ప్రజలకు ఎంతో మంచి జరుగుతుందన్నారు. ఇటీవల ఆన్‌లైన్ మోసాలు బాగా పెరిగాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు.

ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలోని ఆలయం, చర్చి, మసీదులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా 28 సురక్ష డివైస్ కిట్‌లను అధికారులకు మంత్రి అందజేశారు. ప్రతి గ్రామం, ప్రతి వీధి సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉండాలనేది సురక్షా 360 లక్ష్యమని ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్‌బాబు తెలిపారు. విజయవాడలోని ఓ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు సుజనాచౌదరి, గద్దె రామ్మోహన్, బోండా ఉమా తదితరులు పాల్గొన్నారు.

## కమలం ఎందుకో సైలెంట్

**విజయవాడ :** వైసీపీ అధినేత జగన్ చేస్తున్న వ్యాఖ్యలపై కూటమి పార్టీలోని రెండు పార్టీలే ఎక్కువగా స్పందిస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ ఎటూ అందులో ముందుంటుంది. ఇక జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ కూడా జగన్ వ్యాఖ్యలకు గట్టిగానే కౌంటర్ ఇస్తున్నారు. కానీ మూడో మిత్రపక్షమైన భారతీయ జనతా పార్టీ మాత్రం జగన్ విషయంలో ఎందుకో మౌనంగా ఉన్నట్లు కనిపిస్తుంది. జగన్ చేసే విమర్శలను తిప్పికొట్టడానికి బీజేపీ నేతలు ఎవరూ పెద్దగా ముందుకు రావడం లేదు. రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి నేతలు ఎవరూ జగన్ పై విమర్శలు చేయకపోవడం ఇప్పుడు ఏపీ పాలిటిక్స్ లో హాట్ టాపిక్ గా మారిందంటున్నారు. కనీసం రాష్ట్రంలో బీజేపీ లో ఉన్న జగన్ వ్యతిరేక నేతలు కూడా పెదవి విప్పడం లేదు. ధాని నరేంద్ర మోదీ నుంచి మొదలు పెడితే కేంద్ర మంత్రులు రాష్ట్రానికి వచ్చినా జగన్ ప్రస్తావన తేవడం లేదంటున్నారు తెలుగు తమ్ముళ్లు. గతంలో రాష్ట్రానికి వస్తే మోదీ, నిర్మాలా సీతారామన్, అమిత్ షా వంటి వారు వచ్చినప్పుడు చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా విమర్శలు చేసే వారని, కానీ నేడు కేంద్ర మంత్రులు సయితం జగన్ పేరు ప్రస్తావించకపోవడం ఎక్కడో డౌట్ కొడుతుందని అంటున్నారు. రాజధాని అమరావతి పనుల రీలాంచ్ కు వచ్చిన సందర్భంలోనూ ప్రధాని నరేంద్ర మోదీ జగన్ పేరును తన ప్రసంగంలో చోటు ఇవ్వలేదు. ఇక జగన్ కు బీజేపీలో వ్యతిరేకులు రాష్ట్రంలో చాలా మంది నేతలున్నారు. పురంద్రీశ్వరి, సుజనా చౌదరి, సీఎం రమేష్ వంటి వారు కూడా మౌనంగా ఉన్నారు.. వైఎస్ జగన్ పర్యటన నేపథ్యంలో ఇటీవల పొదిలి, రెంటపాళ్ల పర్యటనల్లో అపశృతి జరిగింది. పొదిలిలో వైసీపీ కార్యకర్తలు పోలీసులపై రాళ్లు రువ్వారంటూ కేసు నమోదయింది. అలాగే రెంటపాళ్ల పర్యటనలో జగన్ వాహనం కింద పడి సింగయ్య అనే వ్యక్తి మృతి చెందినట్లు మరో కేసు నమోదయింది. అయినా సరే టీడీపీ, జనసేన నేతలు మినహాయించి బీజేపీ నేతల నుంచి రియక్షన్ పెద్దగా రాకపోవడం తెలుగుదేశం పార్టీలో చర్చనీయాంశమైంది. టీడీపీ సోషల్ మీడియాలో కూడా పలువురు సైకిల్ పార్టీ అభిమానులు ఇదే అనుమానాలను ప్రశ్నిస్తున్నారు. జగన్ పట్ల అంత సాఫ్ట్ కార్నర్ కమలం పార్టీకి ఎందుకు వచ్చిందన్న ప్రశ్నలతో అధినాయకత్వాన్ని నిలదీస్తున్నారు. జగన్ పర్యటనలకు వస్తున్న ప్రజా స్పందనతో కేంద్ర ఇంటలిజన్స్ నివేదికలు ఏమైనా బీజేపీకి అందాయా? అన్న అనుమానాన్ని కొందరు వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర పార్టీ నుంచి ఆదేశాలు ఏమైనా వచ్చాయా? అని ప్రశ్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వంపై దారుణమైన విమర్శలు చేస్తున్నప్పటికీ కమలం పార్టీ నేతలు కామ్ గా ఎందుకుంటున్నారని? ఇదేదో లోపాయికారీ ఒప్పందంలా తమకు అనిపిస్తుందని కొందరు టీడీపీ సీనియర్ నేతలు కూడా అభిప్రాయపడుతున్నారు. అదే నిజమయితే కూటమికి భవిష్యత్ లో ఇబ్బందులు ఎదురు కాక తప్పదన్న విశ్లేషణలు కూడా వెలువడుతున్నాయి. ఎన్నికలకు ముందు విమర్శలుచేసిన వారు ఇప్పుడు చేయకపోవడాన్ని చాలా మంది సోషల్ మీడియా హ్యాండిల్స్ లో గుర్తు చేస్తున్నారు.

## కాటమనేని భాస్కర్ కు స్థానచలనమేనా

**విజయవాడ :** ఏపీ సీఆర్డీఏ కమిషనర్‌కు స్థాన చలనం తప్పదని అధికార వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. నాలుగేళ్లలో అమరావతికి ఓ రూపునివ్వాలని భావిస్తున్న కూటమి ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా సీఆర్డీఏ అధికారుల పనితీరు లేదని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి.ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఏపీ క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ– సీఆర్డీఏ బాధ్యతల్ని కాటమనేని భాస్కర్‌కు అప్పగించారు. కొద్ది నెలలకే మంత్రి నారాయణతో పొసగక పోవడంతో ఆయన్ని బదిలీ చేశారు. మంత్రి నారాయణ ఆదేశాలకు అనుగుణంగా పనిచేయక పోవడంతోనే కాటమనేని భాస్కర్‌ను సీఆర్డీఏ బాధ్యతల నుంచి తప్పించారనే ప్రచారం జరిగింది.కాటమనేని బదిలీ వ్యవహారంపై ముఖ్యమంత్రి స్థాయిలో అధికారులకు సర్ది చెప్పాల్సి వచ్చింది. కాటమనేని భాస్కర్ బదిలీ తర్వాత కన్నబాబుకు సీఆర్డీఏ కమిషనర్ పదవి దక్కింది.కమిషనర్ మారినా ఆ తర్వాత కూడా సీఆర్డీఏలో పాలనా వ్యవహారాల్లో ఎలాంటి మార్పు రాలేదనే అసంతృప్తి మంత్రి నారాయణలో ఉంది. ఈ క్రమంలో సీఆర్డీఏ సమీక్ష సమావేశాల్లో ముఖ్యమంత్రి అధికారులు, పురపాలక శాఖ మంత్రిపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.రాజధాని పనుల్లో వేగం లేకపోవడం, నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పనులు ముందుకు సాగక పోవడం సీఆర్డీఏ సమీక్షల్లో ప్రస్తావనకు వచ్చింది. రాజధాని పనుల విషయంలో అలసత్వాన్ని సహించేది లేదని ముఖ్యమంత్రి హెచ్చరించినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో అధికారుల నుంచి తనకు సహకారం లభించడం లేదని మంత్రి నారాయణ వాపోతున్నారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు.సీఆర్డీఏలో పనులు మందకొడిగా సాగుతుండటంపై టీడీపీ స్ట్రాటజీ బృందం కొందరు అధికారుల్ని కీలక బాధ్యతల నుంచి తప్పించాలని సూచించినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం కీలక బాధ్యతల్లో ఉన్న కొందరు అధికారులు గతంలో వైసీపీ నేతలతో అంట కాగారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో నలుగురు అధికారుల్ని సీఆర్డీఏ నుంచి తప్పించాలని టీడీపీ స్ట్రాటజీ బృందం సిఫార్సు చేసినా కమిషనర్ వాటిని పట్టించుకోలేదని తెలుస్తోంది.మరోవైపు సీఆర్డీఏలో కీలకమైన పనులు ఏడీసీ ఆధ్వర్యంలో జరుగుతుంటే, భూసేకరణ పనులు సీఆర్డీఏ ఆధ్వర్యంలో చేపడుతున్నారు. ఏడీసీకి రిటైర్డ్ ఐఏఎస్ అధికారి లక్ష్మీ పార్థసారథి సారథ్యం వహిస్తున్నారు. ఏడీసీ ఏర్పాటైనప్పటి నుంచి ఆ స్థానంలో ఆమె ఉన్నారు. ఏడీసీకి రెగ్యులర్ ఐఏఎస్ అధికారి లేకపోవడంతో కింద స్థాయి సిబ్బంది ఆడింది ఆటగా సాగుతోంది. సీఎం సమక్షంలో జరిగే సమీక్షల్లో కింది స్థాయి అధికారులపై ఆధారపడాల్సి వస్తోందని అధికార వర్గాలు చెబుతున్నాయి.ఈ క్రమంలో ఏడీసీ, సీఆర్డీఏలలో ఎవరు ఏ పనిచేస్తున్నారనేది కనీసం ఆ శాఖ మంత్రికి కూడా తెలియదని, సమీక్షలో చివాట్లు మాత్రం మంత్రికి దక్కుతున్నాయని చెబుతున్నారు. ఏడీసీ–సీఆర్డీఏల మధ్య సమన్వయం లేక పోవడంతో ఎవరి దారి వారిదే అన్నట్టు ప్రస్తుతం వ్యవహారం సాగుతోంది.ఏడీసీ, సీఆర్డీఏ ఉద్యోగ నియామకాల్లో ఏమి జరుగుతుందో కూడా ఎవరికి తెలియడం లేదు. సీఆర్డీఏలో పరిమిత సంఖ్యలో శాశ్వత ఉద్యోగులు ఉండటంతో ఇతర శాఖల నుంచి డిప్యూటేషన్‌పై వచ్చిన వారితో పాటు కాంట్రాక్టు ఉద్యోగుల్ని నియమించుకున్నారు. ఈ క్రమంలో ఎవరికి నచ్చిన వారిని వారు ఉద్యోగాల్లో పెట్టేసుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి.మరోవైపు సీఆర్డీఏలో

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.